



# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.



visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 8 ఏప్రిల్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 162

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం అమావాస్య రా.12.24, ఉత్తరభాద్ర ఉ.10.10 వర్జ్యం రా.9.24 నుంచి 10.54 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం మ.12.24 నుంచి 1.14 వరకు తిరిగి మ 2.53 నుంచి 3.43



6 లో

## కాంగ్రెస్‌ది...
# ముస్లిం లీగ్ మేనిఫెస్టో

● బుజ్జగింపు రాజకీయాల కోసమే రూపకల్పన ● ఇన్నేళ్లు రాజ్యాంగాన్ని జమ్మూలో.. ఎందుకు అమలు చేయలేదు ● బీహార్ - నవాడ జిల్లాలో ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ● ఖర్గే వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ మోడీ

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టోపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అది ముస్లిం లీగ్ మేనిఫెస్టో మాదిరిగానే ఉందని, బుజ్జగింపు రాజకీయాల కోసమే దాన్ని రూపొందించినట్లుగా కనిపించిందన్నారు. బిహార్లోని నవాడ జిల్లాలో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న మోదీ.. ఆర్టికల్ 370 రద్దుపై కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గే ఇటీవల చేసిన వ్యాఖ్యలపైనా మండిపడ్డారు. జమ్మూకశ్మీర్లో ఇన్నేళ్లు రాజ్యాంగాన్ని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.

# బీజేపీ పాలనలో యువత భవిష్యత్ నాశనం

● ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రధాన అస్త్రంగా మారిన నిరుద్యోగం
● యువతకు రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని మోడీ మోసం ● కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే

బీజేపీ పాలనలో దేశంలోని నిరుద్యోగం భారీ స్థాయిలో పెరిగిందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే వెల్లడించారు. ప్రధాని మోదీ బీజేపీ అధికారంలోకి వస్తే యువతకు రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారని అన్నారు. అయితే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నిరుద్యోగమే ప్రధాన అంశంగా మారిందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే వెల్లడించారు.

దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉద్యోగావకాశాలు లభించక విసిగివేసారుతున్నారని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ఉన్న ఐఐటీల్లో 30 శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు రాలేదని, 21 ఐఐఎంల్లో కేవలం 20 శాతం మందికి మాత్రమే వేసవి ప్లేస్ మెంట్స్ పూర్తి అయ్యాయని ట్వీట్టర్(ఎక్స్)లో వెల్లడించారు.



6 లో

# దర్జాగా ఫిర్యాదుల పర్వం



3 లో

● ఫేక్ బాధితుల వెల్లువ ● మలుపులు తిరుగుతున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ● అప్పటి అక్రమార్కులే నేటి బాధితుల అవతారం ● ట్యాపింగ్ ఎపిసోడ్‌లో ట్విస్టుల మీద ట్విస్టులు ● గత పాలకులతో అంటకాగిన వారిపై ఓ కన్నేసి ఉంచిన దర్యాప్తు బృందం

తమ ఫోన్ ట్యాపింగ్ అయిందని పోలీసు యంత్రాంగం ముందుకు పలువురు క్యూ కడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ట్యాపింగ్ ద్వారా పెద్ద ఎత్తున అధికారం దుర్వినియోగానికి పాల్పడ్డారు అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికార పక్షాన నుంచి గత ప్రభుత్వాలు పెద్ద ఎత్తున మద్దతు రావడంతో అక్రమార్కులు చెలరేగి పోయారు. వాస్తవానికి అప్పట్లో అనేక సంఘ వ్యతిరేక మరియు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ్డవారు ఇప్పుడు కొత్త అవతారంలో తెర ముందుకు వస్తున్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# శాడిస్ట్ చంద్రబాబు

● చంద్రబాబు దారి అడ్డదారి ● వాలంటీర్లు లేకుండా చంద్రబాబు కుట్ర ● జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు.. బాబుకు వేస్తే ముగింపు ● కొనకొనమిట్ల మేమంతా సిద్ధం సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



2 లో

చంద్రబాబు..నిమ్మగడ్డ రమేష్‌తో ఈసీకి ఫిర్యాదు చేయించి పెన్షన్లను అడ్డుకున్నారని కొనకనమిట్ల సభ వేదికగా ఎల్లో బ్యాచ్ కుట్రలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మండి పడ్డారు. చంద్రబాబు దారి అడ్డదారి. పేదల భవిష్యత్తు అడ్డుకు నేందుకు మూడు పార్టీలు కలిసి వస్తున్నాయి.



2 లో

## అడుగడుగునా పవన్‌కి జన నీరాజనం

● జగన్ ముఖ్యమంత్రి కాదు సారా, ఇసుక వ్యాపారి ● అనకాపల్లి జిల్లాలో రహదారుల పరిస్థితి చాలా ఘోరం ● మేము వచ్చిన వెంటనే అన్ని రహదారులను సుందరంగా తీర్చి దిద్దుతాం ● అనకా పల్లి వారాహి యాత్రలో జన సేన అధినేత పవన్ కల్యాణ్

# బీఆర్ఎస్‌కు మరో షాక్

● కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న భద్రాచలం ఎమ్మెల్యే
● పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి



3 లో

లోక్‌సభ ఎన్నికల వేళ వరుస ఎదురుదెబ్బలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. భద్రాచలం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన హస్తం గూటికి చేరారు. సీఎం రేవంత్ కాంగ్రెస్ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## అంతా ఇంతే!




ఈ కుంభకర్ణుడిని నిద్రలేపితే విజయం మనదేనంటారా!

# దుర్మార్గపు పాలనతో విధ్వంసం

● రౌడీయిజాన్ని తరిమి కొట్టి అభివృద్ధికి పట్టం కట్టాలి ● గుంతలు పూడ్చలేని జగన్ 3 రాజధానులు కడతారంట ● ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌తో మంచి భవిష్యత్తు ఇస్తా ● ఐటీ నిపుణులుగా ప్రపంచ దేశాల్లో తెలుగు వారి సత్తా చాటుదాం రాష్ట్రంలో వైసీపీ గంజాయి మొక్కని పీకేద్దాం ● నదుల అనుసంధానంతో కృష్ణా డెల్టాకు మహర్దశ ● ఏపీలో నిరుద్యోగం పెరగడానికి జగన్ విధానాలే కారణం ● సంక్షేమ రాష్ట్రం కావాలా.. సంక్షోభ రాష్ట్రం కావాలా? ● ప్రగతి కోసం ఓటేయమని రాష్ట్ర ప్రజలకు విన్నపం ● మీ పిల్లల భవిష్యత్తును బంగారుమయం చేద్దాం ● పామర్రు ప్రజాగళంబహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు

దుర్మార్గపు పాలనతో అమరావతిలో సీఎం జగన్ విధ్వంసం సృష్టించారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి రాజధానిగా అభివృాఎద్ధి చెంది ఉంటే ఈ ప్రాంతం రూపు రేఖలు మారేవని చెప్పారు. మన జీవితాలు, మన బిడ్డల భవిష్యత్తు గొప్పగా ఉండేదన్నారు.మూడు రాజధానులని మాట్లాడటానికి జగన్కు సిగ్గు, ఎగ్గు ఉందా అని నిలదీశారు. రోడ్లపై గుంతలు పూడ్చలేడు కానీ మూడు రాజధానులు అంటారని మండిపడ్డారు. పామర్రులో శనివారం నిర్వహించిన ప్రజాగళం భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



2 లో



2 లో

## చంద్రబాబు విజన్ వల్లే లక్షలాది యువతకు ఉద్యోగాలు

● దేశచరిత్రలో అభివృద్ధిని అడ్డుకున్న ఏకైక సిఎం జగన్ ● ట్రాన్స్ పోర్టు కాంట్రాక్ట్ కోసం టిసిఎల్ ప్రతినిధిని బెదిరించారు
● మంగళగిరి ఎన్నికల ప్రచారంలో నిప్పులు చెరిగిన నారా లోకేష్

## ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి ఎక్కడ?



2 లో

● పేట్రేగిపోతున్న ఇసుక, మైనింగ్ మాఫియా ● ఎక్కడ చూసినా హత్యలు.. దోపిడీలే ● జగన్ కుంభకర్ణుడు.. 6నెలల ముందు నిద్రలేచాడు ● ఓట్లేసి గెలిపించింది హత్యలు చేయించడానికా? ● ఏపీసీసీ అధ్యక్షురాలు వై. ఎస్ షర్మిల ● కమలాపురం నియోజక వర్గంలో కొనసాగుతున్న ఏపి న్యాయ యాత్ర ● ఎండ్లిమర్రి మండలం, నందిమండలం గ్రామంలో వైఎస్ షర్మిలకు ఘన స్వాగతం పలికిన ప్రజలు

సూర్య
హైదరాబాద్
సోమవారం
8 ఏప్రిల్ 2024





# అడుగడుగునా పవన్‌కి జన నీరాజనం

అనకాపల్లి జిల్లా సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో జగన్ ముఖ్యమంత్రి కాదు ఒక సారా వ్యాపారి, ఒక ఇసుక వ్యాపారి అని జన సేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. అనకాపల్లి పట్టణంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన వారాహి విజయ భేరి యాత్ర జనసంద్రంతో హోరెత్తిపోయింది. ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి నుదుట కుంకుమ అనకాపల్లి పట్టణం అంటూ పవన్ కళ్యాణ్ ప్రసంగం ప్రారంభించారు. నూకాలమ్మ జాతరను మన కూటమి గెలిచిన వెంటనే రాష్ట్ర పండుగగా చేస్తామని అన్నారు. అనకాపల్లి జిల్లాలో గుంతల మయంగా మారిన అన్ని రహదారులను తాము వచ్చిన వెంటనే సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఇప్పటివరకు అనకాపల్లి బెల్లం గుర్తుకు వచ్చేదని, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదంలో కూడా అనకాపల్లి బెల్లం వినియోగించేవారు అని కానీ ఇప్పుడు వాడడం లేదని, ఇప్పుడు కోడిగుడ్డు అని వింటున్నాం అని, కోడి గుడ్డు పెట్టీ పోధగడం మరచిపోయిందని విమర్శించారు. అనకాపల్లి జిల్లాకు వైసీపీ ప్రభుత్వం ఉప ముఖ్య మంత్రిని, ఐదు శాఖల మంత్రిని, ప్రభుత్వ విప్ ను ఇచ్చిందిగాని ఒక కిలోమీటర్ రోడ్డు వేయలేక పోయిందని ఎద్దేవా చేశారు. ఒక అవకాశం ఇచ్చి జగన్ కు అధికారమిస్తే రాష్ట్రాన్ని దొచేసారని, మాకోసం రోడ్డు మీదకు అక్కాచెల్లెళ్ళు, యువకులు ఇంతలా వస్తున్నారు అంటే మాకు అర్థం అవుతుంది వైసీపీ ప్రభుత్వం పోవాలి కూటమి రావాలి అని ప్రజలు కోరుకుంటున్నారు అని అన్నారు. దశాబ్ద కాలం నుంచి ఒక్క ఎమ్మెల్యే లేక పోయినా పార్టీని నడిపాను అంటే కేవలం రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసమేనని, యువతకు ఉపాధి కల్పించి బంగారు బాట వేయాల్సిఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గెలువు కోసం మనం అందరం కష్టపడాల్సి ఉందని, ఎందరో సీనియర్లు మన కూటమిలో ఉన్నారని, వారిని అసెంబ్లీలోకి పంపించే బాధ్యత మనం తీసుకోవాలి అని అన్నారు.

# శాడిస్ట్ చంద్రబాబు

- చంద్రబాబు దారి అడ్డదారి
- వాలంటీర్లు లేకుండా చంద్రబాబు కుట్ర
- జగన్‌కు ఓటు వేస్తేనే పథకాలన్నీ కొనసాగింపు.. బాబుకు వేస్తే ముగింపు
- కొనకొనమిట్ల మేమంతా సిద్ధం సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



ప్రకాశం జిల్లా నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : చంద్రబాబు..నిమ్మగడ్డ రమేష్తో ఈసీకి ఫిర్యాదు చేయించి పెన్షన్లను అడ్డుకున్నారని కొనకనమిట్ల సభ వేదికగా ఎల్లో బ్యాచ్ కుట్రలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు దారి అడ్డదారి. పేదల భవిష్యత్తు అడ్డుకునేందుకు మూడు పార్టీలు కలిసి వస్తున్నాయి. ప్రజల ఎజెండాతో మనం. జెండాలు కట్టి వాళ్లు. జగన్కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు. ప్రజలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని సీఎం జగన్ దుయ్యబట్టారు. **ఇది చంద్రబాబు మార్క్ రాజకీయం :** వెన్నుపోట్లు, దగా, మోసం, అబద్ధాలు, కుట్రలు చంద్రబాబు మార్క్ రాజకీయం. ఇంటింటికి అందుతున్న సంక్షేమాన్ని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమా?. మన అడుగులు ముందుకా..వెనక్కా అని తేల్చే ఎన్నికలివి. చంద్రబాబుకు ఓటేస్తే జగన్ తెచ్చిన పథకాలకు ముగింపే. చంద్రబాబు ఆలోచనలు ఎప్పుడూ పాతాళంలో ఉంటాయని సీఎం జగన్ ధ్వజమెత్తారు.

**అవ్వాతాతలను చంపుతున్న నరహంతకుడు చంద్రబాబు :** 56 నెలలుగా అందుకున్న పెన్షన్లను అర్ధాంతరంగా నిలిపివేయించాడు. ఆదివారమైనా, సెలవురోజైనా వాలంటీర్లు ఇంటికొచ్చి పింఛన్లు ఇచ్చేవారు. మండే ఎండలో పేదలను నడిరోడ్డుపై నిలబెట్టాడు. అవ్వాతాతలను చంపుతున్న నరహంతకుడు చంద్రబాబు.

వాలంటీర్ వ్యవస్థ చంద్రబాబు గుండెల్లో రైళ్లు పెరిగెత్తించింది. అందుకే వాలంటీర్లు లేకుండా చంద్రబాబు కుట్ర. తన రాజకీయం కోసం పేదల్ని చంపే చంద్రబాబు శాడిస్ట్ కాక ఇంకేంటి?. పేదలకు మంచి జరుగుతుంటే చూడలేని వాడే శాడిస్టు అంటూ చంద్రబాబుపై సీఎం జగన్ నిప్పులు చెరిగారు.

**చంద్రబాబులో తగ్గని కడుపుమంట :** అవ్వాతాతలను చంపిన చంద్రబాబును శాడిస్టు అనాలి. దళితులను అవమానించని వాడిని శాడిస్టు అనాలా? వద్దా?. మన ప్రభుత్వంలో మంచి జరుగుతోందని గీతాంజలి చెప్పడమే ఆమె చేసిన పాపం. తన మనుషులతో సోషల్మీడియాలో గీతాంజలిని వేధించి చంపారు. 20 జెలొసిల్ ట్యాబ్లెట్లు వేసుకున్నా తగ్గని కడుపుమంట చంద్రబాబులో కనిపిస్తోంది. అసూయ, కుళ్లు, కడుపు మంటతో చంద్రబాబు బాధపడుతున్నాడు. చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తుకువస్తుందా?. మహిళల సాధికారితకు పెద్దపీట వేశాం. అక్కారైతులకు రూపాయిన్నరకే విద్యుత్ అందిచాం. వందేళ్ల తర్వాత భూముల్ని రీ సర్వే చేయిస్తున్నామని సీఎం జగన్ వివరించారు.

**చంద్రబాబు చరిత్ర ఏంటో అందరికీ తెలుసు :** ప్రతీ ఇంటికీ మంచి కోసం మనం అధికారాన్ని ఉపయోగించాం. మేం చేసిన పనులన్నీ కళ్ల ముందు కనిపిస్తున్నాయి. చంద్రబాబు మాత్రం దోచుకోవడం కోసం అధికారాన్ని దుర్వినియోగం చేశారు. చంద్రబాబు చరిత్ర ఏంటో అందరికీ తెలుసు. జన్మభూమి కమిటీలతో పేదలను ఇబ్బంది పెట్టారు. 2014లో ఈ ముగ్గురే కూటమిగా ఏర్పడ్డారు.

ముఖ్యమైన హామీలు అంటూ చంద్రబాబు ఇంటింటికి కరపత్రాలు పంపించారు. 2014లో ఈ మూడు పార్టీలు ఏం హామీలిచ్చాయో అందరికి తెలుసు. పొదువు సంఘాల రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామన్నారు. చేశారా?. నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. నెలకు రూ.2వేలు ఇచ్చారా? అని సీఎం జగన్ నిలదీశారు.

**విప్లవాలు మీ బిడ్డ పాలనలో సాగాయి :** 14 ఏళ్లుగా సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఒక్క స్కీం కూడా తీసుకురాలేదు. గ్రామ, వార్డు, సచివాలయాలంటే మీ జగన్..మీ బిడ్డ. గ్రామగ్రామాన విలేజ్ క్లీనిక్ అంటే.. మీ జగన్.. మీ బిడ్డ. ఇంటింటికి వాలంటీర్ల సేవలంటే మీ జగన్.. మీ బిడ్డ. అవ్వాతాతలకు పెన్షన్ అంటే మీ జగన్..మీ బిడ్డ. విప్లవాలు మీ బిడ్డ పాలనలో సాగాయి. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ బడులు రూపురేఖలు మార్చాం. వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షలకు పెంచాం. రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలు వస్తున్నాయని సీఎం జగన్ తెలిపారు.

# ఏపీలో అభివృద్ధి ఎక్కడా?

- పేట్రేగిపోతున్న ఇసుక, మైనింగ్ మాఫియా
- ఎక్కడ చూసినా హత్యలు..దోపిడీలే
- జగన్ కుంభకర్ణుడు.. 6నెలల ముందు నిద్రలేచాడు
- ఓట్లేసి గెలిపించింది హత్యలు చేయించడానికా?
- ఏపీసీసీ అధ్యక్షురాలు వై. ఎస్ షర్మిల
- కమలాపురం నియోజక వర్గంలో కొనసాగుతున్న ఏపి న్యాయ యాత్ర
- ఎండ్లిమర్రి మండలం, నందిమండలం గ్రామంలో వైఎస్ షర్మిలకు ఘన స్వాగతం పలికిన ప్రజలు



కడప నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : వైఎస్ఆర్ జిల్లా పెండ్లిమర్రి మండలం యాదవపురంలో చిన్న సుబ్బరాయుడు కుటుంబాన్ని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఓదార్చారు. సుబ్బరాయుడు కుమారుడు శ్రీనివాస్ యాదవ్ ఇటీవల హత్యకు గురయ్యారు. కేసులో ఎస్ఐ ప్రమేయం ఉందనే ఆరోపణలు ఉన్నాయని, నిందితులంతా స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే అనుచరులేనని షర్మిల ఆరోపించారు. భూమి కోసం అవినాష్ అనుచరులే హత్య చేశారని విమర్శించారు. పోలీసులు నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలు ఓట్లేసి గెలిపించింది హత్యలు చేయించడానికా? అని ప్రశ్నించారు. ఇక్కడే అన్యాయం జరుగుతుంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటని నిలదీశారు. ఎక్కడ చూసినా అక్రమాలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మేనమామ అంటూనే రవీంద్రనాథడ్డిపై విమర్శలు : మేనమామ అంటూనే రవీంద్రనాథడ్డిపై షర్మిల విమర్శలు గుప్పించారు. సాక్ష్యాలు తారుమారు చేస్తుంటే అవినాష్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. హత్యా రాజకీయాలు ప్రోత్సహిస్తున్న వారికి వైసీపీ టికెట్లు ఇచ్చింది. తెలంగాణ నుంచి వచ్చానని మా మేనమామ అంటున్నారు. అక్కడ కేసీఆర్ను ఓడించాం. మా పని అయిపోయింది. ఏపీలో నా పని ఉంది కాబట్టే ఇక్కడికి వచ్చాను. కడప స్టీల్ ప్లాంట్ పూర్తయి ఉంటే వేలమందికి ఉద్యోగాలొచ్చేవి. శంకుస్థాపనలే తప్ప ప్రాజెక్టు ముందుకు కదల్లేదు. జగన్ కుంభకర్ణుడు 6 నెలల ముందు నిద్ర లేచారు. వివేకాను హత్య చేసిన వాళ్లు యథేచ్ఛగా తిరుగుతున్నారు. అన్ని ఆధారాలు ఉన్నా చర్యలు లేవు. నిందితుడికే జగన్ మళ్లీ టికెట్ ఇచ్చారు. హత్య చేసిన వాళ్లను గెలిపించాలని చూస్తున్నారు. ఒక వైపు వైఎస్ఆర్ బిడ్డ, మరో వైపు వివేకాను హత్య చేసిన నిందితుడు. వైఎస్ఆర్ మాదిరిగా ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు.

**ఎక్కడ చూసినా హత్యలు..దోపిడీలే:** వైసీపీ పాలనలో ఏపీలో హత్యలు,దోపిడీలు పెరిగిపోయాయని ఏపీసీసీ చీఫ్, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల ఆరోపించారు. కాంగ్రెస్ చేపట్టిన ఏపీ న్యాయ యాత్రలో భాగంగా ఆదివారం కమలాపురం నియోజక వర్గంలో పర్యటించారు. పెండ్లిమర్రి మండలం, నందిమండలం గ్రామంలో వైఎస్ షర్మిలకు కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. పెండ్లిమర్రి మండలం యాదవపురం గ్రామంలో శ్రీనివాస్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ భూమి కోసం ఎంపీ అవినాష్ రెడ్డి అనుచరులు శ్రీనివాస్ యాదవ్ను హత్య చేశారని మండిపడ్డారు. రాళ్లతో కొట్టి దారుణంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్ల తమ్ముడిని ట్రాక్టర్తో తొక్కించాలని చూశారన్నారు. నిందితులను కాపాడేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. తమ్ముడిని చంపాలని చూసిన వాళ్లపై ఎందుకు చర్యలు తీసుకోట్లేదని ప్రశ్నించారు. నిందితులు స్థానిక ఎమ్మెల్యే , ఎంపీ అనుచరులేనని అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే, ఎంపీలకు ప్రజలు ఓట్లేస్తే గెలవలేదా ? అని నిలదీశారు. ప్రజలు ఓట్లు వేస్తే కనీసం కృతజ్ఞత లేదన్నారు. ఓట్లు వేసి గెలిపించింది హత్యలు చేయించడానికా? అని మండిపడ్డారు. ఇక్కడే ఇంత అన్యాయం జరుగుతుంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఎంటి? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇసుక, మైనింగ్ మాఫియా పెట్రేగిపోతోందని ఆరోపించారు. కడప స్టీల్ ఫ్యాక్టరీ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి కలఅని చెప్పారు. కడప స్టీల్ పూర్తి అయితే 25 వేల మందికి ఉద్యోగాలు వచ్చేవని అన్నారు.

**జగన్ మోహన్ రెడ్డి కుంభకర్ణుడిలా నిద్రపోతున్నారు:** శంకుస్థాపనలు చేశారు తప్పిస్తే ప్రాజెక్ట్ ముందుకు కదల్లేదని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి కుంభకర్ణుడిలా నిద్రపోతున్నారని ఎద్దేవా చేశారు. నాలుగున్నరేళ్లు నిద్ర పోయి ఎన్నికలకు ఆరు నెలల ముందు నిద్ర లేచారని ఆక్షేపించారు. మాజీ మంత్రి వివేకా హత్య జరిగి 5 ఏళ్లు అయ్యిందని, ఇంతవరకు నిందితులను ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు. హత్య చేసిన నిందితులు యథేచ్ఛగా బయట తిరుగుతున్నారని ధ్వజమెత్తారు. అధికారం అడ్డుపెట్టుకొని దర్జాగా తిరుగుతున్నారన్నారు. వివేకా హత్య కేసులో అన్ని ఆధారాలు ఉన్నా చర్యలు లేవని చెప్పారు. సీబీఐ అవినాష్ రెడ్డిని నిందితుడని చెప్పిందని మరీ చర్యలేందుకు తీసుకోలేదని నిలదీశారు. అటువంటి వ్యక్తికే ఈ ఎన్నికల్లో మళ్లీ జగన్ టిక్కెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఇది హత్యా రాజకీయాలను ప్రోత్సహించినట్లేనని చెప్పారు. హత్య చేసిన నిందితులను గెలిపించాలని జగన్ చూస్తున్నారని చెప్పారు. వివేకా స్వయానా జగన్కి బాబాయి అవుతారని.. ఈ హత్యపై కనీసం న్యాయం చేసే పరిస్థితి లేదని మండిపడ్డారు. నిందితులను దగ్గరుండి మరీ కాపాడుతున్నారని ఏకిపారేశారు. ఇలాంటి నిందితులు చట్టసభల్లో అడుగుపెట్టవద్దని తాను అండగా నిలబడ్డానని చెప్పారు. న్యాయం ఒకవైపు,అధర్మం ఒక వైపు ఉందన్నారు. వైఎస్ బిడ్డ ఒక వైపు, వివేకాను హత్య చేసిన నిందితుడు ఇంకొవైపు ఉన్నారని చెప్పారు. ఓ వైపు ధర్మం, మరో వైపు డబ్బు ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఎవరిని గెలిపించాలో ఆలోచించాలని వైఎస్ షర్మిల అన్నారు.

# దుర్మార్గపు పాలనతో విధ్వంసం

- రౌడీయిజాన్ని తరిమి కొట్టి అభివృద్ధికి పట్టం కట్టాలి
- గుంతలు పూడ్చలేని జగన్ 3 రాజధానులు కడతారంట
- ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌తో మంచి భవిష్యత్తు ఇస్తా
- ఐటీ నిపుణులుగా ప్రపంచ దేశాల్లో తెలుగు వారి సత్తా చాటుదాం రాష్ట్రంలో వైసీపీ గంజాయి మొక్కని పీకేద్దాం
- నదుల అనుసంధానంతో కృష్ణా డెల్టాకు మహర్దశ
- ఏపీలో నిరుద్యోగం పెరగడానికి జగన్ విధానాలే కారణం
- సంక్షేమ రాష్ట్రం కావాలా.. సంక్షోభ రాష్ట్రం కావాలా?
- ప్రగతి కోసం ఓటేయమని రాష్ట్ర ప్రజలకు విన్నపం
- మీ పిల్లల భవిష్యత్తును బంగారుమయం చేద్దాం
- పామర్రు ప్రజాగళం బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు

కృష్ణా జిల్లా పామర్రు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : దుర్మార్గపు పాలనతో అమరావతిలో సీఎం జగన్ విధ్వంసం సృష్టించారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి రాజధానిగా అభివృద్ధి చెంది ఉంటే ఈ ప్రాంతం రూపు రేఖలు మారేవని చెప్పారు. మన జీవితాలు, మన బిడ్డల భవిష్యత్తు గొప్పగా ఉండేదన్నారు.మూడు రాజధానులని మాట్లాడటానికి జగన్కు సిగ్గు, ఎగ్గు ఉందా అని నిలదీశారు. రోడ్లపై గుంతలు పూడ్చలేడు కానీ మూడు రాజధానులు అంటారని మండిపడ్డారు. పామర్రులో శనివారం నిర్వహించిన ప్రజాగళం భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ను ఏవిధంగా అభివృద్ధి చేశానో అలానే అమరావతిని అభివృద్ధి చేద్దామని తపించానని అన్నారు. తాను ఎన్నికై ఉంటే అమరావతి దేశంలో నెంబర్వన్గా ఉండేదని చెప్పారు. మన పిల్లలకు మంచి ఉద్యోగాలు ఇక్కడ వచ్చేవని చెప్పారు. అమరావతి కోసం రైతులు వేల ఎకరాలు భూములు ఇచ్చారని చెప్పారు. వేల కోట్ల ఆదాయం వచ్చేదన్నారు. ఈ దుర్మార్గుడు అమరావతికి తీరని ద్రోహం చేశారని ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ పుట్టిన నిమ్మకూరు నేలపై నుంచి మాట్లాడుతున్నానని అన్నారు. సామాన్యులు అసామాన్యులుగా మారిన వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పారు. ఆయన చేసిన విధానాలతో ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారన్నారు.

**రౌడీయిజాన్ని తరిమి కొట్టి అభివృద్ధికి పట్టం కట్టాలి :** పేదరికం లేని రాష్ట్రం చూడాలన్నదే తన ఆశయమన్నారు. తాను పేదల పక్షాన ఉంటానని నిరు పేదలను పైకి తీసుకువచ్చే బాధ్యత కూటమిదని తెలిపారు. ఎందరో గొప్ప నేతలు పుట్టిన గడ్డ ఇదని అన్నారు. జాతీయ పతాక రూప శిల్పి పింగళి వెంకయ్య, ఘంటసాల, వేటూరి, ఏఎన్ఆర్ వంటి వారు ఇక్కడ పుట్టారని తెలిపారు. ఇలాంటి గడ్డ పైన ఇప్పుడు గంజాయి మొక్కులు వచ్చాయని మండిపడ్డారు. అధికారం అంటే బూతులు వారికే పదవులు, ప్రమోషన్లు ఇచ్చారని ఎద్దేవా చేశారు. రౌడీయిజాన్ని తరిమి కొట్టి అభివృద్ధికి పట్టం కట్టాలని పిలువునిచ్చారు.యువత భవిష్యత్తుని జగన్రెడ్డి, అతని అనుచరులు నాశనం చేశారని విరుచుకుపడ్డారు. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానం చేస్తామని మాటిచ్చారు. కృష్ణా డెల్టాలో మూడు పంటలు పండించాలని కోరారు. టీడీపీ హయాంలో 72 శాతం పోలవరం పనులు పూర్తి అయ్యాయని చెప్పారు. ఈ దుర్మార్గుడు వచ్చి పోలవరం పనులు ఆపేశారని మండిపడ్డారు. తాము పోలవరం పూర్తి చేస్తామని, రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కౌలు రైతులు, రైతు కూలీలను ఆదుకునేలా కార్పొరేషన్ పెట్టి బాధ్యత తీసుకుంటామన్నారు. యువతలో ఉన్న ప్రతిభను గుర్తిస్తూ తగిన ఉపాధి చూపుతామన్నారు. ఈ ఐదేళ్లల్లో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ లేదు, మెగా డీఎస్సీ లేదని అన్నారు. మీలో మీరు కొట్టుకోవడం కాదని జగన్మోహన్ రెడ్డిని ఈ ఎన్నికల్లో తరిమి కొట్టాలని పిలువునిచ్చారు. యువతలో ఉన్న ఆవేశం అవినీతి పాలనను సాగనంపాలని అన్నారు.

**మీ పిల్లల భవిష్యత్తును బంగారుమయం చేద్దాం :** బాబు వస్తేనే జాబు వస్తుందని అందరూ ఇప్పుడు అంటున్నారన్నారు. తల్లిదండ్రులు ఆలోచన చేయాలని మీ పిల్లల భవిష్యత్తును బంగారుమయం చేద్దామని అన్నారు. గంజాయి ముఠాలు కావాలా..ఉద్యోగం ఇచ్చే వాళ్లు కావాలో ఆలోచించుకోవాలన్నారు. మీ పిల్లలకు మంచి ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదని చెప్పారు. రివర్స్ పాలనతో జగన్ మీ పిల్లలు జీవితాలను రివర్స్ చేశారని విరుచుకుపడ్డారు.

డిగ్రీ, పీజీ చేసిన యువత కూలి పనులకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము నిరుద్యోగ భృతి రూ.3000 ఇస్తామని ప్రకటించారు. ఏడాదికి 4 లక్షలు, 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని మాటిచ్చారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ నిర్వహిస్తామన్నారు. వర్క్ ఫర్ హోం చేసేలా ఐటీ టవర్లు నిర్మిస్తామని తెలిపారు. ఆర్ట్ ఫిషియల్ ఇంటిలిజెన్స్తో మంచి భవిష్యత్తు ఇస్తామని వివరించారు. ఐటీ నిపుణులుగా ప్రపంచ దేశాల్లో తెలుగు వారి సత్తా చాటుదామని చెప్పారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం – జనసేన – బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని, వైసీపీని చిత్తుగా ఓడించాలని చంద్రబాబు పిలువునిచ్చారు.

**గుంతలు పూడ్చలేని జగన్ 3 రాజధానులు కడతారంట :** అమరావతి రాజధానిగా ఉండి ఉంటే కృష్ణా జిల్లాలో భూములకు విలువ వచ్చేదని చంద్రబాబు అన్నారు. అమరావతి పూర్తయి ఉంటే ప్రభుత్వానికి సమృద్ధిగా ఆదాయం ఉండేదన్నారు. రోడ్ల మీద గుంతలు పూడ్చలేని జగన్ 3 రాజధానులు కడతారంట అని విమర్శించారు. ఉద్యోగాలు దొరక్క యువత హైదరాబాద్కు వలస వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. అధికారంలోకి గానే మెగా డీఎస్సీ వేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగం వచ్చే వరకు యువతకు రూ.3వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని భరోసా ఇచ్చారు. జగన్ హయాంలో ఎవరకైనా ఉద్యోగం వచ్చిందా? జాబ్ క్యాలెండర్



ప్రకటించారా? డీఎస్సీ వేశారా? ఏటా 4లక్షల ఉద్యోగాల చొప్పున ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. వర్క్రమ్ హోమ్ తీసుకొస్తాం. జాబు కావాలంటే బాబు రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు. పోలవరం పూర్తి చేయడమే నా చిరకాల కోరిక. ఎంతో మంది మహనీయులు పుట్టిన గడ్డ కృష్ణా జిల్లా. అలాంటి ఈ జిల్లాలో తులసి వనంలో గంజాయి మొక్కల్లా కొందరు తయారయ్యారు. బూతులు మాట్లాడే వాళ్లకు మంత్రి పదవులు ఇస్తున్నారు. జగన్కు డబ్బులు కావాలి. నాకు మంచి నేతలు కావాలి. అభివృద్ధికి ఓటు వేస్తారా? విధ్వంసానికి వేస్తారా? ప్రజలు ఆలోచించుకోవాలని చంద్రబాబు అన్నారు.

**అభివృద్ధిలో జీరో.. దోపిడీలో హీరో స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ :** పామర్రులో రేపు ఎన్నికలు కైలే వర్సెస్ వర్ల. పామర్రులో కైలే అనిల్ మినీ లోటస్ పాండ్ కట్టాడు. చేసిన అభివృద్ధి ఏమీ లేదు. కానీ దోపిడీలో మాత్రం నెంబర్ వన్. పమిడిముక్కల మండలం వీరంకిలాకులు వద్ద గ్రావెల్ మాఫియా డాన్ ఈ కైలే. పోలీసు కానిస్టేబుల్ ప్రశ్నిస్తే దాడి చేశారు. సెంటు పట్టాలో రూ.16 కోట్లు మెక్కాడు. ఇళ్ల స్థలాల పంపిణీకి డబ్బులు దండుకున్నాడు. ఇసుక నుండి తైలం పిండాడు. ఎమ్మెల్యే అవినీతి.. ముఖ్యమంత్రి దోపిడీ చూశాక ఇలాంటి ప్రజా నాయకుల అవసరం ఎంతైనా ఉంది. డొంకరోడ్ల నిర్మాణం, సాగునీటి కాల్వల ఆధునికీకరణ ఎంతో అవసరం. గతంలో నేనే భారత్ ఎలక్ట్రానిక్స్ తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించాను. ఇలాంటి మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చి ప్రతి ఒక్కరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తాను. ప్రతి ఒక్కరికీ రెండు సెంట్ల భూమి కేటాయించి ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటాను. ఇప్పటికే స్థలాలు కేటాయించిన స్థలాల్లో ఇళ్లు కట్టిస్తాను. లంక గ్రామాలకు రోడ్లు, వంతెనలు కావాలన్నారు. వాటిని పూర్తి చేసి అన్ని లంక గ్రామాలకు రవాణా సదుపాయాలు కల్పించి తీరుతాను. మీలో చైతన్యం కల్పించడమే బాధ్యతగా వచ్చాను. ఇంటికొకరు తెలుగుదేశం జనసేన బీజేపీ జెండాలు పట్టుకుని ఇంటింటికీ వెళ్లి ప్రజా నాయకుల్ని గెలిపించుకోవాలి. జగన్ రెడ్డిని, వైసీపీని చిత్తుగా ఓడించాలి. మన భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ గ్యారెంటీ కల్పిస్తుంది. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగు తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటానన్నారు.

# చంద్రబాబు సంపద సృష్టి అంతా బూటకం

- బాబు పాలనలో ప్రజల స్థూల ఆదాయం రూ.1.68లక్షలు
- జగన్ పాలనలో రూ.2.34లక్షలకు పెరిగింది
- నాడు 11 శాతం ఉన్న పేదరికం నేడు 4శాతానికి తగ్గింది
- సుజనా చౌదరి బాగోతాలన్నీ బయటపెడతా
- విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని)



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : సంపద సృష్టిస్తా... పేదలకు పంచుతా అని చంద్రబాబు చెప్పడం పెద్ద బూటకమని విజయవాడ ఎంపీ, వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని) అన్నారు. చంద్రబాబు పాలన కన్నా నేడు సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని విధాల అభివృద్ధి పెరిగిందని, ప్రజల ఆదాయం పెరిగిందని, పేదరికం తగ్గిందని ఆయన చెప్పారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి షేక్ ఆసిఫ్తో కలిసి ఆయన ఆదివారం 43వ డివిజన్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ప్రజల స్థూల వార్షిక ఆదాయం రూ. 1.68లక్షలు కాగా, అదే సీఎం జగన్ పాలనలో రూ. 2.34లక్షలకు పెరిగిందని తెలిపారు. అదేవిధంగా చంద్రబాబు హయాంలో కన్నా రెండేళ్లు కరోనాతో ఇబ్బందిపడినా జగన్ పాలనలో జీఎస్డీపీ రెండు శాతం అధికంగా నమోదైందని వివరించారు. చంద్రబాబు పాలనలో పేదరికం 11శాతం ఉండగా, జగన్ పాలనలో 4శాతానికి తగ్గిందని, దేశంలో ఏకంగా 7 శాతం పేదరికాన్ని తగ్గించిన గొప్ప నేత వైఎస్ జగన్ అని ప్రశంసించారు. దీనిని బట్టి ఎవరి పాలనలో ప్రజల ఆదాయం పెరిగింది, సంపద ఎవరు సృష్టిస్తారనేది స్పష్టంగా అర్థమవుతోందన్నారు. సీఎం వైఎస్ జగన్ వైద్య రంగానికిరూ. 18వేల కోట్లు, విద్యా రంగానికి రూ. 14వేల కోట్లు ఖర్చు చేసి ఆస్పత్రులు, పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు. వాస్తవాలు ఇలా ఉంటే చంద్రబాబు, సుజనా చౌదరి అసత్య ప్రచారంతో ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. సుజనా చౌదరి ప్రత్యేక విమానంలో కృష్ణా నది పక్కన దిగి, అక్కడి నుంచి రోల్స్ రాయల్స్ కారులో తిరిగితే పశ్చిమ నియోజకవర్గ పరిస్థితులు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఇది పేదలు నివాసం ఉండే ప్రాంతమని చెప్పారు. తమకు ఎల్లో మీడియా అండగా ఉందని సుజనా చౌదరి అబద్ధాలు ప్రచారం చేస్తే తాను ఆయన 25ఏళ్లుగా చేసిన అవినీతి భాగోతాలన్ని బయటపెడతానని హెచ్చరించారు.

# పాత ఇసుక విధానంతో నిర్మాణ రంగానికి గత వైభవం

- మంగళగిరిలో కన్‌స్ట్రక్షన్ అకాడమీ ఏర్పాటు చేస్తాం
- బైక్ మెకానిక్‌లకు ఆధునాతన వాహనాలపై శిక్షణ
- బైక్ మెకానిక్‌లు, ఇసుక కార్మికులతో నారా లోకేష్ భేటీ



మంగళగిరి సూర్య బ్యూరో ప్రతినిధి : రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మాణ కార్మికులకు మెరుగైన శిక్షణ కోసం మంగళగిరిలో కన్ స్ట్రక్షన్ అకాడమీ ఏర్పాటుచేస్తామని యువనేత నారా లోకేష్ చెప్పారు. మంగళగిరి నియోజకవర్గం చిర్రావూరు, ప్రాతూరు, గుండిమెడ, పెదకొండూరు, గొడవర్రు గ్రామాలకు చెందిన ఇసుక ముఠా కార్మికులతో ఉండవల్లి నివాసంలో యువనేత భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో మొదటి బాధితులు భవన నిర్మాణరంగం కార్మికులే. ప్రజాప్రభుత్వం అధికారం లోకి వచ్చాక పాత ఇసుక విధానం తీసుకువచ్చి, నిర్మాణరంగానికి గత వైభవం చేకూరుస్తాం. జగన్ పాలనలో ఇసుక అందుబాటులో లేకుండా చేయడం, అమరావతి నిర్మాణ పనులు నిలిపివేయడంతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనుల్లేక వందలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. గతంలో కార్మిక బోర్డు ద్వారా వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశాం.. నేడు జగన్ పాలనలో కార్మిక బోర్డు నిధులు రూ. 2500 కోట్లు పక్కదారి పట్టించారు. అధికారంలోకి వచ్చాక కార్మిక సంక్షేమ బోర్డును ప్రక్షాళన చేయడంతో పాటు చంద్రన్న బీమా పథకం, పనిముట్లు అందజేస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు. ఇసుక క్వారీలు, భవననిర్మాణ రంగ కార్మికులు ఈ సందర్భంగా తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. పాత ఇసుక విధానం తీసుకురావాలి. ఇసుక క్వారీల్లో అక్రమ మైనింగ్ వల్ల భూగర్భ జలాలు పడిపోయి, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అక్రమ మైనింగ్ ను అడ్డుకోవాలి. యంత్రాలతో కాకుండా మాన్యువల్ గా ఇసుకను తోడే విధంగా చర్యలు తీసుకోవాలని కోవాలి. కార్మిక బోర్డులో తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసి సాయం చేయాలని కార్మికులు విజ్ఞప్తి చేశారు. **మెకానిక్ లకు సబ్సిడీరుణాలు, చంద్రన్న బీమా:** గత ఎన్నికలవుడు మంగళగిరిలో నేను గెలిస్తే ఆటోనగర్ తొలగిస్తానని దుష్ప్రచారం చేశారు, నేడు ఆటోనగర్ లను కబ్జాచేసేందుకు జీవోలు తెచ్చిన పార్టీ వైసీపీ అని యువనేత నారా లోకేష్ మండిపడ్డారు. ఉండవల్లిలోని నివాసంలో టూ వీలర్ అసోసియేషన్ ప్రతినిధులతో యువనేత ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ నేడు అనేక కొత్త టెక్నాలజీలు వస్తున్నాయి. బీస్ 5, బిఎస్ 6, ఎలక్ట్రిక్ వాహనాలు వస్తున్నాయి. దానికి అనుగుణంగా బైక్ మెకానిక్స్ కి శిక్షణ ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లా లేదా పార్లమెంట్ ని యూనిట్ గా తీసుకొని బైక్ రిపేర్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. అధునాతన పనిముట్లు అందిస్తాం. మెకానిక్ షెడ్లు ఏర్పాటు చేసుకోవడానికి కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చాక బైక్ మెకానిక్స్ కి ప్రభుత్వ గుర్తింపు కార్డులు, వైద్యసౌకర్యం, చంద్రన్న భీమా అమలు చేస్తాం. ఆటోనగర్ లో మెరుగైన వసతులు కల్పిస్తాం. టూ వీలర్ మెకానిక్ లను అన్ని విధాల ఆదుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టూ వీలర్ మెకానిక్ లు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. అసోసియేషన్ కు కమ్యూనిటీ భవనం నిర్మాణంతో పాటు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. పనిముట్లు, షావుల అభివృద్ధికి సబ్సిడీపై రుణాలు మంజూరుచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆటోనగర్ లో గ్యారేజీలకు స్థలాలు ఇవ్వాలని కోరారు. తమ పిల్లల చదువులకు ఇబ్బందులు పడుతున్నామని, జగన్ పాలనలో నిలిచిపోయిన విదేశీ విద్య పథకాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

## బీసీలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

**రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ఓబీసీ మోర్చా తెలంగాణ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరై డైరీ ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ తుక్కుగుడ మీటింగ్ లో కాంగ్రెస్ పంచ న్యాయాల పేరుతో ప్రజలను వంచించడానికి పంగనామాలు పెట్టడానికి తెర లేపారు. తెలంగాణ లో ఇస్తామన్న 2500 రూపాయలకు దిక్కులేదు..కానీ.. దేశ వ్యాప్తంగా మహిళలకు లక్ష ఇస్తామని ప్రకటిస్తున్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది..ఆరు గ్యారెంటీ లకి దిక్కు లేదు కానీ మరోసారి గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు..తుక్కుగూడ లో కాంగ్రెస్ భహిరంగ సభ విఫలమైందని, కాంగ్రెస్ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుందినేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో..కాంగ్రెస్ పార్టీ లో సామాజిక న్యాయం కూడా అంతే ఉంటది.. అంబేద్కర్ ని ఓడించడానికి కుట్ర పన్నిన కాంగ్రెస్ ఇప్పుడు అంబేద్కర్ పేరు వాడుకుంటుంది. కనీసం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ ఫోటో కూడా ఉండదు. ఓ.బి.సీ కి చెందిన రైతు నాయకుడు చరణ్ సింగ్ కి మోది ప్రభుత్వం భారత రత్న ఇచ్చి గౌరవించింది.కాంగ్రెస్ పీవీ నరసింహారావు ని కూడా అవమానించింది..కానీ మోది ప్రభుత్వం పీవీ నరసింహారావు కు భారత రత్న ఇచ్చి గౌరవించింది..ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు మోది ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చి వారి గౌరవాన్ని పెంచింది. కానీ బీసీ లను కించపరిచే విధంగా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నాడు. చాయ్ అమ్మిన ఒక వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ప్రధానిగా ఉంటే కాంగ్రెస్ ఓర్చుకోడం లేదు. విశ్వ కర్మ పథకం ద్వారా కులవృ‌ఎత్తుల వారికి చేయూతనిచింది మోది ప్రభుత్వం.ఒక ఆదివాసీ మహిళను రాష్ట్రపతి చేయడానికి మోది ముందుకు వస్తే కాంగ్రెస్ ఓడించడానికి చూసింది..బీసీ లకు బద్ధ శత్రువు కాంగ్రెస్ పార్టీ..బీసీలందరూ కలిసి మరో సారి మోది నీ గెలిపించి కాంగ్రెస్ కి బుద్ధి చెబుదాం.

# దర్జాగా ఫిర్యాదుల పర్వం

**● ఫేక్ బాధితుల వెల్లువ ● మలుపులు తిరుగుతున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం**

**● అప్పటి అక్రమార్కులే నేటి బాధితుల అవతారం ● ట్యాపింగ్ ఎపిసోడ్‌లో ట్విస్టుల మీద ట్విస్టులు**

**● గత పాలకులతో అంటకాగిన వారిపై ఓ కన్నేసి ఉంచిన దర్యాప్తు బృందం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :: తమ ఫోన్ ట్యాపింగ్ అయిందని పోలీసు యంత్రాంగం ముందుకు పలువురు క్యూ కడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ట్యాపింగ్ ద్వారా పెద్ద ఎత్తున అధికారం దుర్వినియోగానికి పాల్పడ్డారు అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికార పక్షాన నుంచి గత ప్రభుత్వాలు పెద్ద ఎత్తున మద్దతు రావడంతో అక్రమార్కులు చెలరేగి పోయారు. వాస్తవానికి అప్పట్లో అనేక సంఘ వ్యతిరేక మరియు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ్డవారు ఇప్పుడు కొత్త అవతారంలో తెర ముందుకు వస్తున్నారు. ఫేక్ ఫిర్యాదులు చేసే వారిపై దర్యాప్తు అధికారులు ప్రత్యేక దృ‌ఎష్టి సారించే అవకాశాలు లేకపోలేదు.ఇప్పటిదాకా వందల మంది ఇలాంటి ఫిర్యాదులే చేశారని తెలుస్తోంది. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశాలు లేకపోలేదు. గతంలో చీటర్లుగా మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించిన వ్యక్తులుగా చిత్రీకరించబడ్డ వారు ఫిర్యాదులు చేసి మరీ మీడియా ముందుకు వస్తున్నారు. ఒకప్పుడు

ఇష్టారీతిన వ్యవహరించి నేరాలకు పాల్పడి కోట్లాది రూపాయలు దండుకున్న వారు ఇప్పుడు ఫోన్ టాపింగ్ అయిందంటూ, పాత తప్పులను కప్పివుచ్చుకునేందుకు యత్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మళ్లీ దగ్గరై తమ అక్రమ వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని పోలీసు యంత్రాంగం సైతం వారి పట్ల అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితులు ఇలా ఉండగానే ఇప్పటికే అనేక పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు ఐదు కోట్ల చుట్టూ తిరుగుతున్న సంధ్య శ్రీధర్ రావు అనే వ్యక్తి కూడా తాను బాధితుడిని అని పోలీసుల వద్దకు రావడం చర్చనీయాంశంగా మారింది. లెక్కకు మిక్కిలి ఆదాయపు పన్ను శాఖ నోటీసులు ఆయన అందుకున్నారు. అనేకమందిని చీటింగ్ చేయడం, కోట్లాది రూపాయలను దండుకోవడం, భూములు అన్యాక్రాంతం కా వడం లో ప్రావిణ్యాన్ని ప్రదర్శించడం వంటి చర్యలకు శ్రీధర్ రావు పాల్పడ్డాడని

ఆరోపణలు ఉన్నాయి. అధికారికంగా 13 కోట్ల రూపాయలను ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో సమర్పించుకున్న శ్రీధర్ రావు మరోవైపు, అనగా అనధికారికంగా మరిన్ని కోట్ల రూపాయలు అప్పటి పాలకులకు ఇచ్చినట్టు ఆరోపణలు ఉన్నాయి. గత పాలకుల పట్ల పెద్ద ఎత్తున తనకున్న భక్తిని ప్రదర్శించడం, బెదిరించడ ,చీటింగ్ కు పాల్పడడం వంటి ఘటనలు కోకొల్లలు.ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడి దందాలు చేసి కోట్ల రూపాయలు దర్జాగా సంపాదించుకున్నారని ఆరోపణలు ఉన్నాయి .ఫోన్ టాపింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి పోలీస్ అధికారులు పూర్తిస్థాయిలో శ్రీధర్ రావు కు మద్దతు ఇచ్చారని ఆరోపణలు కూడా ఉన్నాయి.ఆ దిశగా లోతుగా దర్యాప్తు జరిగే అవకాశాలు లేకపోలేదు. ఈ పరిణామ క్రమంలోనే తన ఫోను టాపింగ్ అయిందని, తన దగ్గర కోట్ల రూపాయలు అప్పటి అధికారులు తీసుకుపోయారని సంధ్య శ్రీధర్ రావు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా మారింది.

అప్పుడు ఫోన్ టాప్ అయినప్పుడు ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నలు సైతం ఇక్కడ ఉదయిస్తున్నాయి. ప్రస్తుత సర్కారు మెప్పును పొందడానికి కొత్తగా శ్రీధర్ రావు ఈ ఎత్తుగడ వేశారని , బాధితుడు ఎలా అవుతారని, దీంతో దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారులే విస్మపోతున్నారని సమాచారం. గత ప్రభుత్వంలో మంత్రుల, అధికారుల అండతో కోట్ల రూపాయలు కొల్లగొట్టిన ప్రవీణ్ అనంతరం సంభవించిన పరిణామాల గ్రమంలో బిజెపి పార్టీలో చేరారు. చివరకు ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా ప్రయత్నించారు. ఇన్నాళ్లపాటు గుంభనంగా ఉన్న ప్రవీణ్ తన ఫోన్ టాపింగ్ కు గురైందని తాజాగా సిట్ బృ‌ఎందానికి ఫిర్యాదు చేయడం ఆశ్చర్యకరం. తెలంగాణలోని కాంగ్రెస్ పెద్దల అండతో తిరిగి తెలంగాణలో గ్యా ంబ్లింగ్ దందా ప్రారంభించాలని ఆలోచన లో ఉన్నారని ప్రచారం జరుగుతున్నది.

ఈ సందర్భంగా ఫామ్ హౌస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసు కూడా తాజాగా చర్చనీయాంశంగా మారి ది . ప్రత్యేకించి భూములను లీజుకు తీసుకోవడం, దర్జాగా ఆక్రమించుకో వడం వంటి అనేక విన్యాసాలు చేసిన నందకుమార్ సైతం బాధితుల జాబితాలో చేరిపోయాడు. ఫోన్ ట్యాపింగ్ వల్లనే తాను ఫామ్ హౌస్ లో అరెస్ట్ అయ్యానని తాజాగా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఇలాంటి క్రమంలో నందకుమార్ తాను బాధితుడి ని అంటూ ఫిర్యాదు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే దేశ వ్యాప్తంగా సంచలనం సృ‌ఎష్టించిన ఫోన్ టాపింగ్ వ్యవహారంలో కోర్టు మెట్లు ఎక్కించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

అయితే ప్రాధాన్యత లేని ఇలాంటి ఫేక్ ఫిర్యాదుల వల్ల అమూల్యమైన సమయం వృ‌ఎధా అవుతుందనే అభిప్రాయం సర్వత్ర వ్యక్తం అవుతున్నది. అయితే గత ప్రభుత్వంతో అంటకాగి , నిందితులతో జతకట్టి ఇష్టమొచ్చినట్టుగా వ్యవహరించి అడ్డగోలుగా డబ్బులు సంపాదించిన శ్రీధర్ రావు, చీకోటి ప్రవీణ్, నందకుమార్ ల మాదిరిగానే మరికొందరు బాధితుల అవతారంలో ఫిర్యాదులు చేసే అవకాశాలు వీరితోపాటు ఇతర అనేకమంది పై కూడా దర్యాప్తు బృ‌ఎందం ప్రత్యేక దృ‌ఎష్టి సారించండి సారించింది. అలాంటి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని అభిప్రాయం వ్యక్తం అవుతున్నది.

## బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్

**● కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న భద్రాచలం ఎమ్మెల్యే**

**● పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః లోక్‌సభ ఎన్నికల వేళ వరుస ఎదురుదెబ్బలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. భద్రాచలం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన హస్తం గూటికి చేరారు. సీఎం రేవంత్ కాంగ్రెస్ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ కీలక నేత, పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అనుచరుడిగా ఉన్న తెల్లం వెంకట్రావ్ గత రాత్రి (శనివారం) తక్కుగూడలో కాంగ్రెస్ నిర్వహించిన జనజాతర సభలోనే రాహుల్ సమక్షంలోనే పార్టీలో చేరినప్పటికీ నేడు (ఆదివారం) సీఎం రేవంత్‌ను కలిశారు. ఈ సందర్భంగా పార్టీ కండువాను కప్పి సాదరంగా రేవంత్ ఆహ్వానించారు. కాగా గతేడాది డిసెంబర్‌లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తెల్లం వెంకట్రావ్ మాత్రమే బీఆర్ఎస్ తరవున గెలిచారు. మిగతా 9 స్థానాల్లో కాంగ్రెస్ 8, సీపీఐ 1 స్థానాల్లో జయకేతనం ఎగురవేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఖైరతాబాద్, స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరితో పాటు పలువురు ఎంపీలు, కీలక నేతలు కాంగ్రెస్ గూటికి చేరిన విషయం తెలిసిందే.

# తెలంగాణలో 12 ఎంపీ సీట్లు గెలుస్తాం

**● తెలంగాణ జర్నలిస్ట్స యూనియన్ మీట్ ద ప్రెస్ ● కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ సీనియర్ నేత, మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ● రాజకీయ వ్యవస్థలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలు ● చరిత్ర నిర్మాతలు ప్రజలు.. ప్రజలకే విజ్ఞప్తి చేస్తున్నా.. ● బిజెపి మల్కాజ్ గిరి ఎంపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ● బిజెపితోనే దేశానికి మేలు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు కప్పర ప్రసాదరావు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఐదు దశాబ్దాల పాటు దేశాన్ని కాంగ్రెస్ పాలించిందని స్వతంత్ర్యాన్ని తెచ్చిన పార్టీగా, రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ గా అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు ఎన్నికల్లో గెలవడం కోసం జిల్లాల వారీగా డిక్లరేషన్లు ప్రకటించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇప్పుడు చేస్తుంది ఏమిటని ప్రశ్నించారు.తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మీట్ ద ప్రెస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్ రావు అధ్యక్షతన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ సీనియర్ నేత, మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్.కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.అధికారం లేని నాడు ఒకమాట, ఉన్ననాడు మరో మాట కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారున్నారు.మొన్న మోదీ మా పెద్దన్న అన్నారు. ఇవాళ మోదీని తిడుతున్నారని... ఇదెం పద్దతని ప్రశ్నించారు. అధికారం వస్తుందని కాంగ్రెస్ ఊహించలేదని. వచ్చిన తర్వాత తెలంగాణ యావత్ ప్రజానీకమంతా ధరణి సమస్యలతో బాధపడుతున్న అన్నమో రామచంద్ర అంటూ కోర్టుల చుట్టూ తిరుగుతున్నాదానిపై కమిటీ ఎందుకు వేయలేదన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయినది నిజం. ప్రాజెక్టు కుంగిపోయింది.. కానీ ఏఏ ప్రాజెక్టుల్లో నీళ్లున్నాయన్నది చూసుకొని పంటలను కాపాడాల్సి ఉంది. చాలా కాలం తర్వాత నీళ్ల కోసం పరితపించాల్సి వస్తోంది. కళ్ల ముందు పంటలు ఎండిపోతున్నాయి. దీనికి ఎవరు కారణమో ముఖ్యమంత్రి రేవంత్ సమాధానం చెప్పాలన్నారు.కేసీఆర్ లా మాట్లాడితే ఉపయోగం ఏముంటుంది?

అధికారంలో ఉన్న పార్టీ, ప్రతిపక్షాలు మాట్లాడే మాటలను పరిశీలించి, సూచనలు, సలహాలను తీసుకోవాలన్నారు. ఆనాడు కేసీఆర్ దానిని సహించలేదు. ఇవాళ రేవంత్ రెడ్డి కూడా దీనిని సహించడం లేదన్నారు.

కడియం శ్రీహరి డిప్యూటీ సీఎంగా ఉన్నారు. అప్పుడు కడియం శ్రీహరి దళితుడే కాదన్నారు. ఇప్పుడు వారినే పార్టీలోకి చేర్చుకుంటున్నారన్నారు. రాత్రికి రాత కాంగ్రెస్ పార్టీ వరంగల్ అభ్యర్థిని చేశారన్నారు. దానం నాగేందర్ కు రాజీనామా చేయకుండా సీటు ఎలా ఇస్తారని ఈటల ప్రశ్నించారు.

పార్టీలు మారినవారు పదవులకు రాజీనామా చేయకపోతే తీసుకోబోమని కాంగ్రెస్ చెప్పిందన్నారు.

కాంగ్రెస్ నుంచి గెలిచి మంత్రులయ్యారని, రాజీవ్ గాంధీ యాంటీ డిఫెక్షన్ లా తీసుకొచ్చారు. రాహుల్ గాంధీ మాత్రం పార్టీలు మారిన వారిని సస్పెండ్ చేస్తామంటున్నారు. దానం నాగేందర్ కు ఎంపీ టికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఆధారం లేకుండా, ధర్మం లేకుండా, ఎవిడెన్స్ లేకుండా ఈటల మాట్లాడబోరన్నారు. మల్కాజ్గిరి వచ్చి ఈటలకు ఏం సంబంధమని రేవంత్ అంటున్నారు. పొత్తుల సద్దిగా తెలంగాణ బిడ్డగా ప్రజలు ఎవరిని అంటారని ఈటల ప్రశ్నించారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు భద్రాచలం నుంచి పరిగి వరకు అన్నా బాగున్నావా అంటారన్నారు. నేను మల్కాజ్ గిరి పోటీ చేస్తున్నా... కొడంగల్ ఓడితే ప్రశ్నిస్తావని నాడు గెలిపించారు. ఆ తర్వాత ఎక్కడా కూడా పార్టీని గెలిపించలేకపోయారు. బయట సీట్లు ఓడినా పర్లేదు, ఈటల ఓడిపోవాలని అంటున్నారని దుయ్యబట్టారు. ఆనాడు భంగపడి ఇక్కడకు వస్తే ప్రజలు గెలిపించారు. మల్కాజ్గిరి ఎప్పుడూ రాలేదు. ఎప్పుడూ పనిచేయలేదు. ఎన్నికల్లో ఓడిపోయారు. మీ అభ్యర్థిని మీరెక్కడ్నుంచి తెచ్చారని ఈటల రేవంత్ ను ప్రశ్నించారు. మళ్లీ కేసీఆర్ లా, డబ్బులు పెట్టి ఎన్నికల్లో గెలవాలనుకుంటున్నారు.డబ్బుల్లేకున్నా ప్రజలు నాడు గెలిపించారన్నారు. రెండు చోట్ల ఓడిపోవడం నా స్వయంకృ‌ఎతమన్నారు ఈటల. ప్రజలు అసహ్యించుకున్న ఫార్ములాను మళ్లీ తెస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడేవాళ్లుండాలి. ప్రజల పక్షాన, పేదల పక్షాన అణగారిన వర్గాల కొట్లాడే పక్షాన ఉండేవారిని పార్టీల్లోకి తీసుకోవడమేంటన్నారు. ఊరంతా ఒకదారి అయితే ఉలిపికట్టది మరో దారా అన్నారు. కౌన్సిల్ ఎమ్మెల్సీలు , ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లోకి వస్తే పైసలుకు అమ్ముడుపోయారన్నారు. ఇప్పుడు నీకెలా అమ్ముడుపోతున్నారో చెప్పాలన్నారు. ఎందుకీ వలసలని ప్రశ్నించారు ఈటల.

తెలంగాణలో ఇలాంటి పోకడ చెల్లదన్నారు. బీఆర్ఎస్ ఓడాలి. తెలంగాణలో కాంగ్రెస్ గెలవాలనుకున్నారు. ఇప్పుడు ఆ పెద్దవాళ్లు ఈ పద్ధతి గురించి ఏం మాట్లాడతారో చూద్దామన్నారు. ఇవన్నీ సందర్భం వచ్చినప్పుడు కర్రుగాల్చి వాతపెడుతున్నారన్నారు. మల్కాజ్ గిరి చాలా చైతన్యవంతమైన నియోజకవర్గం. ఎడ్యుకేటెడ్ ఎక్కువ ఉన్నవారందరూ మల్కాజ్ గిరిలో ఉన్నారన్నారు. మినీ ఇండియా మల్కాజ్ గిరి అన్నారు. దేశం వ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల ప్రజలు ఇక్కడ సెటిలయ్యారన్నారు. గొర్రెల మందలపై తేడేల్లుపడ్డట్టుగా చేస్తున్నారన్నారు. తెలంగాణ యావత్ ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నా.. ఈ పరిస్థితులను మార్చుకోవాల్సింది కేవలం ప్రజలు మాత్రమేనన్నారు. కేవలం అమ్ముడుపోయిన నాయకులు మాత్రమే మట్లాడతారన్నారు. గతాన్ని గుర్తుంచుకోవాలన్నారు. దేశం సురక్షితంగా, సుభిక్షంగా ఉండాలన్నా, బాంబుపేలుళ్లు ఉండరాదనంటే మోదీ రావాలన్నారు. జమ్ము, కశ్మీర్ లో ప్రశాంతత నెలకొందన్నారు. నేడు అమెరికా సెనెట్ లో మీద మాట్లాడుతుంటే అక్కడి నేతలు చప్పట్లు కొడుతున్నారన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని పరిష్కరించమని మోదీని కోరుతున్నారన్నారు. దేశ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడారన్నారు. సెల్ ఫోన్లు మేడిండియా అయ్యిందన్నారు. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల్లో ప్రపంచంలో ఇండియా నెంబర్ 2 అయ్యిందన్నారు. ప్రశాంతత, ధర్మం, న్యాయం ప్రజాస్వామ్యం, అభివృ‌ఎద్ధి ఉండాలంటే బీజేపీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షులు పెద్దాపురం నరసింహ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజమౌళి గౌడ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావురావు రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశోక్ మెదక్ జిల్లా అధ్యక్షులు రామయ్య రాష్ట్ర నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు;

## బీసీ బిడ్డగా వస్తున్నా

**● నిరంతరం జనం మనిషిని ● అండగా ఉండండి ఆశీర్వదించండి**

**● చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ● పార్టీ శ్రేణులతో కలిసి చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్::పార్లమెంట్ ఎన్నికల సన్నాహక ప్రక్రియలో భాగంగా ఆదివారం శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ ముఖ్య నాయకుల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ తో కలిసి చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు. రాజకీయాలకు అతీతంగా 50 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్నానని, జిల్లాపరిషత్ చైర్మన్ గా, ఎమ్మెల్సీ గా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజల సంక్షేమం, అభివృ‌ఎద్ధి కోసం కృ‌ఎషి చేశానని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన, వారి రాజ్యాధికారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నానని చెప్పారు.బీసీ బిడ్డగా కేసీఆర్ ఆశీర్వాదంతో చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని.. అన్నివర్గాల సంక్షేమం నినాదంగా.. చేవెళ్ల ప్రాంత వాణిని బలంగా వినిపిస్తానని.. మే 13న పెద్ద ఎత్తున ఓట్లు వేయించి మంచి మెజార్టీతో నన్ను లోకసభకు పంపించి మీకు సేవ చేసుకునే అవకాశం కల్పించాలని కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కేడర్కు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నియోజకవర్గ బీఆర్ ఎస్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై కేసీఆర్ విమర్శించడం తగదు

**● అధికారం కోల్పోయి బిఆర్ఎస్ పార్టీ**

**● ఖాళీతో అసహనంతో మాట్లాడుతున్న కేసీఆర్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేసిఆర్ దుర్మార్గమైన పది సంవత్సరాల పాలన మూర్ఖంగా చేసినందుకే ప్రజలు బుద్ధి చెప్పారు . కరీంనగర్ లో చంద్రబాబుపై కేసీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన టిడిపి నేత కొడాలి రవికుమార్. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యహరిస్తున్న తీరు విడ్డురంగా ఉందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొడాలి రవికుమార్ అన్నారు . మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్ ప్రెస్ మీట్లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని దుర్మార్గుడు మూర్ఖుడు అని దూషించడం పట్ల ఖండించారు . మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం కోల్పోయిన తర్వాత అసహనంతో ఆక్రోషంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నరాని విమర్శించారు . దేశంలో కెల్లా పెద్ద మూర్ఖుడు కెసిఆర్ అని. తెలంగాణలో 10 సంవత్సరాలు దుర్మార్గమైన దరిద్రవు పాలనా చేసినందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన కెసిఆర్ కు బుద్ధి రాలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేనేత కార్మికులు. రైతులు. నిరుద్యోగ యువత అనేక మంది ఆత్మహత్య చేసుకొని చనిపోతే. ఒక్క సారైనా కెసిఆర్ పరామర్శించారా అని ప్రశ్నించారు. 20 సంవత్సరాల క్రితం అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు హయాంలో చేనేత కార్మికులు చనిపోతే పట్టించు కోలేదని కెసిఆర్ అసత్య ఆరోపణలు చేయడం విడ్డురం గా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రిగా మొట్టమొదటి సారిగా సహకార సంఘాలకు సంభంధం లేని చేనేత కార్మికులను ప్రోత్సాహించే ఉద్దేశంతో వారిని 'దీన్ దయాల్ హత్ కర్థ ప్రోత్సాహం 'పథకం చేపట్టారు. ఎక్సయిజ్ సుంకం విధించని దారాన్ని చేనేత కార్మికులకు సరఫరా చేసారు. చేనేత కార్మికులు తమ ఉత్పత్తులను విక్రయించడానికి వీలుగా నేతబజార్లను జిల్లాలలో ఏర్పాటు చేసారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం కరెంటు యూనిట్ రేటును 1.74 పైసల నుంచి 0.87 పైసలకు తగ్గించింది. గ్రూప్ ఇన్సూరెన్సు పథకాన్ని అమలు చేసారు. భారత దేశంలో వునరవ్యవస్తీకరించిన మొట్టమొదటి చేనేత సహకార సంస్థ 'ఆప్కో'. దీనివల్ల ఆప్కో అమ్మకాలు 50% పెరిగాయి. చేనేత సహకార సంఘం లో ఉన్న వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆనాడు నేత కార్మికులను చంద్రబాబు ఆదుకున్నాడు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో చేనేతకి ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. బతుకమ్మ చీరల పని కార్మికులకు ఇచ్చామని చెప్పి కోట్ల రూపాయలు బిఆర్ఎస్ నాయకులు దోచుకుతున్నారు. నేత కార్మికులతో పని చేయించుకుని అధికారంలో ఉన్నప్పుడు వాళ్లకు డబ్బులు ఇవ్వలేదని ఇప్పుడు తమ అసమర్థతను కప్పించుకోవడం కోసం ఇతర పార్టీల మీద విమర్శించడం సిగ్గుచేటు అన్నారు.

# వేటగాళ్లు చిక్కారు

**● విదేశీ తుపాకీతో వేటకు సిద్ధం మైన వేటగాళ్ళు**

**● ఫారెస్ట్ అధికారుల అదుపులో ఆరుగురు నిందితులు**

**● తుపాకీ, మందుగుండు సామగ్రి స్వాధీనం**



ఖమ్మం సూర్య/తల్లాడ మేజర్ న్యూస్:ఎట్టకేలకు తల్లాడ రేంజ్ చంద్రుగొండ బీట్ పరిధిలోని బెండలపాడు అటవీ ప్రాంతంలో అడవి జంతువులను వేటాడేందుకు విదేశీతుపాకీతో సంచరిస్తున్న ఆరుగురు వేటగాళ్లు అటవీ శాఖ అధికారులకు చిక్కారు. అటవీశాఖ జిల్లా అధికారి సిద్ధార్థ విక్రం సింగ్ తెలిపిన వివరాలు ప్రకారం శనివారం రాత్ర 9 గంటల సమయంలో చంద్రుగొండ బీట్ అధికారులైన కె.వి.రామారావు,లావణ్య, నాగరాజు తమ సిబ్బందితో కలిసి కనిగిరి అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో భాగంగా గస్తీ నిర్వహిస్తుండగా బెండల పాడు అటవీ ప్రాంతంలో ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో వారిని తనిఖీ చేయగా సరజీవ్ అనే వ్యక్తి దగ్గర విదేశీ రైఫిల్, బుల్లెట్,వేట కత్తి దొరకడంతో విచారించగా వన్యప్రాణులు వేటకు వచ్చినట్లు అంగీకరించారని ఆయన తెలిపారు.హైదరాబాద్ కు చెందిన సురజీవ్ తో పాటు వెంకట శ్రీకాంత్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరానికి చెందిన నారాయణరావు,వెస్ట్ గోదావరి కి చెందిన విజయ నాగరాజ్ వన్య ప్రాణుల వేటకు రాగా చంద్రుగొండ మండలానికి చెందిన మిథున్ కుమార్,సురేష్ అనే వ్యక్తులు వారికి సహకరించారని ఆయన తెలిపారు.వన్య ప్రాణుల వేటకు వచ్చిన ఆరుగురుపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెడతామని, వారు ఉపయోగించిన వాహనాన్ని, ఉపయోగించిన సామాగ్రిని సీజ్ చేస్తామని సిద్ధార్థ విక్రమ్ సింగ్ తెలిపారు.

# పాంచ్ న్యాయ్ -పచ్చీసు గ్యారంటీల ప్రభంజనం

**● మేనిఫెస్టోతో తిరుగులేని కాంగ్రెస్**

**● రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ సభ్యుడు మరియు కాంగ్రెస్ సీనియర్ నేత ఏనుగు జంగారెడ్డి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: తుక్కుగూడలో ప్రకటించిన జాతీయ మేనిఫెస్టో దేశ వ్యాప్తంగా ప్రభంజనం సృ‌ఎష్టిస్తున్నదని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ సభ్యుడు, మరియు సీనియర్ నేత ఏనుగు జంగారెడ్డి అన్నారు. తుక్కుగూడలో నిర్వహించిన

జనజాతర సభ దేశవ్యాప్తంగా చారిత్రాత్మకంగా మారిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మరియు మంత్రులు పార్టీ నేతల ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు నిర్వహించి, విజయవంతం చేసినట్టు చెప్పారు.

పార్లమెంటులో చర్చ లేకుండా ఎన్డీయే సర్కార్ ఆమోదించిన ప్రజా వ్యతిరేక చట్టాలన్నింటినీ సమీక్షిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని జంగారెడ్డి ఆదివారం ఇక్కడ పేర్కొన్నారు.ఇందులో కార్మిక, రైతు, క్రిమినల్ లా, పర్యావరణం, అడవుల, డిజిటల్ డేటా భద్రత వంటి చట్టాలున్నాయి. ఎలక్టోరల్ బాండ్స్ స్కామ్ పై సమగ్ర విచారణ జరిపిస్తామని కాంగ్రెస్ కీలక హామీ ఇచ్చిందని,అలాగే పీఎం కేర్స్ స్కాం, కీలక రక్షణ ఒప్పందాల్లో అవినీతిపై విచారణకు హామీ ఇచ్చిందని,అలాగే మీడియాలో గుత్తాధిపత్యం నివారణకు చట్టం చేస్తామని కూడా హామీ ఇచ్చిందన్నారు. ఆదాయపన్నును కూడా సంస్కరించి దీర్ఘకాలంలో పన్నుచెల్లింపుదారులు తమ ఆర్థిక ప్రణాళికలు రూపొందించుకునేలా మారుస్తామని హామీ ఇచ్చిందని,

మహాలక్ష్మి పథకం ప్రారంభించాలని కాంగ్రెస్ నిర్ణయించిందన్నారు. దీనిలో ప్రతి పేద భారతీయ కుటుంబానికి ఎలాంటి షరతుల్లేకుండా సంవత్సరానికి 1 లక్ష అందిస్తామని ఏనుగు జంగారెడ్డి పేర్కొన్నారు. 2025 నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50 శాతం మహిళలకు రిజర్వ్ చేస్తామని, న్యాయమూర్తులు, ప్రభుత్వ కార్యదర్శులు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు, న్యాయ అధికారుల వంటి ఉన్నత పదవులు, లిస్టెడ్ కంపెనీల బోర్డులలో డైరెక్టర్లుగా మహిళలను ఎక్కువగా నియమిస్తామని తెలిపినారు. చట్టసభల్లో మహిళల రిజర్వేషన్లలను సమూలంగా మారుస్తామని,

ఉపాధి హామీ పథకం కింద ఇస్తున్న వేతనాలను రూ.400కి పెంచుతామని కాంగ్రెస్ మరో హామీ ఇచ్చినారు.

జమిలి ఎన్నికల ప్రతిపాదనల్ని తిరస్కరించి లోక్సభకు, రాష్ట్రానికి విడిగానే ఎన్నికలు నిర్వహిస్తామని , ఎన్నికల ప్రక్రియ. ఎన్నికల చట్టాలను సవరించి, ఓటర్ల విశ్వాసాన్ని వునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఈవీఎంలు, బ్యాలెట్ పేపర్లు, ఓటర్ స్లిప్ లను పారదర్శకంగా నిర్వహిస్తామని, దర్యాప్తు సంస్థలు, పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేసేలా చూస్తామని,రాజ్యాంగంలో పదో షెడ్యూల్ సవరించి ఫిరాయింవులకు పాల్పడే వారిపై అనర్హత వేటు పడేలా చూస్తామని కూడా ఈ సందర్భంగా వివరించారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి లక్షలాది మంది తుక్కుగూడ సభకు పెద్ద ఎత్తున విచ్చేసి జయప్రదం చేశారని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సంకేతాలను ఇచ్చారని ఏనుగు జంగారెడ్డి తెలియజేశారు.

తమ మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 30 వేల మందికి తగ్గకుండా ప్రజలు తరలి వచ్చారని జంగారెడ్డి చెప్పారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల నేతృ‌ఎత్వంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరిగాయని, సభ విజయవంతమైందని తెలియజేశారు. తుక్కుగూడ లో ప్రకటించిన పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీలు దేశవ్యాప్తంగా ప్రభంజనం సృ‌ఎష్టిస్తున్నాయని కూడా ఏనుగు జంగారెడ్డి వివరించారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4 సోమవారం 8 ఏప్రియల్ 2024
suryaeditpage@gmail.com

## ప్రజలు హర్షించాలి



కుర్చీ పై కూర్చున్నాక
అధికారం తలకెక్కాక
లేళ్ళు సింహాలుగా ఘర్జిస్తాయి!
పాలన మరిచి
వేటను ఆటగా చేసుకుంటాయి!
అభివృద్ధి, సంక్షేమం
ఎజెండా మానిఫెస్టో ప్రక్కనపెట్టి
ప్రతిపక్షాన్ని కక్ష కట్టి
సాధించడమే పనిగా పెట్టుకోరాదు!
ఓడిన పార్టీ చెడ్డదనో
గెలిచిన పార్టీ మంచిదనో
మనకు మనమే సిద్ధాంతీకరిస్తే
ప్రజాస్వామ్యం బ్రతికేది ఎలా?
చట్టం తన పని తాను
చేసేలా చూడాలి
పగపట్టడమే పనిగా పెట్టుకోవడం
అంగీకారయోగ్యము కాదు!
మాట మాటకు వ్యంగ్యత
మాటకారితనమేమో?
మంచితనమైతే కాదు!
విషయం లేకుండా
విమర్శనే నమ్ముకుంటే
ప్రజలకు సమ్మతమేనా?
ఓడిన పార్టీ నిలబడి
పోరాడాలి!
గెలిచిన పార్టీ పడిపోకుండా నిలబడాలి!!
ఓడిన పార్టీ ఏదని కాదు
గెలిచిన పార్టీ ఏమి చేస్తుంది
అని చూస్తారు ప్రజలు
మంచి జరిగితే హర్షిస్తారు!
అవకాశం అందరికీ రాదు
అందిపుచ్చుకుంటే ఆకాశమంత!
ఎవ్వరూ కాదు శాశ్వతం!
మార్పు ఒక్కటే శాశ్వతం!!

**జగ్గయ్య.జి, 9849525802**

## క్రోధినామ ఉగాది ఉత్సవం!!




క్రోధినామ ఉగాది ఉత్సవం!!
క్రొత్త పాత కోరికల్ని కలబోసి
మస్తిష్కపు బస్తాల్లో ఉబ్బేట్టుగా నింపి
చిరుకోర్కెనైనా విడువనిష్టపడక
బలమైన ఆశలబంధంతో కుట్లువేసి
కాలం రథమ్మీద ప్రయాణిస్తూ
శోభకృత్ పొలిమేర దాటుకుంటూ
క్రోధి గ్రామం చేరుకుంటూ
సగటు ఓటరు మహాశయులు!
ఆ మస్తిష్కపు కోర్కెల బస్తాలు
మా దగ్గర విప్పాలనీ
వాంఛల విత్తుల్ని మొలకెత్తిస్తామనీ
ఆకాశాన్నంటగా వృద్ధిజేసి
వాటికి వసంతోత్సవం జరిపిస్తామనీ
అధికార స్వరంతో.. వాగ్దాన వర్షాలతో..
కుర్చీలనొదల ఇష్టపడని నాయకులు!
ఆ మాటకొస్తే
ఆ కోరికలన్నీ మాకెరుకేననీ
వాటిని మేమిప్పటికే
ఇంకుబేటర్లోపెట్టి పెంచుతున్నామనీ
మీమీ ఓట్లు మాకేసి గెలిపిస్తే
కోర్కెల ఫలపుష్పాలు మీకిచ్చేస్తామనీ
కుర్చీనెక్క కాచుకొన్న నాయకులు!
క్రోధిగ్రామం పొలిమేరల్లోనే
ఓటర్లకీ పొలిటికల్ లీడర్లకీ
కోర్కెలుతీర్చే ఉత్సవాలనిస్తోందనీ..
మాకు మాత్రం
కమ్మని లేలేత చిగుర్లు
మామిడిపూతలమేసి కూసే కోయిలలు
విరగబూచిన తరుల సొబగులు
హాయైన మలయ మారుతాలు
వెరసి మధుమాసపు సిరులోత్సవాలనీ
మెండు మోదంతో.. కించిత్ క్రోధంతో
ఓటు హక్కుకు నోచుకోని జీవులు!

**రవి కిషోర్ పెంట్రాల, లాంగ్లీ, లండన్!**
**0044-07703327908**

## 'క్రోధి'కి స్వాగతం




ఆమనిలో కోయిల పలకరింపులు
పరవశించిన భావకవుల వర్ణనలు
షడ్రుచుల అభిరుచులు
పంచాంగ శ్రవణాలు
తెలుగులోగిళ్ళలో సంప్రదాయ సంబరాలు
ఏటేటా ఉగాది తెచ్చే తీపిగురుతులు
కానీ
ఉరుకుల పరుగుల జీవన శైలులు
అర్థంకాని ఒత్తిళ్ళు
అంతుపట్టని అనారోగ్యాలు
మృగ్యమైన విలువలు
పెళుసుబారుతున్న బంధాలు
అరాచకమైన రాజకీయాలు
చుక్కలనంటే ధరలు
అంతులేని ఆర్థిక అసమానతలు
ఏటికేడు పెరిగే వెతల వేదనలు..
వదలని శని పీడలా
మనిషిని వెంటాడుతుంటే
మనసున సంతోషాల వసంతం విరిసేనా!?
పండుగ సంబరాలు పలుచనైపోతుంటే
తరతరాలుగా వస్తున్న ఆనందాల యుగాదికి
నేటితరంలో మన్నన దక్కేనా!?
కష్టాలు నష్టాలు ఎన్నున్నా
సమస్యలు సవాళ్ళు ఏమున్నా
సరికొత్త ఉగాది వస్తూనే ఉంది
మదిలో కొంగొత్త ఆశలు రేపుతూనే ఉంది
వసంతాన్ని ఆహ్వానిస్తున్నప్పుడల్లా
గ్రీష్మాన్ని తాపంతో పలకరించినట్లు
షడ్రుచుల సమ్మేళనం లాంటి
కష్టసుఖాలు సహజమే కదా!
తీపిని ఆస్వాదించడమే కాదు
చేదుని భరించడం కూడా జీవితమే!
అందుకే
బాధల శిశిరాన్ని వెనక్కి నెట్టేస్తూ
నిన్నటి నిరాశల్ని విడనాడి
సరికొత్త ఆశలతో 'క్రోధి'ని స్వాగతిద్దాం!
అందరికీ శుభం కలగాలని ఆకాంక్షిద్దాం!!

**పి.వి.ప్రసాద్**
**9440176824**

## కాలుష్యం మాయలో...



ప్లాస్టిక్ సర్పం కాటుకు పర్యావరణం గురై,
ప్రకృతి కళ్ళలో కన్నీటి పరిణామాన్ని
మానవ ఉనికికి సాక్షిగా ప్రశ్నిస్తుంది!
రాయడానికేముంది?
ఆకులన్నీ ఆక్సిజన్ ఇవ్వలేక రాలిపోతుంటే..!
మన నిర్లక్ష్యం తాలూకు "కాలుష్యం
మాయలో"
మనమంతా కరోనా మహామ్మారి వంటి
వింత రోగాల వలలో చిక్కుకొని
"పోతుంటే"!
ప్రపంచ వింతలైన తాజ్ మహల్ వంటి
కట్టడాలు సైతం పగుళ్లు ఓ ప్రక్క!
అవని తల్లి తల్లడిల్లి పోతూ
అధిక ఉష్ణోగ్రతల ఉక్కిరిబిక్కిరి ఇంకో ప్రక్క!
ఓజోన్ గుండె చిల్లులు పడుతూ,
అతినీలలోహిత కిరణాల ప్రసారపు
ప్రభావం నలుదిక్కుల విస్తరిస్తూ
"జీవుల మరణం "పాటకు నాట్యం చేస్తుంటే
శతాబ్దాలుగా ప్లాస్టిక్ ప్రాణం మట్టిలో
కలిసిపోకుండా...
మన తనువులోని అణువులుగా
ఇంకిపోతుంటే
భవిష్యత్ తరాల బ్రతుకు భరోసాకై
జగమంతా ఐక్యమై పచ్చని చెట్లకు
మన తోబుట్టువనుకొని ప్రాణం పోద్దాం.
ప్రభుత్వాల సాయంతో మన విధిగా
ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేద్దాం.
పర్యావరణ హితమే మన పథమై
మనందరి ఆధునిక మతమని ..
మన మహాత్ముడి పరిశుభ్రత
అభిమతపు ఆదర్శమని ఆచరిద్దాం!

**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**9394749536**

# పృథ్వీ మూలరాజు వంశం, గుప్త వంశం



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**



## పృథ్వీ మూలరాజు వంశం

వేంగీ నగరం రాజధానిగా ఆంధ్రదేశాన్ని పాలించిన శాలంకాయన రాజుల సామంతులుగా, గుణపాశపురం రాజ ధానిగా, తీరాంధ్రాన్ని ఏలిన మూలరాజు వంశీయులు పరాక్రమవంతులు. సాహసోపేతులు. అరి వీర భయంకరులు. శాలంకాయన రాజులలో చివరివారు భీరువులై, అసమర్థులై, భోగలాలసులై, వున్న తరుణంలో మూలరాజు వంశీయుడైన ప్రభాకర మహారాజు స్వతంత్రుడై, తన పరిధి రాజ్యాన్నే కాకుండా, పరిసర సామంతులను ఓడించి, విశాల రాజ్యాన్ని నెలకొల్పి పాలించాడు. ఈ వంశీయులు బ్రాహ్మణులు. ఈ వంశానికి ఆద్యుడు ప్రభాకర మహారాజు.

ప్రభాకర మహారాజు శక్తిసంపన్నుడు. యుద్ధ విద్యా విశారదుడు. సాహసి. ఇతడు శాలంకాయన ప్రభువుల సామంతుడిగా వుండి, విష్ణుకుండినుల విజృంభణాన్ని గమనించి, స్వాతంత్ర్యం ప్రకటించి, విష్ణుకుండినుల వంశీయులతో వైవాహిక సంబంధాలను ఏర్పరుచుకుని, తన సామంత రాజ్యాన్ని సుస్థిరపర్చుకున్నాడు. ఇతడు సుమారు 38 సంవత్సరాలు (క్రీస్తుశకం 360-398) పాలించాడు.

ప్రభాకర మహారాజు మరణానంతరం అతడి కుమారుడు పృథ్వీమూల రాజు సింహాసనాన్ని అధిష్టించాడు. పృథ్వీమూలరాజు శక్తిసంపన్నుడు. అనేక యుద్ధాలలో విజయాన్ని సాధించాడు. ప్రభు భక్తి పరాయణుడు. యుద్ధ విద్యా విశారదుడు. పృథ్వీమూలరాజు రాజకీయ పరిజ్ఞాని. భవిష్య త్కాలాన్ని గమనించి, తండ్రి ప్రభాకర మహారాజు ఆజ్ఞానుసారం, తన ఏకైక కుమార్తె పరమ భట్టారికా మహాదేవిని విష్ణుకుండిన రాజ్యాన్ని ఏలుతున్న మొదటి గోవిందవర్మకు ఇచ్చి వివాహం చేశాడు. పృథ్వీమూల రాజు వివేకనయ విద్యా సంపన్నుడు. యుద్ధ విద్యలలో ఆరితేరినవాడు. అనేక యుద్ధాలలో పాల్గొన్నాడు. విష్ణుకుండినుల సామంత రాజుగా వారికి తోడ్పడి వారి రాజ్య విస్తరణకు సహాయం చేశాడు. ఇతడి పాలనా కాలం క్రీస్తుశకం 398-460, సుమారు 62 సంవత్సరాలు.

పృథ్వీమూలరాజు మరణానంతరం అతడి కుమారుడు హరివర్మ మూల రాజ వంశ సింహాసనాన్ని అధిష్టించాడు. ఈ వంశీయుల రాజధాని గుణపాశపురం, నేటి తూర్పు గోదావరి జిల్లాలోని తాడూరు. హరివర్మ తన మేనల్లుడు విష్ణుకుండిన రెండవ మాధవ వర్మకు తన ఏకైక కుమార్తెను ఇచ్చి వివాహం చేయడమే కాకుండా, శాలంకాయన రాజ్యాన్ని విష్ణు కుండిన మహాసామ్రాజ్యంలో విలీనం కావడానికి తోడ్పడ్డాడు. హరివర్మ క్రీస్తుశకం 460-528 మధ్య కాలంలో సుమారు 68 సంవత్సరాలు పాలించాడు.

హరివర్మ కుమారుడు మూలరాజు. ఇతడు పల్లవ సింహవర్మను ఓడించి తన ప్రభువైన విక్రమేంద్ర భట్టారకునికి విజయం చేకూర్చాడు. ఇతడి పాలనా కాలం క్రీస్తుశకం 528-580, సుమారు 52 సంవత్సరాలు. మూలరాజుతో ఈ వంశం అంతరించినది.

## గుప్త వంశం

కుషాణు, శాతవాహన వంశాలు పతనమైన అనంతరం భారతదేశ చరిత్ర లో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిన రాజవంశం గుప్త వంశం. ఈ వంశీ యుల పాలన క్రీస్తుశకం 275 నుండి ప్రారంభమైంది. కాకపోతే ఈ వంశ పు రాజుల అభ్యున్నతి మాత్రం క్రీస్తుశకం 320 నుండి ఆరంభమైంది. శక రాజులు, క్షహరాట వంశీయులు భారతావని పశ్చిమ భాగంలోను, ఉత్తర భాగంలోనూ, చిన్న-చిన్న రాజ్యాలను స్థాపించుకుని పాలిస్తూ ప్రబల శక్తి సమన్వితులై వున్న సమయంలో గుప్త వంశీయుల పాలన మొదలైంది. గుప్త రాజుల పరిపాలనను స్వర్ణయుగ పాలన గా పరిగణింపబడుతున్నది. భారతీయ సంస్కృతీ వికాసానికి ఈ వంశీయులు దోహద పడ్డారు. భారత జాతి ప్రపంచంలో ఉన్నత సంస్కారంగల జాతిగా గుప్తుల కాలంలో ప్రసిద్ధికెక్కింది. పదమూడుమంది గుప్త వంశపు రాజులు క్రీస్తుశకం 275 నుండి క్రీస్తుశకం 600 వరకు భారత భూభాగాన్ని ఏలారు. ఈ వంశీయులలో ప్రథముడు శ్రీగుప్తుడు.

గుప్త వంశ చక్రవర్తులు బ్రాహ్మణులు. గుప్త వంశానికి చెందిన రెండవ చంద్రగుప్త



సార్వభౌముడి కూతురు ప్రభావతీ గుప్త వాకాటక ప్రభువైన రెండవ రుద్రసేనుడిని వివాహం చేసుకున్నది. వాకాటకులు బ్రాహ్మణులు. గుప్త, వాకాటక రాజవంశాలకు చెందిన ధారణ, విష్ణువృద్ధ గోత్రాలు బ్రాహ్మ ణులలో సుప్రసిద్ధమైన అగస్త్య, భారద్వాజ గోత్రాంతర్గతాలు. గుప్త యుగానికి చెందిన రాజన్యులు బ్రాహ్మణులైనప్పటికీ, వారు తమ పేరు చివర పిత్మ వంశ నామాలనే నిలుపుకున్నారు.

గుప్త వంశ స్థాపకుడు శ్రీగుప్తుడు. ఇతడి పూర్వీకులు శాతవాహన నరేంద్రు లకు, కుషాణు వంశపు రాజులకు విదేయ సామంతులుగా వుండి పాటలీ పుత్ర ఉత్తర పరిసర ప్రాంతాలను పాలించారు. విదేశీయులైన శక, యవన, పహ్లవ, కుషాణు రాజ వంశీయులు ప్రజా కంటకులుగా మారిన సమయం లో హైందవ మతాన్ని, హిందువుల ఆచార వ్యవహారాలను, సంస్కృతీ సభ్యతలను ఒక శక్తియుతమైన రాజ్యాన్ని స్థాపించడంద్వారా పూర్తిచేసిన ఘనత గుప్త వంశానికి దక్కింది. శ్రీగుప్తుడు చిన్న రాజ్యాన్ని స్థాపించుకుని, చుట్టుపక్కల వున్న చిన్న సామంత రాజ్యాలను జయించి, తన ఆధిపత్యాన్ని నెలకొల్పాడు. మౌర్య, శాతవాహన సామ్రాజ్యాల నాటి ప్రాభవాన్ని పునరు ద్ధరించడానికి ఆవిర్భవించిన రాజ వంశం గుప్త వంశం. శ్రీగుప్తుడు యుద్ధ విద్యలలో ఆరితేరినవాడు. అసహాయశూరుడు. గుప్త రాజ్యాన్ని అతి వైభ వంగా పాలించాడు. పరమత సహనం కల ఈ రాజు అనేక దేవాలయాలను నిర్మించాడు. పాటలీపుత్ర నగరాన్ని జయించి, దానిని తన రాజధానిగా చేసుకుని, చుట్టుపక్కల వున్న రాజ్యాలను జయించాడు. ఇతడు సుమారు 25 సంవత్సరాలు (క్రీస్తుశకం 275-3000) పాలించాడు.

శ్రీగుప్తుడు మరణించిన తరువాత అతడి కుమారుడు ఘటోత్కచుడు మగధ సింహాసనాన్ని అధిష్టించాడు. ఇతడు గుప్త సామ్రాజ్యాన్ని విస్తృత పర్చాడు. ఇతడు అనేక సంస్కరణలను ప్రవేశ పెట్టి ప్రజాభిమానాన్ని చూరగొన్నాడు. పాటలీపుత్ర మహానగరాన్ని తీర్చిదిద్దిన ఘనుడు. ఇతడు 20 సంవత్సరాలు (క్రీస్తుశకం 300-320) పాలించాడు.

ఘటోత్కచుడి మరణానంతరం అతడి కుమారుడు మొదటి చంద్రగుప్తుడు మగధ రాజ్య సింహాసనం అధిష్టించాడు. ఇతడు గొప్ప విజేతగా, అరివీర భయంకరుడిగా కీర్తి గాంచాడు. లిచ్ఛవీ రాజవంశీయులతో సంబంధ బాంధవ్యాలను ఏర్పరచుకున్నాడు. తనమీద దండెత్తిన లిచ్ఛవీ వంశీయులు ఇతడి పరాక్రమాన్ని చూసి సంధి చేసుకున్నారు. వారి రాజ్యాలన్నీ మగధ సామంత రాజ్యాలుగా వుండడానికి అంగీకరించారు. చంద్రగుప్తుడు రాజ్యానికి వచ్చిన క్రీస్తుశకం 320 నుండి గుప్త శకం ప్రారంభమైంది. ఇతడు క్రీస్తుశకం 326 వరకు 6 సంవత్సరాలు పాలించాడు. గుప్తరాజ్యాన్ని ఉన్నత స్థితికి తీసుకు రావడానికి కృషి చేసిన మహారాజుగా కీర్తి గాంచాడు.

మొదటి చంద్రగుప్తుడి అనంతరం అతడి కుమారుడు సముద్రగుప్తుడు మగధ సామ్రాజ్యాధిపతి అయ్యాడి. సముద్రగుప్తుడు గుప్త రాజులలో గొప్ప విజేతగా కీర్తిని పొందినవాడు. అసాదారణ ప్రజ్ఞాపాటవాలు వున్నవాడు. రాజకీయ పరి జ్ఞాని. శక్తిమంతుడు. యుద్ధవిద్యా విశారదుడు. సంగీత సాహిత్యాలను క్షుణ్ణంగా అభ్యసించాడు. అనితర సాధ్యమైన దండయాత్రలు నిర్వహించి, అనేకమంది రాజులను ఓడించిన మహావీరుడు. ప్రపంచ విజేతలలో ఒకడు. పాటలీపుత్ర నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచాడు. మగధ సామ్రాజ్యాన్ని క్రీస్తుశకం 326 నుండి క్రీస్తుశకం 375 వరకు సుమారు 50 సంవత్సరాలు అతి వైభవంగా పాలించాడు. అనేక దండ యాత్రలు (ఉత్తర, దక్షిణ భారత) చేశాడు. విశాల సామ్రాజ్యంగా మగధ రాజ్యాన్ని స్థాపించాడు. సముద్రగుప్తుడు చక్రవర్తి. భారతదేశం విచ్చిన్నమై అదఃపతనమవుతున్న సమయంలో భారతజాతిని ఉద్ధరించడానికి, దేశ సమగ్రతను కాపాడడానికి, భారత జాతి సంస్కృతీ సభ్యతలను, ఆచార వ్యవహారాలను పరిరక్షించడానికి దండయాత్రలు చేసి మహాస్మారాజ్య నిర్మాణం చేసిన ఘనుడు.

సముద్రగుప్తుడి మరణం తరువాత అతడి జ్యేష్ట కుమారుడు రామగుప్తుడు మగధ రాజ్య పీఠాన్ని క్రీస్తుశకం 375 లో అలంకరించాడు. అతడు పిరికివాడు. రాజ్య పాలనా విషయ పరిజ్ఞాని కాదు. శకరాజుల ప్రాబల్యానికి లోబడినవాడు. అతడెక్కువ రోజులు పాలించలేదు. క్రీస్తుశకం 375 లోనే సముద్రగుప్తుడి రెండవ కుమా రుడు రెండవ చంద్రగుప్తుడు (చంద్రగుప్త విక్రమాదిత్యుడు) మగధరాజ్య సింహాసనం అధిష్టించాడు. భారతదేశ చరిత్రలో అసలు సిసలు స్వర్ణయుగం చంద్రగుప్తుడి కాలంలోనే అని చరిత్రకారులు అంటారు. చంద్రగుప్తుడు విద్యావైదుష్యాలు కలవాడు. ధర్మశాస్త్రజ్ఞుడు. వీరాధివీరుడు. చంద్రగుప్తుడు కాశ్మీర దేశాన్ని జయించాడు. ఇతడు బలవంతులైన రాజులతో సంబంధ బాంధవ్యాలు ఏర్పరచుకుని తన రాజనీతిజ్ఞతను ప్రకటించుకున్నాడు. ఇతడు మగధ రాజ్యాన్ని 38 సంవత్సరాలు (క్రీస్తుశకం 375-413) పాలించాడు.

చంద్రగుప్త విక్రమాదిత్యుడి రెండవ రాణి ధ్రువాదేవికి జన్మించిన మొదటి కుమారగుప్తుడు యువరాజుగావుండి తండ్రి మరణానంతరం గుప్త సామ్రా జ్యాధినేత అయ్యాడు. తాత, తండ్రులు ఆర్జించి ఇచ్చిన సామ్రాజ్యాన్ని అన్యాక్రాంతం కాకుండా మొదటి కుమారగుప్తుడు జీవిత చరమ దశ దాకా పాలించాడు. సముద్రగుప్తుడి లాగానే ఇతడు అశ్వమేధ యాగం చేశాడు. కుమారగుప్తుడి అవసాన దశలో పుష్యమిత్ర జాతులవారు మగధ రాజ్యం మీద దండెత్తారు. మగధ సైన్యం ఓటమి చవి చూసింది. ఓడిపోయే సమయంలో ఆ ఆటవిక సైన్యాన్ని కుమారగుప్తుడి కుమారుడు, యువరాజైన స్కందగుప్తుడు ఎదిరించి పోరాడి వారిమీద విజయం సాధించాడు. ఆ విధంగా గుప్త వంశీయుల గౌరవాన్ని కాపాడాడు. కుమారగుప్తుడు విశాల మగధ సామ్రాజ్యాన్ని 42 సంవత్సరాలు (క్రీస్తుశకం 413-455) పాలించాడు.

మొదటి కుమారగుప్తుడి మరణానంతరం అతని కుమారుడు స్కందగుప్తుడు రాజయ్యాడు. స్కందగుప్తుడు సమర వ్యూహ రచనా నిపుణుడు. స్కందగుప్తుడి పాలనారంభ కాలంలో అతడు హూణుల మీద సాధించిన విజయం దేశంలో శాంతి భద్రతలు నెలకొల్పడానికి తోడ్పడింది. కాని, క్రీస్తుశకం 465లో హూణుల దండయాత్రలు తిరిగి మొదలయ్యాయి. గుప్తసామ్రాజ్యంలో అనేక భూభాగాలను జయించారు వారు. మగధ సైన్యం హూణులను ఎదిరించి ఓడిపోయింది. రాజ్య భాగాలను హూణుల పరం చేయాల్సి వచ్చింది. ఈ యుద్ధం వల్ల గుప్త సామ్రాజ్యం ఆర్థికంగా క్షీణించింది. స్కందగుప్తుడి సవతి సోదరుడు పూరుగుప్తుడు తిరుగుబాటు చేశాడు. ఇంతలో హూణులతో జరిగిన యుద్ధంలో స్కందగుప్తుడు మరణించాడు. ఇతడి పాలనాకాలం 18 సంవత్సరాలు (క్రీస్తుశకం 455-473).

స్కందగుప్తుడి తరువాత పూరుగుప్తుడు గుప్త సామ్రాజ్యాధిపతి అయ్యాడు. ఇతడు మూడు సంవత్సరాలు మాత్రమే (క్రీస్తుశకం 473-476) పాలించగలిగాడు. వాస్తవానికి స్కందగుప్తుడి తరువాత గుప్తరాజుల చరిత్ర సమగ్రంగా లేదు. పూరుగుప్తుడి కాలం నుండి గుప్తవంశం రెండు శాఖలుగా చీలిందని కొందరు చారిత్రకారులు అంటారు కాని అది వాస్తవం కాదు. పూరుగుప్తుడి కుమారుడు బుధగుప్తుడు తండ్రి తరువాత రాజయ్యాడు. ఇతడు సుమారు 19 సంవత్సరాలు (క్రీస్తు శకం 476-495) రాజ్యం ఏలాడు. బుధగుప్తుడు నామ మాత్రపు రాజు మాత్రమే. బుధగుప్తుడి తరువాత వైశ్యగుప్తుడు, భానుగుప్తుడు నరసింహగుప్త బాలాదిత్యుడు పాలించారు.

ఆ తరువాత మిహిరకులుడు, మూడవ కుమారగుప్తుడు, యశోధర్మ విక్రమాదిత్యుడు, మాతృగుప్తుడు, ప్రవరసేనుడు రాజులయ్యారు. మూడవ కుమారగుప్తుడి తనయుడు దామోదరగుప్తుడు రాజ్యానికి వచ్చిన కొద్ది కాలానికే మౌఖరి ఈశానవర్మ సంతతివారితో సంభవించిన యుద్ధంలో మరణించాడు. ఇంతటితో గుప్తవంశం సమూలంగా నిర్మూలించబడింది.

**(స్వర్గీయ బిఎన్ శాస్త్రి గారి బ్రాహ్మణ రాజ్య సర్వస్వం ఆధారంగా)**

# అణచివేతపై స్వేచ్ఛా గీతం - 'రాయగూడని పద్యం'

"నువ్వు పర్యటించకపోతే విస్తృతంగా చదవకపోతే జీవిత ధ్వనులను నువ్వు వినకపోతే నిన్ను నువ్వు అభిమానించకపోతే నువ్వు మెల్లగా మరణించడం మొదలవుతుంది" అని స్పానిష్ కవి పాబ్లో నెరుడా అన్నమాటలు.. అచ్చం మౌనిత ఆలం కవితలు చదువుతుంటే అలాగే ఉంటాయి. నిత్యం ఎన్నో కార్యక్రమాలలో పాల్గొంటూ చైతన్య శీలిగా ఉంటూ ఆయా సందర్భాలలో ఆయా సంఘటనలను స్పందిస్తూ చాలా కవితలు రాశారు. నేటి మేటి సాహితివేత్తా సామాజిక చింతన ఉన్న కవియిత్రి , తనదైన శైలిలో నిజాయితీ, నిబంధన ,భావుకత, విలక్షణంగా, విశిష్టంగా తన కవితలలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

తన కవిత్వంలో ఒక అంశానికి పరిమితం కాలేదు బహుముఖంగా ఆలోచిస్తుంది చాలా అంశాలను సృజిస్తుంది. "కవిత్వమొక తీరని దాహం" అన్నాడు మహాకవి. వివిధ ప్రాంతాలలో జరిగిన సంఘటనలను సందర్భానికి తగ్గ కవిత్వం తన రచనలలో కనిపిస్తుంది. ప్రజా ప్రధాన బావుకుల్ని తన కవిత్వంలో ప్రతిఘటిస్తుంది. ఒక స్త్రీగా తల్లిగా ఇంటికి పరిమితం కాకుండా తన భావాజాలను కవిత రూపంలో, ప్రాంతాలు, భాషలు, దేశాలు ,జాతులు, మతాలను వేటిని కూడా వదిలిపెట్టకుండా బాధితుల పక్షణా అండగా తన కలం తో ధైర్యం నింపుతుంది, నిరసన తెలియజేస్తుంది. ఎక్కడ జరిన సంఘటనైనా బాధితుల తరపున తన గొంతు వినిపించే ప్రయత్నం చేస్తుంది. ఒక కవితలో

**నేను కాలానికి కాపలాదారును/ పీడనలో కునారిల్లే/సోదరుల గుండెల్లో దీపాన్ని/. పిరికి సన్నాసుల్లారా / రాసుకోండి/ ఎస్/ నేను ముస్లిం మహిళను/ అమ్మకానికి అంగడి సరుకును కాను** అంటూ తన కలం ద్వారా ధీరత్వాన్ని తెలియజేస్తుంది. తను చెప్పాలనుకున్న విషయాన్ని సూటిగా పాఠకుల మెదడులోకి పంపిస్తుంది. "ప్రపంచమొక పద్మ వ్యూహం" అంటాడు శ్రీశ్రీ. పద్మా వ్యూహంల మారిన ప్రపంచంలో సమకాలీన రచన చేశారు మౌమిత. నేడు ఒక వర్గం ని టార్గెట్ చేసుకొని జరుగుతున్న దాడులు కావచ్చు సంస్కృతిని చిన్నాభిన్నం చేయలనే కుట్రలు కావచ్చు, ఏదో ఒకచోట మతం పేరిట జరుగుతున్న అన్యాయాలు కావచ్చు, ఏదైనా మౌనిత మౌనంగా చూస్తూ ఊరుకోలేదు. సమకాలీన సంఘటనలన్నీ తన కలం ద్వారా ఎలుగెత్తి చాటుతుంది. మరొక కవితలో

**పైన యుద్ధ విమానాలు రేగుతుంటే / కింద భూమి మీద/ జీవితమెట్లుటదో/ నాకు అర్థంగాదు/ తుపాకీ మోతల మధ్య/ గుక్కపట్టి ఏడ్చే/ పసిబిడ్డల నిద్రబుచ్చడానికి/ తల్లి ఎట్లాంటి జోలపాటలు పాడ్తుందో/ నాకు అర్థం కాదు** పైనున్న ఆకాశం నుండి వచ్చే మిస్సైల్స్ నుంచి వచ్చే బాంబుల దాడుల వల్ల అక్కడున్న ప్రజల ఆక్రందనలను వారి జీవిత భయభ్రాంతులను ఎత్తిచూపుతూ తన ఆవేశాన్ని , ఉద్వే గాన్ని, దుఃఖాన్ని వ్యక్తం చేశారు కవయిత్రి. ఎక్కడో మారుమూల గ్రామం, పశ్చి మ బెంగాల్ లో నివసిస్తూ లోకంలో జరుగుతున్న అమానుషత్వాన్ని తన




కలం ద్వారా ప్రతిఘటిస్తూ అక్షర సైనికురాలి వలె ముందుకు సాగుతున్నారు. తన కలం ఎప్పుడు పీడిత వర్గం వైపే, ఇజ్రాయిల్ సైనికుల తూటాలకు బలైన పాలస్తీన పౌరుల గురించి, మతాల పేరిట జరుగుతున్న మరణ హోమం లో ప్రాణాలు కోల్పోయిన వారు, మైనార్టీలు దళితులు, ఆదివాసీలు, గని కార్మికులు, హమాలీలు, రైతులు మురికి కాలువలను సాపు చేసే వేలాది కూలీలు, మహిళలు, పాలస్తీనా, గాజా, కాశ్మీర్ ఒకటేమిటి ఎక్కడ ఏ అన్యాయం జరిగినా అది ఆమె కవితలో గొంతు విప్పుతుంది.

**ఓ వర్షాకాల్/ బీభత్స రాత్రి / ఓ పెళ్ళికొడుకు**
**మా దుప్పట్లోకి నాగుల దూరి/ "మీరే మా ఆట బొమ్మలు" అంటూ/ గుసగుసలు పోయాడు / మా వక్షోజాల్ని వొత్తడం మొదలెట్టాడు/ ఆ రోజే మా ఎదుగుదల మొదలైంది/ మేం ఆడడం మానేసాం గానీ/**
**ఆటలో బొమ్మలమయ్యాం.**

అన్యాయాల్ని అక్రమాల్ని తను ప్రశ్నిస్తున్నప్పుడు మనకు మాటలు పెగలవు, మన మెదడులో ఎన్నో ప్రశ్నలు మొలకెత్తుతాయి. తన కవితల్ని చదవడం మొదలుపెడితే ఆపలేము ఉద్వేగం, ఆవేశం అగాధంలా దుఃఖాన్ని ఊపిరాడనీయదు. ప్రతి కవిత ద్వారా ఏదో ఒక అంశాన్ని గూర్చి తెలియజేస్తూ చక్కటి సందేశాన్ని సమాజానికి అందిస్తున్నారు ఈ కవయిత్రి. ఈ కవిత సంపుటిలో విభిన్న కోణాలకు సంబంధించిన వస్తువులు కనబడతాయి. ఎంతో లోతుగా ఉండే మానవీయ కోణాలు, అణగారిన వర్గాల అక్రందనలు కళ్ళను చెమ్మగిల్లెలా చేస్తాయి.

శత్రువు మీద యుద్ధం అనేది శత్రువుల స్థితిగతులను బట్టి అనేక స్థాయిల్లో, అనేక రూపాల్లో కొనసాగుతుంది. శత్రువులను భౌతికంగానే చంపనక్కర్లేదు, శత్రువులను భిన్న రూపాలుగా క్రమ పద్ధతిలో డిసిప్లిన్ గా చంపొచ్చు. ముందుగా వాళ్ళ ఉనికిని దెబ్బ తీయొచ్చు . మనుషుల మధ్య విద్వేషాలు సృష్టించవచ్చు . కవిత్వం అనేది పాలకుల నెదిరించే శక్తివంతమైన సాధన అని ఒక రచయిత్రిగా నేను ప్రగాఢంగా విశ్వసిస్తాను. కవిత్వం ఒక నిరంతర కాంతి అది మన చరిత్రను వర్తమానాన్ని రాజ్యం మరుగున పడేయకుండా వెళుతున్న ఫోకస్ చేస్తుంది. మౌనాన్ని వెక్కిరించడానికి, బద్దలు కొట్టడానికి నేను రాస్తాను అంటూ తన గురించి తాను పుస్తకంలో రాసుకుంది ఈ కవయిత్రి.

**అద్దె గర్భానికి వీర్యాన్నిచ్చి./ మాయమైనాక/ తల్లి గర్భం నుంచి విడివడిన పిల్ల/ లోకం వైపు తీర్చడంగా చూస్తూ / విప్పారిన కళ్ళతో/ తల్లిని అడిగింది/ "అమ్మ మా నాయనెవరు/ అతనెట్లా ఉంటాడు" అని** నేడు ప్రపంచంలో అనేక అద్దెగర్భ సెంటర్లు పెరుగుతున్నాయి, పుట్టిన పిల్లలకు తండ్రి ఎవరో తెలియని అయోమయస్థితి ఏర్పడుతుంది. పెరిగిన టెక్నాలజీ పేరుతో తల్లి తండ్రి అనే పవిత్ర బంధాలకు విలువ లేకుండా పోతుంది. కాసుల కక్కుర్తిలో పడి హాస్పిటల్లో విలువైన బంధాలను తుంచేస్తున్నారు. రేపటి తరాలకు రక్తసంబంధం మాధుర్యాన్ని లేకుండా చేస్తున్నారు. అద్దె గర్భం పేరిట ఎంతో మంది పేదల స్త్రీల కడుపు కోతలు మిగులుస్తున్నారు. వారు ఏం పాపం చేశారు, పేదరికంలో పుట్టడమేనా? జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే హృదయం ద్రవించిపోతుంది.

**మహిళలు ఇప్పుడు గొంతేత్తాలి / అగ్రహజ్వాలలై మండలి. / సంకెళ్లుగా తెగిపడాలి / మహిళల్లారా / మీరు మహొగ్రవాలలై విరుచుకుపడాలి. / విధ్వంసకర శకటం కింద / హద్దుల్ని సరిహద్దుల్ని / తునా తునకలు చేయాలి / సమాన ధర్మం / నవీన లోకం / సంస్థాపించే / అడుగులు ఇక్కడే మొదలవ్వాలి.**

నేడు మహిళలు గొంతు విప్పాల్సిన సమయం ఇది. అనేక ప్రతిఘటనలను ఎదిరించడానికి మౌనంగా ఉండకూడదు. స్త్రీ అంటే వంటింటి కుందేలు అనే నానుడి సంకెళ్ళను తెంచుకొని నవీన లోకంలోకి అడుగులు వేయగలగాలి. లింగ భేదాలను పక్కన పెట్టి అన్యాయం ఎద్రించే గొంతుకవ్వాలి. మనసులో ఎక్కడో పేరుకుపోయిన భయాన్ని తునా తునకలు చేసి, మహిళా శక్తిని ఔన్నత్యాన్ని ఎలుగెత్తి ప్రకటించాలి

**"బాబూతొందరగా కుట్లేయండి/ నా కొడుక్కు/ ఆఖరి స్నానం చేయించాలి"**

"ఢిల్లీలో ఒక హాస్పిటల్" కవిత చదువుతున్నప్పుడు హృదయం దుఃఖంతో నిండిపోతుంది. చాలా సున్నితమైన అంశాలను కూడా తన కవితలలో పొందుపరుస్తుంది. తాను రాసేది ఇంగ్లీషులో అయినా అవి ఎన్నో భాషల్లోకి తర్జుమా అవుతుంటాయి. తన కవితలలో ఎక్కడా మూస దూరని కనబడదు. చందస్సు కోసమో అలంకారాల కోసమో వెతకదు, అతి సామాన్యుడికి కూడా అర్థమయ్యే భాషలో అందంగా రాస్తుంది. తాను రాసిన కవితలు భావితరాలకు కచ్చితంగా దిక్సూచి అవుతుంది. దినదినాభివృద్ధి చెందుతూ ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని సాహితి కీర్తి కెరటాన్ని అందుకోవాలని ఆశిస్తూ%ా% మోమిత ఆలంకు సాహితి అభినందనలు తెలియజేస్తున్నాను.

ఈ పుస్తకాన్ని ప్రచురణకర్తగా మాతృక సంస్థ నిర్వహించింది. 'The musings of dark మౌనిత ఆలం రాసిన ఈ పుస్తకాన్ని "రాయగూడని పద్యం"గా తెలుగులోకి అనువదించారు. ఈ పుస్తక అనువాదకులు ఉదయమిత్ర గారు. చాలా చక్కటి అనువాదం చేశారు మూలభావాలు ఎక్కడ వెలిసిపోకుండా భావాలన్నీ అందంగా చక్కగా అనువాదం చేశారు.

పుస్తకంలో 138 పేజీలు, 137 కవితలు ఉంటాయి. వెల: 125. ఈ పుస్తకం కావలసినవారు సంప్రదించాల్సిన నెంబర్ 9440568912.

**సమీక్షకులు: గాజోజి శ్రీనివాస్.**
**9948483560.**

# సామాజిక స్థితిగతులకు దర్పణం "అప్పగింతలు"




సమాజంలో నిత్యం జరుగుతున్న వాస్తవ ఘటనలనే ఇతివృత్తాలుగా చేసుకుని అద్భుతమైన కథా సంపుటిని తీసుకువచ్చారు ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్. మూడు దశాబ్దాలుగా వివిధ సాహితీ ప్రక్రియల్లో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. కవిత్వం, కథలు, నానీలు, సాహితీ వ్యాసాలు, విమర్శలు ఇలా అన్ని ప్రక్రియల్లో రచనలు చేసి ఎన్నో పురస్కారాలు, అవార్డులు అందుకున్నారు. ఇప్పటికే 40 పుస్తకాలకు పైగా తీసుకువచ్చారు. తాజాగా వివిధ పత్రికల్లో ప్రచురితమైన, అవార్డులు సాధించిన చిన్న, పెద్ద 29 కథలన్నింటి సమాహారంగా లిఅప్పగింతలులి పేరిట కథా సంకలనాన్ని వెలువరించారు. అన్ని కథలు చక్కటి శైలితో, భావ వ్యక్తీకరణతో పాఠకులను ఆకట్టుకునే రీతిలో ఉన్నాయి. పోస్టు కార్డు కథల దగ్గర నుంచి మినీ కథలకూ ఇందులో స్థానం కల్పించారు. సంకలనానికి శీర్షికగా తీసుకున్న అప్పగింతలు కథ హైలైట్ గా నిలిచింది.

"డబ్బుతో ఏదీ రాదండి మనుషుల కలయికల్లో వస్తుంది ఆనందం. ఏ అదృష్టం చేసుకుందో ఏమో మీ భారతదేశం మీ గడ్డలోని సంస్కృతి సంప్రదాయాల్లో నుంచే వస్తుంది ఎక్కడలేని గౌరవం" అంటూ విదేశీయులు భారతదేశ ఔన్నత్యాన్ని కీర్తించిన తీరును రచయిత "అప్పగింతలు" కథలో ప్రస్తావిస్తూ దేశాభిమానాన్ని చాటుకున్నారు. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలకు విదేశీయులు ఆకర్షితులై కట్టుబొట్టు వస్త్రధారణలతో మైమరిపింప చేస్తూ వారు తెలుగు నేలపై ఆనందంగా గడిపిన తీరును కథలో కళ్ళకు కట్టినట్లు చూపించారు. విదేశాల నుంచి హిందూ వివాహం చూసేందుకు వచ్చిన ఓ కుటుంబం ఇక్కడ ఆచార వ్యవహారాలపై ముగ్ధులై మన దేశ సంస్కృతి గురించి ఆన్లైన్లో క్లాసులు నిర్వహించమనే అప్పగింత అపూర్వమంటారు రచయిత.

సమాజంలో మార్పు కోసం పరితపించే ఓ రచయిత్రి పుస్తకావిష్కరణ సభే సంతాప సభగా మారటం, ఆమె రచనలను వారసత్వ సంపదగా కాపాడాల్సిన పుత్ర రత్నాలు వాటిని కిలోల లెక్క కాటాకు వేయడమనే ఇతివృత్తంగా సాగే "జీవితం" కథ ఆసాంతం ఆలోచనలను రేకెత్తిస్తుంది. సమాజంలో కవులు, రచయితల ప్రస్తుత స్థితికి అద్దం పడుతోంది. కథ విషయానికి వస్తే రచయిత్రి సుజాత దేవి సిల్వర్ జూబ్లీ సాహిత్య ప్రస్థాన సభ కు వస్తు ఆమె ప్రమాదంలో మృతి చెందగా ఆ సభ కాస్తా సంతాప సభగా మారిన తీరు కంటతడి పెట్టిస్తుంది.

పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కార్పొరేట్ హాస్పిటల్స్ విష సంస్కృతిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు రచయిత "భూలోక నరకం " కథలో. గుండె ఆపరేషన్ కోసం ఆసుపత్రికి వచ్చిన రోగికి వైద్యం పేరుతో అతడి బంధువుల నుంచి లక్షలు గుంజుకున్న వైనాన్ని వ్యంగ్యంతో కూడిన హాస్యంతో మలిచారు. యమధర్మరాజు, యమ కింకరులు పాత్రధారులతో సందేశాత్మకంగా సాగే ఈ కథ సమాజంలో ప్రైవేటు వైద్య దోపిడీని ఎండగట్టేదిగా ఉంది.

తన తండ్రి అంతిమ సంస్కారాలు చేయకపోవడానికి కారకుడు తానా? ఏమీ చేయలేని చేతకాని వాళ్ళని చేసిన కోవిడ్ మహమ్మారిదా? ...తప్పు ఎవరి ది అని ప్రశ్నిస్తాడు రచయిత తన "తప్పు ఎవరిది " కథలో. ప్రపంచాన్ని గడగడలాడించిన కోవిడ్ సమయంలో మృతి చెందిన కన్న తండ్రి అంత్యక్రియలు సైతం చేయలేక అనాథ శవంలా కాటికి పంపిన కన్నీటి గాథను కరుణరసాత్మకంగా ఆవిష్కరించారు. కుటుంబాన్ని మోసే బరువు తండ్రికి మాత్రమే తెలుసంటారు రచయిత "తండ్రి కష్టాలు " కథలో. దేవుడి దర్శనానికి టికెట్లు కొనుగోలు చేయని తండ్రిని వారి పిల్లలు పిసినారిగా భావిస్తే వారం రోజులపాటు కుటుంబ అవసరాలకు దాచి న డబ్బుతో టికెట్లు కొనుగోలు చేసి వారి మోములో సంతోషాన్ని నింపాడు. వారం పాటు తన అవసరాల ఖర్చును పొదుపు చేయడంలో పడిన కష్టాలను ప్రతిబింబించేలా సగటు మనిషి మధ్యతరగతి మనస్తత్వాన్ని హృద్యంగా వివరించారు ప్రకాష్ ఈ కథలో. విధి విచిత్రం, దొంగ, లాక్ డౌన్ జాక్ పాట్ ఇలా ప్రతి కథా దేనికదే అనే రీతిలో ఉంది. ముఖచిత్రం కూడా ఆకట్టుకుంది. అక్కడక్కడ అక్షర దోషాలు ఉన్నాయి. పుస్తక ప్రియులతో చదివించేందుకు ప్రకాష్ తన అప్పగింతలు పుస్తకాన్ని సిద్ధం చేశారు. మరింకెందుకు ఆలస్యం స్వీకరించేందుకు సిద్ధం అవుదామా...

పేరు : అప్పగింతలు రచయిత : చలపాక ప్రకాష్ వెల : రూ. 125 ప్రతులకు : 9247475975 విశాలాంధ్ర అన్ని బుక్ హౌస్ బ్రాంచీల్లో దొరుకుతుంది

**పాణిగ్రాహి రాజశేఖర్, సీనియర్ జర్నలిస్ట్, 9951185876**

## జీవన ధర్మం



కష్టం సుఖం
గెలుపు ఓటమి
వెలుగు చీకటి
సంతోషం దుఃఖం
మండే వేసవి చల్లని నీడ
ఇదే జీవితం
సూక్ష్మంగా జీవిత
స్వరూపస్వభావం
గెలిచాననో
ఓడాననో
తలపోయకు
ఏదైనా
ఇదే జీవిత ధర్మం
ముందుకే
నీ ప్రయాణం
జీవితం ప్రతి నిమిషం
ఒక అద్దం
ప్రతిఫలిస్తుంది
నీ ప్రతిబింబం
సూక్ష్మంగా ఇదే జీవిత
స్వరూపస్వభావం
ధనం ఐశ్వర్యం
ఆధునిక గృహం
విలాసాలు
సుఖభోగాలు
అక్కరకు రావు
శ్వాస అనే దారంతో
అల్లుకున్నాయి
ప్రేమ పుష్పాలు
ఇవే జీవన రహస్యాలు
సూక్ష్మంగా ఇదే జీవిత
స్వరూపస్వభావం

**అరుణ డేనియల్**
**9000606889**

# బిజినెస్

## ఏథర్ నుంచి ఫ్యామిలీ స్కూటర్

బెంగళూరుకు చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఏథర్ రిజ్టా పేరుతో సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ను లాంచ్ చేసింది. ఇది ఒక ఫ్యామిలీ స్కూటర్ అని చెప్పవచ్చు. మునుపటి ఏథర్ 450 మోడల్స్‌లా కాకుండా లుక్ పరంగా ఈ ఎలక్ట్రిక్ స్కూటర్లో పలు మార్పులు చేశారు. వైడ్ లెగ్‌స్పేస్, పెద్ద సీటుతో దీన్ని తీసుకొచ్చారు. ఇది రిజ్టా ఎస్, రిజ్టా జడ్ అనే రెండు వేరియంట్లలో లభిస్తుంది. రిజ్టా ఎస్లో 2.9 కిలోవాట్ బ్యాటరీ, రిజ్టా జడ్‌లో 3.7 కిలోవాట్ సామర్థ్యం గల బ్యాటరీ ఉన్నాయి. ఏథర్ రిజ్టా ఎస్ 3 కలర్ ఆప్షన్లలో, రిజ్టా జడ్ 7 రంగుల్లో లభిస్తుంది. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్లలో స్మార్ట్ ఎకో, జిప్ మోడల్‌లు కూడా ఉన్నాయి. ట్రాక్షన్ కంట్రోల్, ఎమర్జెన్సీ స్టాప్ సిగ్నల్, థెఫ్ట్ డిటెక్ట్, మ్యాజిక్ ట్విస్ట్, ఆటో హోల్డ్, రివర్స్ మోడ్ లాంటి బెస్ట్ ఫీచర్లు వీటిలో ఉన్నాయి.ఏథర్ రిజ్టా బేస్ వేరియంట్‌లో 7 అంగుళాల ఎల్‌సీడీ డిస్‌ప్లే అమర్చారు. మిగిలిన రెండు వేరియంట్లలో 7 అంగుళాల టీఎఫ్‌టీ డిస్‌ప్లేను పొందుపరిచారు. ఈ స్కూటర్లలో 56 లీటర్ల స్టోరేజ్ స్పేస్ ఉంటుంది. ఏథర్ కంపెనీ ఈ స్కూటర్లతో పాటు ఏథర్ హాలో, హాలో బిట్ పేరిట రెండు స్మార్ట్ హెల్మెట్లను కూడా తీసుకొచ్చింది. హాలో హెల్మెట్ ధర రూ.14,999బీ హాలో బిట్ ధర రూ.4,999గా కంపెనీ నిర్ణయించింది.



మార్కెట్లో రిజ్టా ఎస్ ధర రూ.1.10 లక్షలుగా (ఎక్స్-షోరూం) కంపెనీ నిర్ణయించింది. దీనిపై సింగిల్ ఛార్జింగ్‌తో 123 కిలోమీటర్ల రేంజ్ వరకు ప్రయాణించవచ్చని కంపెనీ క్లెయిమ్ చేస్తోంది.
రిజ్టా జడ్ మోడల్ ధరను రూ.1.25 లక్షలుగా ఏథర్ కంపెనీ నిర్ణయించింది. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ కూడా 123 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. ఇందులోని టాప్ వేరియంట్ ధర రూ.1.45 లక్షల వరకు ఉంటుంది. దీనిపై గరిష్ఠంగా 160 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. ఈ మూడు ఏథర్ ఈవీ స్కూటర్ల టాప్ స్పీడ్ గంటకు 80 కిలోమీటర్లు.

## నేటితో ముగియనున్న హునర్ మహోత్సవ్ మేళా..



సికింద్రాబాద్ జింఖానా మైదానంలో గత నెల 28 న ప్రారంభమైన హునర్ మహోత్సవ మేళా సోమవారంతో ముగియనుంది. ఈ మేళాకు నగర ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని నిర్వాహకులు దీపక్ శుక్ల, రిషి కుమార్ లు తెలిపారు. ఆదివారం జింఖానా మైదానం లోని హునర్ మహోత్సవ మేళా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇదే మైదానంలో గతంలో నిర్వహించిన మేళాకు దాదాపు మంచి స్పందన వచ్చిందని ,మంచి వ్యాపారం జరిగినట్లు వారు వివరించారు. గతసారి కంటే ఎక్కువగా వ్యాపారం జరిగిందని, రంజాన్, ఉగాది పర్వదినాలను పురస్కరించుకొని వినియోగదారుల నుంచి మంచి స్పందన వచ్చిందని వారు తెలిపారు. ఇంటిల్లిపాదికి అవసరమైన దుస్తులు, గృహపకర వస్తువులు, ఫుడ్ స్టాల్స్ ఒకే వేదికలో ఉండడంతో విజయవంతమైందన్నారు.

## ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్ల సవరణ




భారతదేశంలో నమ్మకమైన రాబడి కోసం ప్రజలు ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఆశ్రయిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో ప్రజా ఆదరణ పొందడానికి చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ప్రత్యేక వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. ముఖ్యంగా కొత్త ఆర్థిక సంవత్సరంలో అన్ని బ్యాంకులుల ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను సవరిస్తున్నాయి. తాజాగా ప్రముఖబ్యాంక్ ఆఫ్ ఇండియా ఎఫ్‌డీ రేట్లను సవరించింది. బీఓఐ రూ.2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్ల కోసం తన ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను అప్‌డేట్ చేసింది సవరించిన తర్వాత బ్యాంక్ ఇప్పుడు 7 రోజుల నుంచి 10 సంవత్సరాల వరకు డిపాజిట్ పీరియడ్‌లకు 3 శాతం నుండి 7.25 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. ఈ రేట్లు 1 ఏప్రిల్ 2024 నుంచి అమల్లోకి వచ్చాయి. సీనియర్ సిటిజన్‌లు 6 నెలలు-అంతకంటే ఎక్కువ కాల వ్యవధిలో 50 బేసిస్ పాయింట్లను (బీపీఎస్) అందుకుంటారు. సూపర్ సీనియర్ సిటిజన్‌లకు అదనంగా 65 బీపీఎస్ మంజూరు చేశారు. బ్యాంకు ఆఫ్ ఇండియా ఎఫ్‌డీలపై సవరించిన వడ్డీ రేట్లకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలుసుకుందాం. రూ.2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్‌లపై 3 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ కాల వ్యవధి ఉన్నవారికి సీనియర్ సిటిజన్‌లు 25 బీపీఎస్ అదనపు ప్రీమియం పొందుతారు. అదేవిధంగా సూపర్ సీనియర్ సిటిజన్లకు 25 బీపీఎస్ అదనపు ప్రీమియం అందిస్తుంది. తాజాగా బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరించిన వడ్డీ రేట్ల ప్రకారం 7 రోజుల నుంచి 45 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే డిపాజిట్ల కోసం బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ) 3 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. 46 రోజుల నుంచి 179 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే డిపాజిట్లకు బీఓఐ 4.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. 180 రోజుల నుంచి 269 రోజుల వ్యవధి ఉన్న డిపాజిట్లపై బీఓఐ 5.50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. అయితే 270 రోజుల నుంచి 1 సంవత్సరం కంటే తక్కువ వ్యవధి ఉన్న డిపాజిట్లకు బ్యాంక్ 5.75 శాతం వడ్డీని అందిస్తుంది. 1 సంవత్సరం నుంచి 2 సంవత్సరాలలోపు మెచ్యూర్ అయ్యే డిపాజిట్లకు 6.80 శాతం వడ్డీ రేటు లభిస్తుంది. 2 సంవత్సరాలలో మెచ్యూర్ అయిన వాటికి గరిష్ట రాబడి 7.25 శాతం ఉంటుంది. బీఓఐ రెండేళ్లలోపు, మూడేళ్లలోపు మెచ్యూరిటీ ఉన్న టర్మ్ డిపాజిట్లపై 6.75 శాతం వడ్డీని చెల్లిస్తుంది. అయితే మూడేళ్ల నుంచి ఐదేళ్లలోపు మెచ్యూర్ అయ్యే డిపాజిట్లకు 6.50 శాతం వడ్డీ రేటు లభిస్తుంది. ఐదు నుంచి పదేళ్లలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై వడ్డీ రేటు ఆరు శాతం. వడ్డీ రేట్లు అందిస్తుంది.

**ఎస్‌బీఐ ఎఫ్‌డీలపై వడ్డీ రేటు ఇలా** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అందించే తాజా ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) రేట్లు సాధారణ కస్టమర్లకు ఏడు రోజుల నుంచి పది సంవత్సరాలలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్‌లకు 3.5 శాతం నుంచి 7 శాతం మధ్య వడ్డీ రేట్లను అందిస్తుంది. సీనియర్ సిటిజన్‌లకు 4 శాతం నుంచి 7.5 శాతం మధ్య ఉంటాయి. ఈ సవరించిన రేట్లు డిసెంబర్ 27, 2023 నుండి అమల్లోకి వచ్చాయి.

**హెచ్‌డీఎఫ్‌సీ వడ్డీ రేట్లు** హెచ్‌డీఎఫ్‌సీ ఏడు రోజుల నుంచి 10 సంవత్సరాలలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై సాధారణ కస్టమర్లకు 3 శాతం నుంచి 7.25 శాతం మధ్య వడ్డీ రేట్లను అందిస్తుంది. సీనియర్ సిటిజన్లు ఈ డిపాజిట్లపై 3.5 శాతం నుంచి 7.75 శాతం వరకు వడ్డీ రేట్లు అందుకుంటారు. ఈ రేట్లు ఫిబ్రవరి 9, 2024 నుండి అమల్లోకి వచ్చాయి.

**ఐసీఐసీఐ బ్యాంక్ వడ్డీ రేట్లు** ఐసీఐసీఐ బ్యాంక్ సాధారణ కస్టమర్లకు ఏడు రోజుల నుంచి పదేళ్లలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3 శాతం నుంచి 7.2 శాతం మధ్య వడ్డీ రేట్లను అందిస్తోంది. సీనియర్ సిటిజన్లు ఈ డిపాజిట్లపై 3.5 శాతం నుంచి 7.75 శాతం వరకు వడ్డీ రేట్లు అందుకుంటారు. ఈ రేట్లు ఫిబ్రవరి 17 2024 నుంచి అమల్లోకి వచ్చాయి.

## స్మార్ట్ హెల్మెట్‌ను లాంచ్ చేసిన ఏథర్ ఎనర్జీ..



ప్రముఖ ఎలక్ట్రిక్ టూ వీలర్ తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ( .. తన ఫ్యామిలీ స్కూటర్ ఏథర్ రిజ్టా స్కూటర్‌తో పాటు, తన హాలో స్మార్ట్ హెల్మెట్‌ను కూడా లాంచ్ చేసింది. అధునాత ఫీచర్లతో రైడర్ ఫ్రెండ్లీగా దీన్ని పరిచయం చేసింది. ఇప్పటివరకూ హెల్మెట్‌కు కెమెరాను అమర్చుకుంటామనే విషయం తెలిసిందే.. ఇప్పుడు టెక్నికల్ ఫీచర్లతో కూడా హెల్మెట్ అందుబాటులో వచ్చింది. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా.. ఆధునిక కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా ఆటో మొబైల్ కంపెనీలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూనే ఉన్నాయి. వాహనాల్లో అధునాతన ఫీచర్లను తీసుకువస్తున్నాయి. ఇప్పుడు హెల్మెట్‌లో కూడా టెక్ ఫీచర్లను వినియోగిచుకోవచ్చు. ఈ మేరకు ఏథర్ ఎనర్జీ హెలో స్మార్ట్ హెల్మెట్ ను లాంచ్ చేసింది.
హాలో స్మార్ట్ హెల్మెట్‌లో మ్యూజిక్ మరియు కాల్ రిసెప్షన్ కోసం ఇంటిగ్రేటెడ్ స్పీకర్లను ఏథర్ ఎనర్జీ ప్రవేశపెట్టింది. ఇది నాయిస్ క్యాన్సిలేషన్ మరియు బ్లూటూత్‌కు సపోర్ట్‌గా ఉంటుంది. దీని బ్యాటరీ లైఫ్ ఒక వారం వరకు ఉంటుంది. హాలో స్మార్ట్ హెల్మెట్ ధర రూ. 14,999. పరిచయ ఆఫర్ కింద ప్రస్తుతం రూ. 12,999 ధరలో అందుబాటులో ఉంది. ఇక ఏథర్ రిజ్టా తన ఏథర్ స్టేక్ 6 సాఫ్ట్‌వేర్‌కు అనేక అప్‌గ్రేడ్‌లను తీసుకువచ్చింది. రైడర్ అనుభవాలను మెరుగుపరిచేలా ఇది ప్రయోజకరంగా ఉంటుంది. కొత్త ఏథర్ మొబైల్ యాప్‌లో మెరుగైన డ్యాష్‌బోర్డ్ డిస్‌ప్లే, మెరుగైన జిపిఎస్ యాక్టివిటీస్, స్టెబిలిటీతో రైడర్లకు అనుకూలంగా ఉంటుంది. ఏథర్ రిజ్టా ఎలక్ట్రిక్ స్కూటర్ లాంచ్‌తో పాటు, ' ' రైడ్ స్టటస్టిక్స్' ను ఆకర్షణీయమైన ' రైడ్ స్టోర్స్ 'గా కూడా మార్చింది. ఈ ఫీచర్ ద్వారా కస్టమర్‌లకు ఇంటరాక్టివ్ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. మీ రైడ్ హైలైట్‌లను కూడా ప్రదర్శిస్తుంది. అంతేకాకుండా, ఏథర్ రిడ్న్ డ్యాష్‌బోర్డ్‌లో వట్సాప్ ఇంటిగ్రేషన్ వంటి వినూత్న ఫీచర్లను కూడా అందిస్తోంది . కస్టమర్లను రైడింగ్‌లో ఉన్నప్పుడు ఫోన్ చూసుకోవాల్సిన అవసరం లేకుండా మీ స్మార్ట్ ఫోన్ కనెక్టివిటీ ద్వారా.. ఏథర్ స్టేక్ ద్వారా వాట్సాప్ మెసేజ్‌లు, కాల్స్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు. అంతే కాకుండా లైవ్ లొకేషన్ షేరింగ్ సౌలభ్యం మరియు భద్రతను కూడా మరింత మెరుగుపరుస్తుంది.
ఇక కస్టమర్లకు కార్ సెలెక్షన్ మరింత సులభం వీటితో పాటు ' పింగ్ మైస్కూటర్ %తీ%' ఫీచర్ ద్వారా, రద్దీగా ఉండే పార్కింగ్ ప్రాంతాల్లో కూడా మీ స్కూటర్ లొకేషన్ ఐడెంటిఫికేషన్‌ను సులభతరం చేస్తుంది. ఇందుకోసం దాదాపు 40 వాయిస్ ప్రాంప్ట్‌లను అందిస్తోంది. ఈ ఫీచర్ల ద్వారా రైడర్లు చాలా స్మార్ట్‌గా రైడింగ్ అనుభవాన్ని ఆస్వాదించవచ్చు. కాగా ఏథర్ రిజ్టా ఫ్యామిలీ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను సంస్థ రూ. 1.10 లక్షల ప్రారంభ ధరతో విడుదల చేసింది.(ఎక్స్-షోరూమ్, బెంగళూరు). ఆసక్తి గల కస్టమర్లు రూ. 999 చెల్లించి ఈ ఫ్యామిలీ స్కూటర్‌ను బుక్ చేసుకోవచ్చు. స్కూటర్ డెలివరీలు జులైలో ప్రారంభమవుతాయి. వేరియంట్లను బట్టి ధరలు మారుతుంటాయి.

## ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్‌తో గీతమ్స్ భాగస్వాములు




ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ గ్రాడ్యుయేట్‌లను ఉన్నత విద్యకు సులభతరం చేయడానికి, ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో ఉన్నసిబిఎస్ఈ-అనుబంధ పాఠశాల అయిన ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్‌తో గీతమ్స్ (డీమ్డ్ టు బి యూనివర్శిటీ) భాగస్వామ్యం కుదుర్చుకుంది. వివిధ విభాగాలలో గీతమ్స్‌లో అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను కొనసాగించడానికి స్కాలర్‌షిప్‌లకు అర్హత సాధించడం ద్వారా పాఠశాలలోని అర్హులైన గ్రాడ్యుయేట్‌లకు ఈ భాగస్వామ్యం గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుంది మరియు డైనమిక్ ప్రపంచంలో విజయం సాధించడానికి వారిని సన్నద్ధం చేస్తుంది.
ఈ భాగస్వామ్య వివరాలను గీతమ్స్ (డీమ్డ్ టు బి యూనివర్శిటీ) వైస్ ఛాన్సలర్ద యానాద సిద్ధవట్టం వివరిస్తూ, "ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్‌తో ఈ భాగస్వామ్యం వారి అకడమిక్ మరియు ప్రొఫెషనల్ ఫ్యూచర్స్‌లో వ్యూహాత్మక పెట్టుబడి. చిన్న వయస్సు నుండే క్రిటికల్ థింకింగ్ స్కిల్స్‌తో యువకులను పెంపొందించడం ద్వారా, మేము గీతమ్స్ లో ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు ఆవిష్కరణలకు నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్న అసాధారణమైన విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాము."య ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ య పాఠ్యప్రణాళిక విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను నొక్కి చెబుతుంది, విద్యార్థులను అకడమిక్ ఎక్సలెన్స్ కోసం సిద్ధం చేస్తుంది. ఈ అవగాహనా ఒప్పందము గీతమ్స్ అను వర్తిత అభ్యాస విధానంతో బాగా సమలేఖ నం చేయబ డింది, ఇది వాస్తవ-ప్రపంచ అనువర్తనా లతో సిద్ధాంతాన్ని అనుసంధానిస్తుంది. అదనంగా, ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్‌లోని త్రిభాషా పద్ధతి, ఇంగ్లీష్ బోధనా మాధ్యమంగా, గీతమ్స్ ప్రపంచ దృక్పథాన్ని పూర్తి చేస్తుంది. రెండు సంస్థలలో అప్లైడ్ లెర్నింగ్‌పై భాగస్వామ్య ప్రాముఖ్యత గీతమ్స్ యూనివర్సిటీకి మారుతున్న ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ విద్యార్థులకు సున్నితమైన విద్యా ప్రయాణాన్ని సృష్టిస్తుంది. ఇది అభ్యాస శైలులలో గణనీయమైన సర్దుబాట్ల అవసరాన్ని తగ్గిస్తుంది, విద్యార్థులు వారి ప్రస్తుత జ్ఞాన స్థావరంపై దృష్టి పెట్టడానికి వీలు కల్పిస్తుందన్నారు.
ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ సిఈఓ రుద్ర శ్రీ మహాస్వి యేలేటి మాట్లాడుతూ, "రాజమండ్రిలోని ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ మరియు గీతమ్స్ మధ్య సహకారం మా విద్యార్థులకు అసాధారణమైన అభ్యాస అనుభవాలను పొందేలా చేస్తుంది. ఈ చొరవ వారికి ఆచరణాత్మకమైన అనుభవాన్ని అందిస్తుంది. , భవిష్యత్తులో నిరంతరం అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యంలోకి సజావుగా మిళితం అవుతుందన్నారు."
ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ నుండి ప్రిన్సిపాల్ శేష గిరిధర్ మరియు అకడమిక్ హెడ్ శ్రీమతి హర్షిణి, నిర్మల్ రామో, సిఎంఓ గీతమ్స్ (డిమ్డ్ టు బి యూనివర్శిటీ) నుండిఅలాగే రిజిస్ట్రార్ డి. గుణశేఖరన్, ప్రో విసి గౌతమరావు యెజ్జు మరియు గౌతమరావు యెజ్జు సమక్షంలో భాగస్వామ్యం సంతకం చేసారు

## స్పెక్స్‌బంకర్‌తో కలసి జీఐఎస్ విజన్ సెంటర్



హైదరాబాద్, : 178 సంవత్సరాల నుండి ఆప్టిక్స్ మరియు ఆప్టోఎలక్ట్రానిక్స్‌లో సైన్స్‌లో ప్రపంచ అగ్రగామిగా ఉన్న జీఐఎస్, స్పెక్స్‌బంకర్‌తో కలిసి, హైదరాబాద్‌లో తన మొదటి జీఐఎస్ విజన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో, హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ నడిబొడ్డున ఉన్న ఈ మైలురాయి వెంచర్, ఈ ప్రాంతంలోని వినియోగదారులకు అత్యాధునిక కంటి సంరక్షణ పరిష్కారాలను అందించడంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. హైదరాబాద్‌లోని కస్టమర్‌లు ఇప్పుడు వారి వ్యక్తిగత మరియు వృత్తిపరమైన అవసరాలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి కంటి సంరక్షణ పరిష్కారాలను పొందవచ్చు. అధునాతన సాంకేతికతకు ప్రసిద్ధి చెందిన జీఐఎస్ లెన్స్‌ల విస్తృత శ్రేణిని కలిగి ఉంటుంది. కేంద్రాన్ని సందర్శించే కస్టమర్‌లు అత్యాధునిక రోగనిర్ధారణ పరికరాలను ఉపయోగించి ధృవీకరించబడిన ఆప్టోమెట్రిస్టలచే నిర్వహించబడే సమగ్ర కంటి పరీక్షల నుండి ప్రయోజనం పొందవచ్చు.
లాంచ్ ఈవెంట్‌లో స్పెక్స్‌బంకర్ వ్యవస్థాపకుడు మోహిత్ అగర్వాల్ మాట్లాడుతూ, "దాదాపు 2 సంవత్సరాల క్రితం బెంగుళూరులో మేము విజయవంతంగా ప్రారంభించిన తరువాత హైదరాబాద్‌లో మొదటి జీఐఎస్ విజన్ సెంటర్‌ను పరిచయం చేయడం మాకు గౌరవంగా ఉంది, దీనికి అద్భుతమైన స్పందన వచ్చింది. . ఈ వ్యూహాత్మక విస్తరణ వృద్ధికి సంబంధించిన మా దృష్టితో సంపూర్ణంగా సమలేఖనం చేయబడింది మరియు హైదరాబాద్ యొక్క డైనమిక్ మార్కెట్‌లో అగ్రశ్రేణి ఉత్పత్తులు మరియు అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ పరిష్కారాల కోసం తిరస్కరించలేని డిమాండ్‌ను నొక్కి చెబుతుంది. మేము కళ్లజోళ్ల పరిశ్రమను పునర్నిర్వచించడం మరియు భారతదేశంలో విజువల్ కేర్ ప్రమాణాలను పెంచడం కొనసాగిస్తున్నందున, విజన్ సెంటర్ ప్రారంభించడం మా ప్రయాణంలో ఒక కీలక ఘట్టాన్ని సూచిస్తుంది. ఈ కొత్త కేంద్రం హైదరాబాద్‌లోనే అసమానమైన నాణ్యతను మరియు ఆవిష్కరణలను అందజేస్తూ, మా వివేకం గల కస్టమర్‌ల అంచనాలను అందుకోవడమే కాకుండా వాటిని అధిగమిస్తుందని మేము విశ్వసిస్తున్నామన్నారు.

## జెహ్నసీబ్ కోసం ఏకమైన సంగీత దిగ్గజాలు



కళాకారుల మధ్య ఈ ముఖ్యమైన సహకారం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రోతలను వినుల విందు చేస్తుందనటంలో సందేహం లేదు. ఈ క్రమంలోనే హసీ తో ఫాసీలోని ప్రియమైన బాలీవుడ్ రొమాంటిక్ పాట "జెహ్నసీబ్" కోసం ముగ్గురు ప్రతిభావంతులైన కళాకారులు శేఖర్ రావ్‌జియాని, కరణ్ కాంచన్ మరియు కశ్యప్, ఏకమయ్యారు. ఈ చలనచిత్రానికి 10 సంవత్సరాలు పూర్తయి న సందర్భంగా, శేఖర్ రావ్‌జియాని, కరణ్ కాంచన్ మరియు కశ్యప్ రూపొందించిన ఈ జెహ్నసీబ్ వెర్షన్ నాస్టాల్జియా సంగీత మాయాజాలాన్ని నిలుపుకుంటూ పూర్తిగా కొత్త సౌండ్‌స్కేప్‌ను పరిచయం చేసింది. ఇది ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటుంది, జ్ఞాపకాలను తిరిగి తెస్తుంది ఆ భావోద్వేగాన్ని మళ్లీ జీవిస్తుంది. భారతదేశంలోని ప్రముఖ సంగీత స్వరకర్త మరియు గాయకుడు శేఖర్ రావ్‌జియాని, ఈ పాటల ప్రదర్శనపై తన మనోభావాలను పంచుకున్నారు, "జెహ్నసీబ్ నా హృదయానికి చాలా దగ్గరైన పాట. ఈ పాట నిజానికి కొన్ని గొప్ప శక్తులు మరియు అందమైన సృజనాత్మక ప్రక్రియ ద్వారా రూపొందించబడింది. ఇది ఒక పాట. చాలా సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రోతలతో గాఢంగా కనెక్ట్ అయ్యాడు. జెహ్నసీబ్ కేవలం పాట మాత్రమే కాదు, ఇది నాకు వెచ్చదనం మరియు చాలా సంతోషకరమైన జ్ఞాపకాలతో నిండిన నాస్టాల్జిక్ ప్రయాణం. నేను ఇప్పటికీ వింటున్నప్పుడు మరియు అసలు పాటను ప్రదర్శిస్తున్నప్పుడు నాకు గూస్‌బంప్స్ వస్తుంది దాదాపు ఒక దశాబ్దం తర్వాత ఈ రోజు కూడా కూర్పు. నేను గతంలో కరణ్ మరియు కశ్యప్‌లతో కలిసి పనిచేశాను మరియు వారు నా సహకారులు అని చెప్పినప్పుడు, వారు ఈ కొత్త వెర్షన్ జెహ్నసీబ్‌కు సరిగ్గా సరిపోతారని నేను చాలా నమ్మకంగా ఉన్నాను. వారు సర్వోన్నతమైనది ప్రతిభావంతులు మరియు వారి వారి చేతిపనులలో మాస్టర్స్. ఈ అందమైన వెర్షన్ యొక్క కొత్త ప్రదర్శనలో చాలా ఆలోచన, ప్రేమ మరియు శ్రద్ధ కురిపించబడింది మరియు ఈ శాశ్వతమైన పాటలో కొత్త జీవితాన్ని పీల్చుకోవడం ద్వారా మా సామూహిక అభిరుచి మరియు అంకితభావం ప్రకాశిస్తుందని నేను నమ్ముతున్నాను అన్నారు.

## కూలింగ్ ఎక్స్‌పర్ట్ ప్రో ఏసీని ఆవిష్కరించిన హైసెన్స్




న్యూఢిల్లీ : భారతీయ గృహాల కోసం గృహ శీతలీకరణ పరిష్కారాలను పునర్నిర్వచించటానికి అధునాతన సాంకేతికతను తీసుకువస్తూ, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ మరియు గృహోపకరణాలలో గ్లోబల్ లీడర్ అయిన హైసెన్స్ , కూలింగ్ ఎక్స్‌పర్ట్ ప్రో ఏసీ ఆవిష్కరించటంతో తమ ఇండియా ఎయిర్ కండీషనర్ ప్రొడక్ట్ పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేసింది, కూలింగ్ ఎక్స్‌పర్ట్ ప్రో ఏసీ త్వరిత మరియు సమర్థవంతమైన శీతలీకరణను క్విక్ చిల్ టర్బో మోడ్ ద్వారా అందిస్తుంది, ఇందులో అధిక ఫ్యాన్ స్పీడ్ ఉంటుంది. 4-ఇన్-1 కన్వర్టిబుల్ మోడ్‌తో, వినియోగదారులు తమ అవసరాలకు అనుగుణంగా శీతలీకరణ సామర్థ్యాన్ని ఖచ్చితంగా మాడ్యులేట్ చేయవచ్చు. ఇంటెలిజెంట్ ఇన్వర్టర్ వేగవంతమైన శీతలీకరణ మరియు పెరిగిన శక్తి పొదుపు కోసం వేరియబుల్ టోనేజ్ టెక్నాలజీని ఉపయోగిస్తుంది.
అంతేకాకుండా , ఏసీ సుదీర్ఘకాల మన్నిక కోసం ఇండోర్ యూనిట్‌లో అదనపు మెరుగైన హెయిర్‌పిన్ కోటింగ్ మరియు బ్లూ ఫిన్స్‌తో యాంటీ-కొరోషన్ టెక్నాలజీని కలిగి ఉంది, సౌకర్యవంతమైన అనుకూలీకరణ కోసం ఇంటెలిజెంట్ మోడ్‌లు, సరైన విశ్రాంతి కోసం స్లీప్ మోడ్ మరియు స్టెబిలైజర్-రహిత కార్యకలాపాలకు భరోసా ఇచ్చే విస్తృత వోల్టేజ్ రేంజ్ వంటి అదనపు ఫీచర్స్ వున్నాయి . 1 టన్ 3 స్టార్‌కి ఆకర్షణీయమైన ధర రూ. 27,990/-, 1.5 టన్ 3 స్టార్‌కి రూ. 29,990/-, 1.5 టన్ 5 స్టార్‌కి రూ. 35,990/- మరియు 2 టన్ 3 స్టార్‌కి రూ. 39, 990/- ధర నిర్ణయించారు. కూలింగ్ ఎక్స్పర్ట్ ప్రో కేవలం కూలింగ్ డివైజ్ మాత్రమే కాదు , ఒక ఉన్నతమైన, భవిష్యత్తు అనుకూలమైన మరియు సంపూర్ణమైన శీతలీకరణ అనుభవం కోసం హైసెన్స్ యొక్క నిబద్ధతకు నిదర్శనం.
హైసెన్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ స్టీవెన్ లి మాట్లాడుతూ , "హైసెన్స్ వద్ద, భారతదేశం కోసం మా లక్ష్యం ఎప్పుడూ సాంకేతికత ద్వారా మా వినియోగదారు ల జీవితాలను సుసంపన్నం చేయడమే. కూలింగ్ ఎక్స్‌పర్ట్ ప్రో ఆవిష్కరించటం తో , మేము కేవలం శీతలీకరణ అందించడం వరకూ మాత్రమే కాకుండా మా కస్టమర్‌ల అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా లీనమయ్యే అనుభవాలను సైతం అందించే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు వేస్తున్నాము . ఈ ఉత్పత్తి ఆవిష్కరణ, స్థిరత్వం మరియు అన్నింటికంటే ముఖ్యంగా కస్టమర్ సంతృప్తి పట్ల మా దీర్ఘకాలిక నిబద్ధతను ప్రతిబింబిస్తుంది." అని అన్నారు.

## ఈవీ మార్కెట్‌లో మరో స్టార్టప్ ఎంట్రీ..



ప్రపంచవ్యాప్తంగా ఈవీ స్కూటర్లకు ఆదరణ పెరుగుతుంది. భారతదేశంలో కూడా ఈవీ బైక్స్‌తో పోలిస్తే ఈవీ స్కూటర్ల అమ్మకాలు రికార్డులను సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో టాప్ కంపెనీల నుంచి స్టార్టప్ కంపెనీల వరకూ సరికొత్త ఈవీ స్మార్ట్ స్కూటర్లను లాంచ్ చేస్తున్నాయి. తాజాగా నోయిడాకు చెందిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల తయారీ స్టార్టప్ ఏఎంఓ మొబిలిటీ జాంటీ ఐ ప్రో పేరుతో సరికొత్త హై-స్పీడ్ స్మార్ట్ టూ-వీలర్‌ను పరిచయం చేసింది. దీని ధర రూ.1.15 లక్షలుగా ఉంటుందని కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఈ కొత్త మోడల్ టైర్-%×%, టైర్-%××% నగరాల్లో ఎలక్ట్రిక్ మొబిలిటీ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను, అలాగే చివరి-మైల్ డెలివరీ సెక్టార్‌ను తీర్చడం లక్ష్యంగా పెట్టుకుంది. తెలుపు, నీలం, బూడిద రంగుల్లో లభిస్తుంది. ఈ నేపథ్యంలో జాంటీ ఐ ప్రో గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.జాంటీ ఐ ప్రో స్కూటర్ ఏఎంఓ మొబిలిటీ 200 కంటే ఎక్కువ డీలర్‌షిప్‌ల ద్వారా మార్కెట్‌లో అందుబాటులో ఉంది. వేగంగా విస్తరిస్తున్న భారతీయ ఈవీ మార్కెట్‌లో 50 శాతం వాటాను లక్ష్యంగా చేసుకుని ఈ స్వదేశీ మోడల్ లాంచ్ చేస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో జాంటీ ఐ ప్రోకు సంబంధించిన 30,000 యూనిట్లను ఉత్పత్తి చేయాలని కంపెనీ యోచిస్తోంది. ఈ స్కూటర్‌ను ఓసారి చార్జ్ చస్తే 120 కిమీ పరిధిని అందిస్తుంది. స్మార్ట్ బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌తో పాటు 2.52 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ద్వారా శక్తిని పొందుతుంది. ఈ స్కూటర్ వేగవంతమైన ఛార్జర్ ద్వారా దాదాపు 3.5 గంటల్లో పూర్తిగా ఛార్జింగ్ అవుతుది. అదనంగా వాహనం మూడు-స్పీడ్ మోడ్‌లను అందిస్తుంది. ఎకనామిక్, సిటీ రైడ్, పవర్ మోడ్ ఎంపికల్లో అందుబాటులో ఉంటుంది. ఈ స్కూటర్ గంటకు 60 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. భద్రత పరంగా జాంటీ ఐ ప్రో యాంటీ-ఫ్లేమ్ పాటింగ్ మెటీరియల్, టెంపరేచర్ అలర్ట్ బజర్‌తో కూడిన అధునాతన బ్యాటరీ సాంకేతికతనతో వస్తుంది. ముఖ్యంగా ఈ స్కూటర్ సీఏఎన్ 2.0బీ ప్రోటోకాల్‌తో పాటు ఒక అధునాతన కాంబినేషన్ బ్రేకింగ్ సిస్టమ్, రైడర్ భద్రత మరియు సౌకర్యాన్ని నిర్ధారించడానికి భద్రతా కమ్యూనికేషన్ సిస్టమ్‌లను కూడా కలిగి ఉంది. ఈ సరికొత్త స్కూటర్‌తో భారతదేశంలోని పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతా మార్కెట్‌ను కైవసం చేసుకుంటామని ఏఎంఓ మొబిలీ వ్యవస్థాపకుడు సుశాంత్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఏఎంఓ మొబిలిటీ స్థానికంగా తయారు చేసిన భాగాల వినియోగంతో పాటు సమగ్ర వారంటీ ప్రమాణాలకు కట్టుబడి ఉంటుందని వివరించారు. కొత్త ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్‌కు సంబంధించిన మార్గదర్శకాలకు దగ్గరగా ఉండే స్థానిక సహకారాన్ని కొనసాగించాలని యోచిస్తోంది.

## డీమ్యాట్ అకౌంట్స్ సరికొత్త రికార్డ్




దేశంలో డీమ్యాట్ ఖాతాలు 15 కోట్లు దాటి, కొత్త మైలురాయిని చేరుకున్నాయి. మార్కెట్‌లో నేరుగా పెట్టుబడులు పెట్టేందుకు మదుపరులు ఆసక్తి చూపుతుండడమే ఇందుకు కారణం.గత 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే ఏకంగా 3.70 కోట్ల కొత్త డీమ్యాట్ ఖాతాలు ఓపెన్ అయ్యాయి. ఈక్విటీ మార్కెట్ల నుంచి మంచి రాబడులు వస్తుండటంతో ప్రతి నెలా సగటున 30 లక్షలకు పైగా కొత్త డీమ్యాట్ ఖాతాలు ఓపెన్ అవ్వడం గమనార్హం. భారతీయ పెట్టుబడిదారులు 2021 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 1.4 కోట్ల కొత్త డీమ్యాట్ ఖాతాలు తెరిచారు. ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ దేశీయ మార్కెట్‌పై పెంచిన అంచనాలు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారత్ మార్కెట్‌పై చూపుతున్న ఆసక్తి, మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెరగడం - ఇలా పలు కారణాలతో డీమ్యాట్ ఖాతాలు విపరీతంగా పెరిగాయి. దీనితో 2024 ఆర్థిక సంవత్సరంలో వీటి సంఖ్య ఏకంగా 3.7 కోట్లకు చేరింది. అంతకుముందటి (2023) ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే వీటి సంఖ్య 32 శాతం అధికం కావడం గమనార్హం.2023 మార్చిలో మార్కెట్లు నష్టాల్లోకి పోయాయి. ఇదే సరైన అవకాశంగా భావించిన రిటైల్ పెట్టుబడిదారులు భారీగా సంఖ్యలో ఈక్విటీ షేర్లు కొనుగోలు చేశారు. దీనితో దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి పుంజుకోవడం ప్రారంభించాయి. వీటితో పాటు ఐపీఓలు కూడా పెరగడం ప్రారంభమైంది. ఇవన్నీ కొత్త డీమ్యాట్ ఖాతాలు పెరగడానికి తోడ్పడింది. గత ఆర్థిక సంవత్సరంలో ఐపీఓల ద్వారా 76 కంపెనీలు ఏకంగా రూ.61,921 కోట్లు సమీకరించాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు రికార్డు గరిష్ఠాలకు చేరాయి. గత ఆర్థిక సంవత్సరంలో నిఫ్టీ 50 ఏకంగా 29శాతం లాభపడింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఏకంగా 70 శాతం, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 అనేది 60 శాతం చొప్పున లాభపడ్డాయి.

## అత్యల్ప వడ్డీ రేటుకే హోమ్ లోన్స్!




మీరు మొదటిసారిగా హోమ్ లోన్ తీసుకోవాలని ఆలోచిస్తు న్నారా. అయితే మీరు ఈ విషయం తప్పక తెలుసుకోవాలి. ఎందుకంటే గృహ రుణం విషయంలో వడ్డీ రేటు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఏడాది క్రితంతో పోలిస్తే ప్రస్తుతం ఏఏ బ్యాంకుల్లో వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తప్పనిసరిగా పరిశీలించాలి. ఈ క్రమంలో మీకు తక్కువ వడ్డీ రేటుకు గృహ రుణం ఇచ్చే బ్యాంకును ఎంచుకుంటే మీకు సౌలభ్యంగా ఉంటుంది. అయితే వడ్డీ రేట్లు మీ ఆదాయం, లోన్ రీపేమెంట్ సామర్థ్యం మీ లోన్(%శ్రీశుఖఅ%) అర్హతను నిర్ణయించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. అంతేకాదు బ్యాంకుల నుంచి గృహ రుణ వడ్డీ రేట్లు రుణం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి క్రెడిట్ స్కోర్, మొత్తం రుణం, కాల వ్యవధిని బట్టి కూడా నిర్ణయిస్తారు. మీ ఆస్తులు, అప్పులు, మీ పొదుపు చరిత్ర, మీ ఉద్యోగ భద్రత మొదలైనవి కూడా రుణం పొందడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఏ బ్యాంకులు తక్కువ వడ్డీ రేట్లకు గృహ రుణాలను అందిస్తున్నాయో ఇక్కడ తెలుసుకుందాం.
10 బ్యాంకుల్లో గృహ రుణ వడ్డీ రేట్లు (ఏప్రిల్ 7, 2024 నాటికి) (రూ. 30 లక్షల నుంచి రూ.75 లక్షల వరకు)

1. బ్యాంక్ ఆఫ్ ఇండియా గృహ రుణ వడ్డీ రేట్లు 8.30% నుంచి 10.75% వరకు ఉన్నాయి
2. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గృహ రుణ వడ్డీ రేట్లు 8.35% నుంచి 10.90% వరకు ఉన్నాయి
3. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర హోమ్ లోన్ వడ్డీ రేట్లు 8.35% నుంచి 11.15% వరకు ఉన్నాయి
4. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గృహ రుణ వడ్డీ రేట్లు 8.40% నుంచి 10.05% వరకు ఉన్నాయి
5. పంజాబ్ నేషనల్ బ్యాంక్ హోమ్ లోన్ వడ్డీ రేట్లు 8.40% నుంచి 10.15% వరకు ఉన్నాయి
6. యుకో బ్యాంక్ హోమ్ లోన్ వడ్డీ రేట్లు 8.45% నుంచి 10.30% వరకు ఉన్నాయి
7. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హోమ్ లోన్ వడ్డీ రేట్లు 8.50% నుంచి ప్రారంభం
8. కోటక్ మహీంద్రా బ్యాంక్ హోమ్ లోన్ వడ్డీ రేట్లు 8.70% నుంచి ప్రారంభం
9. ఐసిఐసిఐ బ్యాంక్ హోమ్ లోన్ వడ్డీ రేట్లు 8.75% నుంచి ప్రారంభం
10. యాక్సిస్ బ్యాంక్ హోమ్ లోన్ వడ్డీ రేట్లు 8.75% నుంచి ప్రారంభం

ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ ఇండియా అత్యల్ప గృహ రుణ వడ్డీ రేట్లను సంవత్సరానికి 8.30 శాతం నుంచి అందిస్తోంది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గృహ రుణాలపై సంవత్సరానికి 8.35 శాతం నుంచి వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. గృహ రుణ దరఖాస్తుదారులకు అందించే చివరి వడ్డీ రేట్లు వారి క్రెడిట్ స్కోర్, లోన్ మొత్తం, వృత్తి ప్రొఫైల్ సహా పలు అంశాలపై ఆధారపడి ఉంటుంది.

## విప్రో సీఈఓ డెలాపోర్ట్ రాజీనామా

### కొత్త అధిపతిగా శ్రీనివాస్ పల్లియా



డిల్లీ: కంపెనీ సీఈఓ థియరీ డెలాపోర్ట్ రాజీనామా చేశారని ఐటీ దిగ్గజం విప్రో శనివారం ప్రకటించింది. ఆయన స్థానంలో శ్రీనివాస్ పల్లియాను నియమించినట్లు తెలిపింది. 'ఏప్రిల్ 6న జరిగిన బోర్డు సమావేశంలో సీఈఓ, ఎండీగా శ్రీనివాస్‌ను నియమించాలన్న నామినేషన్ అండ్ రెమ్యూనరేషన్ కమిటీ సిఫారసుకు బోర్డు ఆమోదం తెలిపింది. ఏప్రిల్ 7, 2024 నుంచి ఆయన నియామకం అమల్లోకి వస్తుంది. అయిదేళ్ల పాటు ఈ బాధ్యతల్లో కొనసాగుతార'ని కంపెనీ పేర్కొంది. ఏప్రిల్ 19న నాలుగో త్రైమాసిక, పూర్తి ఆర్థిక సంవత్సర(2023-24) ఫలితాలను ప్రకటించనున్న నేపథ్యంలో తాజా పరిణామాలు చోటు చేసుకోవడం విశేషం. నాలుగేళ్ల కిందట క్యాప్‌జెమిని నుంచి థియరీ వచ్చారు. రూ.80 కోట్లకు పైగా వార్షిక వేతనంతో గతేడాది వార్తల్లో నిలిచారు.ఎవరీ శ్రీనివాస్: శ్రీనివాస్ విప్రోలోనే మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం విప్రోకు అత్యంత ముఖ్యమైన అమెరికాస్ 1 మార్కెట్‌కు ఆయన సీఈఓగా వ్యవహరిస్తున్నారు. విప్రో ఎగ్జిక్యూటివ్ బోర్డులో సభ్యుడిగానూ ఉన్నారు. ఇపుడు న్యూజెర్సీలో ఉంటూ రిషద్ ప్రేమ్‌జీకి రిపోర్ట్ చేస్తారు. మే 31 వరకు శ్రీనివాస్‌కు డెలాపోర్ట్ సహకరిస్తారు. సంక్లిష్ట సమయంలో...: ఇతర ఐటీ కంపెనీలతో పోలిస్తే కొద్ది కాలంగా విప్రో మెరుగ్గా రాణించడం లేదు. ఇటువంటి సమయంలో డెలాపోర్ట్ రాజీనామా చోటు చేసుకోవడం గమనార్హం. మరో వైపు, కంపెనీ నుంచి పలువురు సీనియర్ స్థాయి ఎగ్జిక్యూటివ్‌లూ ఈ మధ్య కాలంలో నిష్క్రమిస్తూ వచ్చారు. 2023లోనే 10 మందికి పైగా వైదొలిగారు. అందులో సీజీఓ స్టీఫెనీ ట్రాట్‌మాన్, సీఎఫ్‌ఓ జతిన్ దలాల్, సీఓఓ సంజీవ్ సింగ్, అమెరికాస్ 2 సీఎఫ్‌ఓ నితిన్ జగన్‌మోహన్ తదితరులున్నారు. 'విప్రోలో పనిచేయడం అత్యంత గౌరవంగా భావిస్తున్నా. సీఈఓ, ఎండీగా నా హయాంలో ఆర్థిక వృద్ధితో పాటు మా క్లయింట్లు, వాటాదార్లపై సానుకూల ప్రభావాన్ని చూపాన'ని తన రాజీనామా లేఖలో డెలాపోర్ట్ పేర్కొన్నారు. విప్రో నాయకత్వంలో పాలుపంచుకున్నందుకు థియరీకి సంస్థ ఛైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ సైతం కృతజ్ఞతలు తెలిపారు.

# వైసిపి గెలవటం కష్టమే...

● రాష్ట్రాభివృద్ధికి ఒక్క పనీ చేయలేదు ● చక్రవర్తుల మాదిరిగా తాయిలాలతోనే సరిపుచ్చారు ● ఛత్తీస్‌గఢ్ మాజీ సిఎం భూపేష్ బఘేల్ లాగే ప్రొవైడర్ మోడ్‌లో జగన్ ● రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్



న్యూఢిల్లీ : తెలుగు రాష్ట్రాల్లో తాజా రాజకీయాలపై ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్లో సీఎం జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి రావడం చాలా కష్టమని అన్నారు. 2019 ఎన్నికల సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరవున ఎన్నికల వ్యూహకర్తగా పనిచేసిన ఆయన.. ఛత్తీస్గఢ్ మాజీ సీఎంతో జగన్ను పోల్చారు.
ఛత్తీస్గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ లాగే ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి బదులు నియోజకవర్గాలకు ప్రొవైడర్ మోడ్లోనే జగన్ ఉండిపోయారు. ఒకప్పటి చక్రవర్తుల మాదిరిగా తాయిలాలతోనే సరిపెట్టడం తప్పితే ఇంకా ఏం లేదు. ప్రజలకు నగదు బదిలీ చేశారు. కానీ, ఉద్యోగాలు కల్పించడం, రాష్ట్రాభివృద్ధిని మరింత ఊతమిచ్చేందుకు ఏమీ చేయలేదు అని పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. హైదరాబాద్లో ఇటీవల నిర్వహించిన ఓ సదస్సులోనూ జగన్ ఓటమి ఖాయమని పీకే చెప్పిన విషయం తెలిసిందే.
ఇక జాతీయ స్థాయిలో భాజపా విజయావకాశాలపై ప్రశాంత్ కిశోర్ మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బిహార్ కలిపి మొత్తంగా 204 లోక్సభ స్థానాలుంటే 2014 లేదా 2019లో భాజపా ఇక్కడ 50 సీట్లకు మించి సాధించలేదని గుర్తుచేశారు. 2014లో 29 చోట్ల, 2019లో 47 స్థానాల్లో కాషాయ పార్టీ గెలుపొందిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో లోక్సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు మే 13న జరగనున్న విషయం తెలిసిందే.

# కాంగ్రెస్ ది ముస్లిం లీగ్ మేనిఫెస్టో



● బుజ్జగింపు రాజకీయాల కోసమే రూపకల్పన ● ఇన్నేళ్లు రాజ్యాంగాన్ని జమ్మూలో.. ఎందుకు అమలు చేయలేదు ● బిహార్ - నవాడ జిల్లాలో ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ● ఖర్గే వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ మోడీ

నవాడ: లోక్సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టోపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అది ముస్లిం లీగ్ మేనిఫెస్టో మాదిరిగానే ఉందని, బుజ్జగింపు రాజకీయాల కోసమే దాన్ని రూపొందించినట్లుగా కనిపించిందన్నారు. బిహార్లోని నవాడ జిల్లాలో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న మోదీ.. ఆర్టికల్ 370 రద్దుపై కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గే ఇటీవల చేసిన వ్యాఖ్యలపైనా మండిపడ్డారు. జమ్మూకశ్మీర్లో ఇన్నేళ్లు రాజ్యాంగాన్ని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.
కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు చిన్న పదవిలో లేరు. ఆర్టికల్ 370కి రాజస్థాన్కు ఏం సంబంధమని ఆయన అన్నారు. ఇదీ తుక్డే-తుక్డే గ్యాంగ్ మనస్తత్వం. జమ్మూ కశ్మీర్లో ఉగ్రవాదులతో పోరాడి అసువులు బాసిన బిహార్, రాజస్థాన్లకు చెందిన భద్రతా సిబ్బందిని అవమానించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. విపక్ష ఇండియా కూటమికి చెందిన కాంగ్రెస్తోపాటు దాని మిత్రపక్షాలు రాజ్యాంగం గురించి మాట్లాడేందుకు ఈమధ్య చాలా ఉత్సాహం చూపుతున్నాయి. మరి బాబాసాహెబ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని జమ్మూ కశ్మీర్లో ఎందుకు అమలు చేయలేదు? అది మోదీ హయాంలోనే సాధ్యమైంది అని ప్రధాని పేర్కొన్నారు. అంతేకాకుండా ట్రిపుల్ తలాక్కు వ్యతిరేకంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.
న్యాయపత్ర పేరుతో కాంగ్రెస్ ఇటీవల విడుదల చేసిన ఎన్నికల హామీలు ముస్లిం లీగ్ మేనిఫెస్టో మాదిరిగా ఉందని ప్రధాని మోదీ విమర్శించారు. అందులో బుజ్జగింపు రాజకీయాలే కనిపించాయన్నారు. ఇక అత్యంత ప్రజాదరణ కార్యక్రమాలపై కాంగ్రెస్కు ఎందుకంత కోపమో తెలియదన్న మోదీ.. ప్రజల విరాళాలతో నిర్మించిన అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికీ హాజరుకాలేదన్నారు. రామనవమి సమీపిస్తోందని.. వారి పాపాలను మరచిపోవద్దంటూ బిహార్ ఓటర్లకు ప్రధాని మోదీ గుర్తుచేశారు.

# మౌనంగా ఉన్న మణిపూర్

● ఎక్కడా కనిపించని ఎన్నికల హడావిడి ● గత ఏడాది నుంచి అల్లర్లతో అట్టుడికిన ప్రాంతాలు ● 19, 26 తేదీల్లో రెండు దశల్లో ఇక్కడ ఎన్నికలు ● అయినా ఎక్కడా కనిపించని ర్యాలీలు, సభలు ● సహాయ శిబిరాల్లో 24,000 మందికి పైగా ఓటర్లు




షిల్లాంగ్ : మణిపూర్ గత ఏడాది నుంచి అల్లర్లతో అట్టుడికిపోయింది. మైతీ, కుకీ తెగల మధ్య జరుగుతున్న గొడవలతో అక్కడి ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. ఈ హింసాత్మకమైన ఘటనలు మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయ పడ్డారు. చాలా ఇళ్లు, వాహనాలు, దుకాణాలకు ఆందోళన కారులు నిప్పంటించారు. హింసాత్మక ప్రాంతాల్లో నివసించే ప్రజలను అధికారులు సురక్షితప్రాంతాలకు తరలించి తాత్కాలిక వసతి ఏర్పాటు చేశారు. ఇక ప్రస్తుతానికి గొడవలు సద్దుమణిగినా ఇప్పుడేం జరుగుతుందోననే ఆందోళన అందరిలో వ్యక్తమవుతోంది. ఎందుకంటే.. మణిపూర్లో లోక్సభ ఎన్నికలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 19, 26 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. అయితే పోలింగ్ కు ఇంకా రెండు వారాలే సమయం ఉంది.అయినా మణిపూర్ లో ఎన్నికల హడావిడి మాత్రం కనిపించడం లేదు. ఎక్కడా ర్యాలీలు, సభలు కాని నిర్వహించడంలేదు. ఇక ఎలక్షన్స్ కు తప్పనిసరిగా ఓటు వేయాలని ప్రజలను చైతన్య పరుస్తూ ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన హోర్డింగ్ లు మాత్రమే కనిపిస్తున్నాయి. మణిపూర్ లో భాజాపా, కాంగ్రెస్ పార్టీలు పోటీపడుతున్నాయి. కాని ప్రచారం చేయడానికి మాత్రం నేతలు ఎవరు అక్కడికి వెల్లడం లేదు.కారణం.. ఏమిటంటే అక్కడ మళ్లీ ఘర్షణలు మొదలయ్యే అవకాశం ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శారదాదేవి అన్నారు. సహాయ శిబిరాల్లో ఉన్న 24,000 మందికి పైగా ప్రజలు లోక్ సభ ఎన్నికలకు ఓటు వేయనున్నారు. వారంతా శిబిరాల వద్దనే ఓటు వేసేలా ఎన్నికల కేంద్రం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే మైతీలు ఉండే లోయ ప్రాంతాలతో పాటు కుకీలు ఉండే కొండ ప్రాంతాల్లోనూ ప్రచారం చేయలేని పరిస్థితి ఏర్పడింది. అయితే కొన్ని కుకీ గ్రూపులు మాత్రం ఇప్పటికే ఎన్నికలను బహిష్కరించాయి.

# బీజేపీ పాలనలో యువత భవిష్యత్ నాశనం

● ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా మారిన నిరుద్యోగం
● యువతకు రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని మోడీ మోసం ● కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే

న్యూఢిల్లీ: బీజేపీ పాలనలో దేశంలోని నిరుద్యోగం భారీ స్థాయిలో పెరిగిందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే వెల్లడించారు. ప్రధాని మోదీ బీజేపీ అధికారంలోకి వస్తే యువతకు రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారని అన్నారు. అయితే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నిరుద్యోగమే ప్రధాన అంశంగా మారిందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే వెల్లడించారు.
దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉద్యోగావకాశాలు లభించక విసిగివేసారుతున్నారని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ఉన్న ఐఐటీల్లో 30 శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు రాలేదని, 21 ఐఐఎంల్లో కేవలం 20 శాతం మందికి మాత్రమే వేసవి ప్లేస్ మెంట్స్ పూర్తి అయ్యాయని ట్వీట్టర్(ఎక్స్)లో వెల్లడించారు.
ఎంతో ప్రతిష్టాత్మక ఐఐటీ, ఐఐఎంల్లో పరిస్థితే ఇలా ఉంటే దేశవ్యాప్తంగా యువత భవిష్యత్ ను బీజేపీ ఎలా నాశనం చేసిందో అర్థం చేసుకోవచ్చన్నారు. 2014 నుంచి మోదీ హయాంలో యువతలో నిరుద్యోగం మూడు రెట్లు ఎక్కువైందన్నారు.
మోదీ ప్రభుత్వం యువతకు తప్పుడు హామీలు ఇవ్వడం ద్వారానే దేశంలో నిరుద్యోగం ఇంతలా పెరిగిపోయిందని విమర్శించారు. ఇటీవలే వెల్లడైన భారత ఉద్యోగ నివేదిక ప్రకారం.. ఏటా 70-80 లక్షల మంది శ్రామిక శక్తిలో పాలు పంచుకుంటున్నారని వెల్లడైందన్నారు.



2012, 2019 మధ్య ఉద్యోగాల్లో వృాఎద్ధి కేవలం 0.01 శాతంగా ఉందన్నారు

# జనం ఉక్కిరి బిక్కిరి

తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతల నమోదు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం.. మండుతున్న ఎండల తీవ్రతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీంతో వాతావరణ శాఖ అధికారులు రాష్ట్రానికి హీట్ వేవ్స్ అలెర్ట్ ప్రకటించారు. ఎండ వేడిమితో పాటు వడగాలుల తీవ్రత పెరిగింది. 11 జిల్లాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ లో 42 డిగ్రీలకు పైగా టెంపరేచర్ నమోదవుతోంది. రోడ్లపైకి రావాలంటే జనం జంకుతున్నారు. రాష్ట్రంలో ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది. మరో రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. గత పది రోజులుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధుల పరిస్థితి వర్ణనాతీతం. ఏప్రిల్‌లోనే ఇలా ఉంటే.. ఇక మే నెలలో ఉష్ణోగ్రతలు ఎంత దారుణంగా ఉంటాయోనని ప్రజలు భయపడుతున్నారు. మధ్యాహ్నం సమయంలో విపరీతమైన వడగాలులు వీస్తున్నాయి. వేసవి తాపాన్ని తట్టుకోలేక ప్రజలు చల్లని పానియాలవైపు పరుగులు తీస్తున్నారు.

# జనజాతర కాదది హామీల పాతర



● అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీల పేరుతో గారడీ ● పార్లమెంట్ ఎన్నికలకు న్యాయ్ పేరుతో నాటకాలు ● 4 కోట్ల తెలంగాణ ప్రజలను 4 నెలలుగా నయవంచన ● కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి కేటీఆర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలతో గారడీ చేసిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలకు న్యాయ్ పేరుతో కొత్త నాటకానికి తెరలేపిందంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ఆరోపించారు. తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ శనివారం నిర్వహించిన సభపై విమర్శల వర్షం కురిపించారు. జనజాతర కాదది ప్రజలకు ఇచ్చిన హామీల పాతర, అబద్ధాల జాతర సభ అంటూ మండిపడ్డారు. రాహుల్ గాంధీ జీ.. తెలంగాణకు తీరని అన్యాయం చేసిన మీరు ఇప్పుడొచ్చి న్యాయ్ అంటే నమ్మేదెవరని ప్రశ్నించారు. అబద్ధపు హామీలను నమ్మి ఓటేసిన నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలలుగా నయవంచనకు గురిచేస్తోందని ధ్వజమెత్తారు.
అసత్యాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్నదాతలను ఆత్మహత్యలకు, నేతన్నల బలవన్మరణాలకు కారణమవుతోందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి, అధికారంలోకి వచ్చాక నరకం చూపిస్తున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు.
అసమర్థ పాలన వల్ల సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, రుణమాఫీ చేయకపోవడంతో అన్నదాతలు అప్పులపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి కోసం గోస పడుతున్న జనం మీ మోసాలపై మండిపడుతున్నారు అని రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు.
తెలంగాణ రైతుల ఆర్తనాదాలు వినిపించడం లేదా అంటూ నిలదీశారు. చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయినా కనికరించరా? రుణమాఫీపై సర్కారును నిలదీయరా అంటూ ప్రశ్నించారు. సకల రంగాలను సంక్షోభంలోకి నెట్టిన భస్మాసుర హస్తాన్ని నెత్తిన పెట్టుకుంటే.. నిండా మునగడం ఖాయమని తేలిపోయిందన్నారు. అందుకే.. వందరోజుల్లోనే హామీలను బొందపెట్టిన కాంగ్రెస్ కు వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని కేటీఆర్ చెప్పారు. జై తెలంగాణ అంటూ తన ట్వీట్ ను ముగించారు

# ప్రజలు సుఖ సంతోషాలతో, ఐకమత్యంతో మెలగాలి

● అల్లా సైతం అదేవిధంగా దీవించాలు
● ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన ఈద్ ముబారక్ శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ::తాండూరు క్లాసిక్ గార్డెన్ లో ఆదివారం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దావత్-ఈ-ఇఫ్తార్ విందు కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాండూరు నియోజకవర్గ ముస్లిం సోదరీ సోదరులకు రంజాన్ పర్వదిన ఈద్ ముభారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నివర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో, ఐకమత్యంతో సమాజంలో మెలగాలని, అల్లా సైతం అదే విధంగా దీవించాలని కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆకాంక్షించారు.
ముస్లిం సోదరుల గౌరవార్థం తాండూరులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో తాండూరు అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జిగా నియమితులైన వికారాబాద్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ బి.విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తండ్రి పంజుగుల విఠల్ రెడ్డి , రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు పంజుగుల శ్రీశైలం రెడ్డి, వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు,స్థానిక ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి తమ ఉపవాస దీక్షను విరమించడం జరిగింది.

# తెలంగాణ మంత్రి కుమారుడికి చెన్నై కస్టమ్స్ శాఖ సమన్లు...!

● చిక్కుల్లో డ్డిపడిన తెలంగాణ మంత్రి పొంగులేటి కుమారుడు హర్ష రెడ్డి
● రెండు లగ్జరీ వాచీల స్మగ్లింగ్‌లో హర్ష రెడ్డి పాత్ర! ● విచారణకు రావాలంటూ సమన్లు
● తాను డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నానన్న హర్ష రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమారుడు హర్ష రెడ్డికి చెన్నై కస్టమ్స్ అధికారులు సమన్లు పంపారు. కోట్లాది రూపాయల విలువైన లగ్జరీ గడియారాల స్మగ్లింగ్ లో హర్ష రెడ్డి పాత్ర ఉందన్న ఆరోపణలపై చెన్నై కస్టమ్స్ శాఖ ఈ సమన్లు జారీ చేసినట్టు సమాచారం. వాస్తవానికి ఏప్రిల్ 4న తమ ఎదుట విచారణకు హాజరు కావాలని అధికారులు కోరగా, తాను డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నానని, ఇప్పుడు విచారణకు రాలేనని హర్ష రెడ్డి తెలిపినట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి. డాక్టర్ల సలహా మేరకు విశ్రాంతి తీసుకుంటున్నానని, ఏప్రిల్ 27 తర్వాత విచారణకు వస్తానని అతడు పేర్కొన్నట్టు ఆయా వర్గాలు తెలిపాయి. కాగా, ఈ వ్యవహారంపై హర్ష రెడ్డి జాతీయ మీడియాతో మాట్లాడుతూ, ఈ కేసుతో తనకెలాంటి సంబంధం లేదని స్పష్టం చేశాడు. ఇది పూర్తిగా నిరాధారమైన అంశం అని, తనకు సమన్లు రావడం ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నాడు. ప్రస్తుతం తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని వెల్లడించాడు. ఫిబ్రవరి 5న చెన్నై కస్టమ్స్ అధికారులు ఓ స్మగ్లింగ్ కేసు నమోదు చేశారు. సింగపూర్ నుంచి చెన్నై వచ్చిన మహ్మద్ ఫహెర్దీన్ ముబీన్ అనే వ్యక్తి నుంచి పటెక్ ఫిలిప్పే 5740, బ్రెగ్వెట్ 2759 లగ్జరీ వాచీలను చెన్నై కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు వాచీల విలువ మార్కెట్లో రూ.1.73 కోట్లు ఉంటుందని అంచనా. పటెక్ ఫిలిప్పే సంస్థకు భారత్ లో డీలర్షిప్ లేకపోగా, బ్రెగ్వెట్ వాచీలు భారత్ మార్కెట్లో అవుటాఫ్ స్టాక్ అని తెలుస్తోంది. ఈ రెండు వాచీలను హర్ష రెడ్డి విదేశాల నుంచి తెప్పించారన్నది కస్టమ్స్ అధికారుల అభియోగం.



మహ్మద్ ముబీన్ నుంచి ఈ రెండు వాచీలను హర్ష రెడ్డి కొనుగోలు చేసేలా, అలోకం నవీన్ కుమార్ అనే వ్యక్తి మధ్యవర్తిగా ఉన్నాడని అధికార వర్గాలంటున్నాయి. నవీన్ కుమార్ ను కస్టమ్స్ అధికారులు మార్చి 12న విచారించగా... తాను హర్ష రెడ్డికి, ముబీన్ కు మధ్యవర్తిగా ఉన్నానని వెల్లడించినట్టు తెలిసింది. నవీన్ కుమార్ ఇచ్చిన సమాచారం ఆధారంగానే చెన్నై కస్టమ్స్ అధికారులు హర్ష రెడ్డికి సమన్లు పంపారు

## కాంగ్రెస్ కేంద్రంలో
# అధికారంలోకి రావడం కల



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఇవాళ మీడియా సమావేశం నిర్వహించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరగని పని అని స్పష్టం చేశారు. తెలంగాణలో 17కి 17 సీట్లు గెలిచినా దేశంలో కాంగ్రెస్ గెలిచే ఎంపీ స్థానాల సంఖ్య 60 కూడా దాటదని ఎద్దేవా చేశారు. కేంద్రంలో అధికారంలోకి రాలేని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తుందని ఈటల ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ హామీలు గుప్పిస్తోందని విమర్శించారు. అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అన్నారు... ఆ హామీ ఏమైంది? మహిళలకు రూ.2,500 ఇస్తామన్నారు... ఆ హామీ ఏమైంది? రూ.2 వేల పెన్షన్ ను రూ.4 వేలు చేస్తామన్నారు... ఆ హామీ ఏమైంది? అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే, గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని తప్పించుకోవాలని చూస్తారా? అంటూ రేవంత్ సర్కారుపై ఈటల ధ్వజమెత్తారు.

# తల్లి గెలుపుకు తనయుని ప్రచారం



● తూము వినయ్ కుమార్ నివాసానికి విచ్చేసిన పట్నం రినీష్ రెడ్డి
● కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని తీసుకొస్తాం మూసాపేట మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తల్లి గెలువు కోసం తనయుడు ప్రచారానికి శ్రీకారం చుట్టాడు. మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం సీటును భారీ మెజార్టీతో గెలిపించి రేవంత్ రెడ్డి గారికి బహుమతిగా ఇవ్వాలని కూకట్పల్లి మూసాపేట్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కూకట్ పల్లి లోని తూము శ్రీనివాసరావు నివాసంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తలతో, కూకట్ పల్లి, మూసాపేట్ డివిజన్ నాయకులతో సమావేశం నిర్వహించారు సమావేశంలో మాజీ సర్పంచ్ తూము శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పనిచేసిన వారికి ఇందిరమ్మ కమిటీల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు, కార్యకర్తలందరూ కలిసికట్టుగా సమన్వయం చేసుకుంటూ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు, పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి తనయుడు రినీష్ మాట్లాడుతూ రాముని రాజకీయాల్లోకి మతంలోకి లాగ వద్దన్నారు. ప్రతి సంవత్సరం ప్రతి మహిళలకు లక్ష రూపాయలు ఇస్తామని చదువుకునే విద్యార్థినిలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం వంటి పథకాలు కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకటించడం గొప్ప విషయం అన్నారు, అదేవిధంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సీటును ఈసారి మహిళకు కేటాయించడం అందులో పట్నం సునీత మహేందర్ రెడ్డికి కేటాయించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, యూత్ విభాగం మరియు మహిళా విభాగం మరింత బాధ్యతగా పనిచేసి భారీ మెజార్టీతో పట్నం సునీతమ్మను గెలిపించాల్సిందిగా ఆయన కార్యకర్తలను, నాయకులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు తేళ్ల హరికృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పెంటయ్య, నారాయణ, ఎల్లేష్, రాజు యాదవ్, కర్క నాగరాజు కూకట్ పల్లి మూసాపేట్ బాలాజీ నగర్ డివిజన్ కి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
హైదరాబాద్
సోమవారం
8 ఏప్రిల్ 2024



# విజయవాడను అభివృద్ధి చేసి చూపిస్తాం

● మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ , విజయవాడ పశ్చిమ బిజెపి అభ్యర్థి వై సుజనా చౌదరి

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేసి చూపిస్తావని తెలుగుదేశం విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని ), విజయవాడ పశ్చిమ బిజెపి అభ్యర్థి వై సుజనా చౌదరి చెప్పారు. ఆదివారం ఉదయం వన్ టౌన్ లో తెలుగుదేశం నాయకులు కొణిజేటి రమేష్ స్వగృహం వద్ద నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో చిన్ని , సుజనా చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురికి వేద పండితులు వేద మంత్రాల మధ్య ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సుజనా చౌదరి మాట్లాడుతూ తనకు ఢిల్లీలో ఉన్న పరిచయాలతో విజయవాడ నగరాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. తెలుగుదేశం నాయకులు కొణిజేటి రమేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం, బిజెపి అభ్యర్థుల విజయం ఖాయమని అన్నారు. తెలుగుదేశం వాణిజ్య విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు రాజు సోలంకి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం, బిజెపి, జనసేన కూటమి ఘనవిజయం సాధించడం ఖాయమని అన్నారు.



చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పిళ్ళా సుదర్శన్ రావు, అమరా గోపాలకృష్ణ,ఈది సాంబశివరావు, ఈది సూరిబాబు, బిజెపి నాయకులు అడ్డూరి శ్రీరామ్, పొట్టి శ్రీహరి, బోగవల్లి శ్రీధర్, బి శివకుమార్ పట్నాయక్, అవ్వారు బుల్లబ్బాయి , ఎన్ ప్రభు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విజన్ వల్లే లక్షలాది యువతకు ఉద్యోగాలు

● దేశచరిత్రలో అభివృద్ధిని అడ్డుకున్న ఏకైక సిఎం జగన్ ● ట్రాన్స్ పోర్టు కాంట్రాక్ట్ కోసం టిసిఎల్ ప్రతినిధిని బెదిరించారు ● ఫ్యాక్షనిస్టుకి, విజనరీకి తేడా రాష్ట్రప్రజలంతా గమనించాలి
● అభివృద్ధి చేయని ముఖ్యమంత్రుల జాబితాలో జగన్దే మొదటి స్థానం
● మంగళగిరి ఎన్నికల ప్రచారంలో నిప్పులు చెరిగిన నారా లోకేష్





గుంటూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : దేశచరిత్రలో గత ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధిని అడ్డుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కొలనుకొండ ఆర్ఆర్ రచన అపార్ట్ మెంట్ వాసులతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాళ్లు రప్పలతో నిండిన మాదాపూర్ కళ్లముందు అభివృద్ధి చెందింది, సైబరాబాద్, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ తోపాటు పలు పరిశ్రమలు ఆ ప్రాంతానికి వచ్చాయి, ఈరోజు అక్కడ ఎకరా వందకోట్లు పలుకుతోంది. చంద్రబాబు నాటిన మొక్కను తర్వాత ప్రభుత్వాలు కొనసాగించడం వల్లే విశ్వనగరంగా అభివృద్ధి చెందింది. ఆంధ్రప్రదేశ్ లో మాత్రం జగన్ గత ప్రభుత్వం ప్రారంభించిన రాజధాని, పోలవరం పనులను నిలిపేశారు. అనాలోచితంగా పిపిఎలను రద్దుచేశారు. ఫాక్స్ కాన్, అమర్ రాజా, జాకీ వంటి పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. కులముద్రవేసి వేధించడంతో దేశంలోనే పేరెన్నికగన్న వ్యాక్సిన్ తయారీ సంస్థ భారత్ బయోటెక్ ఒరిస్సా వెళ్లి 1200 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేసుకుంది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ట్రాన్స్ పోర్టు, క్యాంటీన్ కాంట్రాక్ట్ కోసం టిసిఎల్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ ను నిర్బంధించారు. చివరకు ఈ విషయం పిఎంఓకి చేరి తీవ్రంగా మందలించడంతో వెనక్కితగ్గారు. ఇలాంటి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఉన్నచోట పరిశ్రమలు ఎలా వస్తాయి? జగన్ చేతగానితనం, అహంకారం వల్లే పరిశ్రమలన్నీ ఇతర రాష్ట్రాలకు క్యూ కడుతున్నాయి. స్వతహాగా జగన్ ఒక ఫ్యాక్షనిస్టు. బాబాయిని ఎలాచంపారో వివేకం సినిమాలో కళ్లకు కట్టినట్లుగా చూపించారు. ఎటువంటి అభివృద్ధి చెందకుండా ప్రజలు తాము విసిరే చిల్లరకోసం ఎదురుచూస్తూ ఉండాలన్నది ఫ్యాక్షనిస్టు నైజం అన్నారు.

**చంద్రబాబు విజన్ వల్లే లక్షలాది యువతకు ఉద్యోగాలు :** జగన్ విధ్వంసక పాలనలో యువతకు ఉద్యోగాలు లేవు, చదువుకునే పిల్లలకు ఫీజు రీఎంబర్స్ మెంట్ ఎత్తేశారు, విదేశీవిద్య పథకాన్ని నాశనం చేశారు. చంద్రబాబు విజన్ తో నిర్మించిన సైబరాబాద్ వల్ల నేడు పది లక్షల మంది యువతకు ఉపాధి లభిస్తోంది. ఫ్యాక్షనిస్టుకు, విజనరీకి ఉన్న తేడాను రాష్ట్రప్రజలంతా గమనించాలి. గత ప్రభుత్వంలో 72శాతం పూర్తిచేసిన పోలవరాన్ని రివర్స్ పాలనతో సర్వనాశనం చేశారు. జగన్ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో కాఫర్ డ్యామ్, డయాఫ్రం వాల్ దెబ్బతిన్నాయి. చంద్రబాబు ముందు చూపుతో కట్టిన పట్టిసీమే ఈనాడు దిక్కయింది. అతి చౌకగా లభించే రెన్యువబుల్ ఎనర్జీ పిపిఎలను జగన్ రద్దుచేసి, యూనిట్ 10రూపాయలకు ఓపెన్ మార్కెట్ లో కొనుగోలు చేయడంవల్లే విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడుతోంది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలు పెంచబోం. రెన్యువల్ ఎనర్జీని ప్రోత్సహించి పద్ధతి ప్రకారం ఛార్జీలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటాం. ఏడాదిలోగా రాజధానికి అనుసంధానంగా ఉన్న రోడ్లనిర్మాణాలను పూర్తిచేస్తాం. గత అయిదేళ్లుగా రాష్ట్రంలో అన్నింటా డబ్బు, లాలూచీ, రాజకీయాలే, స్వతంత్రంగా పనిచేయాల్సిన ఎపిపిఎస్సీని కూడా భ్రష్టుపట్టించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్సీతో టీచర్ పోస్టులను భర్తీచేస్తాం. అయిదేళ్లలో పెండింగ్ పోస్టులన్నీ భర్తీచేస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు.

**అభివృద్ధి చేయని ముఖ్యమంత్రుల జాబితాలో జగన్దే మొదటి స్థానం :** సొంత రాష్ట్రాన్ని అభివృద్ధి చేయని ముఖ్యమంత్రుల జాబితాలో జగన్ మొదటి స్థానంలో ఉంటారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. ఏపీ అభివృద్ధిని గాలికి వదిలేసి అప్పులకుప్పగా మార్చారని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం పోలనుకొండలోని ఆర్ఆర్ అపార్టుమెంట్ వాసులతో సమావేశమై మాట్లాడారు. అధికారంలోకి రాగానే అమరావతి, పోలవరం పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ హయాంలో సుమారు 72 శాతం పోలవరం పనులను చేస్తే వాటిని ఇంతవరకు పూర్తి చేయలేకపోయారని తెలిపారు. అసలు పనులు ఎలా సాగుతున్నాయో ఎవరికీ తెలియడం లేదన్నారు. ఉద్యోగుల సీపీఎస్, ఓపీఎస్పై సమగ్రంగా అధ్యయనం చేస్తున్నామని, తర్వాత వాటిపై మాట్లాడతామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే దశలవారీగా ఉద్యోగులకు రావాల్సిన బకాయిలన్నీ అందిస్తామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని లోకేశ్ తెలిపారు.

## అసెంబ్లీకి పంపండి మంగళగిరిని నెం.1గా నిలబెడతా

● కోర్టు కేసులతో అభివృద్ధిని అడ్డుకున్న ఎమ్మెల్యే ఆర్కే
● రాజధాని నిర్మాణాలతో లక్షమందికి ఉపాధి అవకాశాలు
● మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : రాజధానిని అనుసంధానించే సీడ్ యాక్సిస్ రోడ్డును ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిని కోర్టు కేసులు వేసి అడ్డుకున్నారు, మంగళగిరి అభివృద్ధిపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కేసులను ఉపసంహరించుకోవాలి, 2నెలల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిలో రాజధానిని అనుసంధానించే రోడ్లనిర్మాణాలన్నీ పూర్తిచేస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొలనుకొండ ఆర్ఆర్ రచన అపార్ట్ మెంట్ వాసులతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాజధాని నిర్మాణాలు తిరిగి ప్రారంభిస్తే లక్షమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ కు అవకాశం ఇవ్వడంవల్ల రాష్ట్రం ఏవిధంగా నాశనమైందో విద్యావంతులంతా ప్రజలను చైతన్యవంతం చేయాలి. ముఖ్యమంత్రికి ఊరూరా ప్యాలెస్ లు కట్టుకోవడంలో ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు. కరకట్ట కమలాసన్ రోజుకో మాట మాట్లాడతాడు. మంగళగిరికి పరిశ్రమలు వచ్చే అవకాశం లేదని తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడు. అవకాశం లేకపోతే గత ప్రభుత్వ హయాంలో మంగళగిరి కి ఐటి పరిశ్రమలు ఎలా వచ్చాయి? అభివృద్ధి చేయాలంటే చిత్తశుద్ధి అవసరం. అధికారంలో లేకపోయినా నేను ఒక ఐటి కంపెనీని రప్పించి 150మందికి ఉద్యోగావకాశాలు కల్పించాను. సొంత నిధులతో 29సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నాను. టాటా సంస్థతో ఒప్పందం చేసుకుని వీవర్స్ శాలను ఏర్పాటుచేశాం. 25సంవత్సరాలుగా ఇక్కడ అధికారం అనుభవించిన మురుగుడు కుటుంబం, ఆర్కే నియోజకవర్గానికి ఏం చేశారు? నేను చేసిన అభివృద్ధిలో 10వవంతైనా చేయగలిగారా? కార్పొరేషన్ పేరుతో మంగళగిరి–తాడేపల్లి ప్రజలపై పన్నుల భారం మోపడం తప్ప చేసిందేమీ లేదు. అధికారంలో లేకపోతే భారీగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టా. నాకు అవకాశం ఇస్తే మంగళగిరిని దేశంలోనే నెం.1 స్థానంలో నిలబెడతా. గోల్డ్ క్లస్టర్ ఏర్పాటుతో 40వేలమంది స్వర్ణకారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా. మంగళగిరికి ఐటి కంపెనీలు తెచ్చి యువతకు ఉద్యోగాలిస్తానని లోకేష్ చెప్పారు.

**యువనేత ఎదుట అపార్ట్ మెంట్ వాసుల సమస్యలు :** కొలనుకొండ రచన అపార్ట్ మెంట్ వాసులు లోకేష్ కు సమస్యలు చెబుతూ... మా ప్రాంతంలో అప్రోచ్ రోడ్లు ఏర్పాటుచేసి రాజధాని, జాతీయ రహదారికి అనుసంధానం చేయాలి. డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం కల్పించాలి. విట్, ఎస్ఆర్ఎం వంటి విద్యాసంస్థలకు వెళ్లే రోడ్లు బాగుచేయాలి. ప్రభుత్వోద్యోగుల సిపిఎస్ రద్దు అంశాన్ని పరిశీలించాలని కోరారు. యువనేత లోకేష్ సమాధానమిస్తూ... అధికారంలోకి వచ్చాక బ్లాక్ డెవల్ మెంట్ మోడల్లో రోడ్లు, తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, పార్కులు వంటి మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం. కేవలం పన్నుల కోసమే పంచాయితీని కార్పొరేషన్ గా మార్చారు. స్థానికులతో చర్చించి మెజారిటీ ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటాం. అత్యధిక మెజారిటీతో నన్ను అసెంబ్లీకి పంపించండి, అభివృద్ధిలో దేశంలోనే నెం.1 నియోజకవర్గంగా మంగళగిరిని నిలబెడతా. చంద్రబాబు, పవన్ తో కొట్లాడి మంగళగిరి అభివృద్ధికి నిధులు తీసుకొస్తా. ఎన్నికల రోజున కావాలని ఇబ్బందులు సృష్టిస్తారు, ఓపిగ్గా నిలబడి ఓటుహక్కు వినియోగించుకోండి. రాబోయేది రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలనే విషయం మరువవద్దని యువనేత లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## టిడిపి గెలుపు కార్మికుల భవిష్యత్తుకు మలుపు

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులలో చైతన్యం తీసుకువచ్చి టిడిపి,జనసేన,బిజెపి కూటమి అభ్యర్థుల గెలుపుకై కరపత్రాల ద్వారా ప్రచారం చేపట్టారు. టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో రాబోయే ఎన్నికల ప్రచారానికై కార్మికులకు గత చంద్రబాబు ప్రభుత్వంలో జరిగిన మేలులు ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎదుర్కొంటున్న సమస్యలపై రాబోయే చంద్రబాబు ప్రభుత్వంలో కార్మికులకు జరగాల్సిన లబ్ధి గురించి వివరిస్తూ టి ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు ఆధ్వర్యంలో కరపత్రాలను రూపొందించారు. బిజెపి, జనసేన బలపరిచిన తెలుగుదేశం పార్టీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి బోండా ఉమామహేశ్వరరావు , విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) గెలుపును కాంక్షిస్తూ ఆదివారం విజయవాడలో టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కరపత్రాల ద్వారా టి ఎన్ టి యు సి నాయకత్వం కార్మికుల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించే విధంగా కార్యచరణ రూపొందించారు.

## ఏపీని గంజాయి రాష్ట్రంగా మార్చారు

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామిని**



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : పేదల ప్రభు త్వం, సంక్షేమ ప్రభుత్వం అని చెవ్తున్న జగన్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం గురించి పట్టించుకోలేదని, పేపర్ల ప్రక టనల కొరకు ఖర్చు చేయటం తప్ప ఇంకేమి చేయ లేదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామిని విమర్శించారు. ఆదివారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర పథకాలనే రాష్ట్ర ప్రభుత్వం పేరు మార్చి అమలు చేస్తోందన్నారు. డ్వాక్రా మహిళలకు అన్యాయం జరుగుతోందని, అంగన్వాడీలకు న్యాయం చేయలేక పోవటం, వైసీపీ చేస్తున్న అరాచకాలపై ధ్వజమెత్తారు. ఏపీని డ్రగ్స్ గంజాయి రాష్ట్రంగా ప్రభుత్వం మార్చేసిందని, ప్రశ్నిస్తున్న వారిపై దాడులకు దిగుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఎన్నికలను సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత ఉంటుందని, కొంత మంది పోలీసులు, అధికారులు ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నారని సాధినేని యామిని ఆరోపించారు. దీనికి సంబంధించిన ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని అన్నారు. చేసేదంతా అధికారపార్టీ నేతలు చేసి తిరిగి ప్రతిపక్ష పార్టీలపై కేంద్ర ఎన్నికల సంఘాలకి ఫిర్యాదులు చేస్తున్నారని విమర్శించారు.

## అవినాష్ రెడ్డి ఏమైనా పాలు తాగే పిల్లాడా?

**వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత**



కమలాపురం, సూర్య బ్యూరో ప్రతినిధి : రాజకీయంగా అడ్డొస్తున్నారని వైఎస్ వివేకాను హత్య చేశారని ఆయన కుమార్తె సునీత ఆరోపించారు. వైఎస్సార్ జిల్లా కమలాపురం నియోజకవర్గంలో షర్మిల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెకు మద్దతుగా సునీత ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. మంచి మనిషి, సౌమ్యుడైన వివేకానంద రెడ్డిని హత్య చేశారు. ప్రతీకారం తీర్చుకోవాలంటే ఏదైనా చేయొచ్చు. కానీ నేను పద్ధతి ప్రకారమే వెళ్తున్నాను. ఇది నా వ్యక్తిగత సమస్య కానేకాదు.

అవినాష్ రెడ్డిని పక్కన పెట్టుకొని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి వివేకా అంశంపై మాట్లాడారు. ఎర్ర గంగిరెడ్డి ఏదో చేస్తుంటే అమాయకంగా అవినాష్ రెడ్డి చూస్తున్నారట. సాక్ష్యాలు తారుమారు చేస్తుంటే ఆయన అంత అమాయకంగా ఎందుకు చూడాలి? ఆయన ఏమైనా పాలు తాగే పిల్లాడా? బాధ్యత లేదా.? ఇంట్లో వాళ్లకు ఘోరం జరిగితే పట్టించుకోనివాళ్లు ప్రజల గురించి ఏం పట్టించుకుంటారు? మీకోసం పనిచేసే షర్మిలను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని ప్రజలను కోరారు.

## ఉగాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

● ఘనంగా జర్నలిస్టుల సంబరాలు ● ప్రత్యేక ఆకర్షణగా జబర్దస్త్ నటులు
● మహిళలకు చీరలు పంపిణీ ● అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది తెలుగు ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలని విఎంఆర్డిఏ చైర్మన్ సనపల చంద్రమౌళి ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రైల్వే న్యూకాలనీ షింకా గ్రాండ్ హోటల్లో జర్నలిస్ట్ ల ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఉగాది సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రానున్న ఉగాది పండుగ మన తెలుగు ప్రజలందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలన్నారు. పాత్రికేయులు, వారి కుటుంబ సభ్యులు అంతా ఒకే చోట కలిసి ఉగాది సంబరాలు జరుపుకోవడం ఆనంద దాయకమన్నారు. పాత్రికేయ వృత్తిలో ఉన్న ఒత్తిడులను అధిగమించేందుకు ఇలాంటి సంబరాలు ఉపయోగపడతాయన్నారు. పంచాంగ శ్రవణం చేసిన పురోహితులు శర్మ తమ పంచాంగ శ్రవణంలో ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, పంటలు బాగా పండి రాష్ట్రం, దేశం సస్యశ్యామలంగా ఉంటుందని చెప్పారు. 12 రాశులకు సంబంధించిన రాశి ఫలాలు, ఆదాయ వ్యయాలు, రాజపూజ్య అవమానాలను వివరించారు. పల్సర్ బైక్ ఝాన్సీ, ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ రమేష్ తమ నృత్య ప్రదర్శనలతోను జబర్దస్త్ హాస్య నటుడు రాపెటి అప్పారావు తన హాస్య స్కిట్లతో ఆహూతులను అలరించారు.

## నెల్లూరులో నువ్వా నేనా?

● వేమిరెడ్డిని ఢీకొడుతున్న విజయసాయి రెడ్డి ● ఓ రేంజ్‌లో ఇద్దరు పెద్దారెడ్ల మధ్య పోరు ● నిన్నటి వరకు స్నేహితులు నేడు ప్రత్యర్థులు
● క్షేత్రస్థాయిలో పరిచయాలు సాయిరెడ్డికి ప్లస్ పాయింట్
● సొంత నిధులతో సేవా కార్యక్రమాలే వేమిరెడ్డికి బలం





నెల్లూరు... నెల్లూరు రాజకీయం ఎప్పుడూ ఒకలా ఉండదు. అయితే గత ఫలితాలు చూస్తే మాత్రం ఆసక్తికరంగా ఉంటాయి. నిన్నటి దాకా జిల్లా వైసీపీలో అభ్యర్థి ఎంపికపై అంతర్మథనం. జిల్లా టీడీపీలో ఎప్పుడూ లేని ఉత్సాహం. ఒక్కసారిగా ఈ టాక్ మారిపోయింది. నెల్లూరు ఎంపీ అభ్యర్థి కేంద్రంగా మారినట్టే మారి మరో మలుపు తీసుకుంది. టీడీపీ నుంచి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కన్ఫర్మ్ అయ్యింది. వైసీపీ నుంచి ఎవరన్నది తేలింది. ఇక్కడ చెప్పాల్సిన విషయం ఏంటంటే.. ఈ ఇద్దరు మంచి మిత్రులు. రాజకీయాల్లోకి రాకముందు నుంచే ఇద్దరి మధ్య మంచి పరిచయాలు ఉన్నాయి. 2019 ఎన్నికలకు ముందు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఒప్పించి వైసీపీలో చేర్పించింది విజయ సాయిరెడ్డి. అలాంటిది తాను తీసుకొచ్చిన వేమిరెడ్డితోనే విజయ సాయి రెడ్డి తలపడుతున్నారు. గతంలో మంచి మిత్రులుగా ఉన్న ఈ ఇద్దరు రాజకీయ ప్రత్యర్థులుగా మారాక మాటల యుద్ధం కొనసాగుతోంది. నెల క్రితం నెల్లూరు ఎంపీ వైసీపీ అభ్యర్థిగా ఉన్న రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.. పార్టీలో తనకు అవమానం జరిగుతోందంటూ తాను పోటీ చేయలేనని పార్టీ పెద్దలకు చెప్పేసి వెళ్లిపోయారు. పార్టీ ముఖ్యనేతలు ఎంత సర్దిచెప్పే ప్రయత్నం చేసినా వేమిరెడ్డి తగ్గలేదు. ఆతర్వాత వైసీపీకి రాజీనామా చేశారు. ఇటీవలే చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. నెల్లూరు ఎంపీగా టీడీపీ నుంచి పోటీ చేయనున్నారు. దీంతో నిన్నటిదాకా వైసీపీకి వేమిరెడ్డి బలమైన అభ్యర్థిగా ఉన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థులు సైతం వేమిరెడ్డిని చూసి ధైర్యంగా ఉన్నారు. అప్పటిదాకా టీడీపీకి సరైన అభ్యర్థి ఎంత వెతికినా దొరకని పరిస్థితి. వేమిరెడ్డి నిర్ణయంతో టీడీపీకి ఉన్న ఆ లోటు తీరిందని అనుకున్నారంతా.. అప్పటి నుంచి వైసీపీలో క్యాడర్ డీలా పడింది. వేమిరెడ్డి లాంటి అభ్యర్థి వైసీపీకి దొరికేనా అని.. జిల్లాకు చెందిన, అలాగే బయట వ్యక్తులను ఇక్కడి నుంచి బరిలోకి దింపే ప్రయత్నంలో పలువురి పేర్లని అధిష్టానం పరిశీలించింది. చివరకు ఇదే జిల్లాకు చెందిన విజయ సాయిరెడ్డిని రంగంలోకి దించింది. విజయసాయిరెడ్డి జిల్లా వాసి. నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం తాళ్లపూడి. జిల్లాలో మంచి పరిచయాలు ఉండడం.. ఆర్థికంగా బలమైన వ్యక్తి కావడంతో అన్ని విధాలా వేమిరెడ్డితో తలపడే అభ్యర్థిగా అధిష్టానం విజయసాయి రెడ్డిని ఎంపిక చేసినట్లు చెబుతున్నారు ఆపార్టీ నేతలు. ఇదిలావుంటే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజ్యసభ సభ్యులు కాకా ముందే జిల్లాలో సొంత నిధులతో సేవా కార్యక్రమాలు చేపట్టారు.

పార్లమెంట్ పరిధిలో వైసీపీ ఇంచార్జ్ గా ఇటీవల చాలా పర్యటనలు చేశారు. విజయసాయిరెడ్డి నిన్నటిదాకా జిల్లా రీజినల్ కోర్డినేటర్ గా ఉండడం.. జిల్లా వైసీపీలో క్షేత్రస్థాయిలో ల్ అందరితో పరిచయాలు ప్లస్ పాయింట్ కాగా.. గత ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ స్థానాల్లో వైసీపీ విజయం సాధించింది. అలాగే ఈ ఎన్నికల్లో సామాజిక సమీకరణలో భాగంగా నెల్లూరు సిటీ నుంచి మైనారిటీ అయిన డిప్యూటీ మేయర్ ఖలీల్కు అవకాశం ఇచ్చింది. అలాగే ఇప్పటిదాకా రెడ్డి సామాజికవర్గానికి ప్రాధాన్యతగా ఉన్న కందుకూరు నుంచి బీసీకి అవకాశం ఇచ్చింది వైసీపీ అధిష్టానం. దీంతో లోక్సభ పరిధిలో గత ఎన్నికల కంటే ఓటు శాతం బాగా పెరుగుతుందని, ఇది తమకు బాగా కలిసొచ్చే అంశంగా చెబుతోంది వైసీపీ. అలాగే తనకు గౌరవం లేని కారణంగా పార్టీని వీడానంటున్న వేమిరెడ్డి ఈ ఎన్నికల్లో తానేంటో చూపిస్తానని అంటున్నారు. ఇవ్వరికి ఇవ్వని ప్రాధాన్యత ఇచ్చినా పార్టీని వీడిన వేమిరెడ్డికి ఓటమిని పరిచయం చేస్తామంటోంది వైసీపీ. నెల్లూరు పార్లమెంట్ వేదికగా డీ అంటే ఢీ అంటున్నట్టు మారింది ఇక్కడి రాజకీయం. 2024 పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి నెల్లూరు లోక్ సభ పరిధిలో వైసీపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల మధ్య పోటీ రాష్ట్రంలోనే ఉత్కంఠగా మారింది. ఈ ఇద్దరు కూడా మొన్నటి వరకూ వైసీపీ పార్టీలో అగ్ర నేతలుగా చలామణి అయిన వాళ్ళే. నెల్లూరు జిల్లాలో మారిన రాజకీయ సమీకరణాల మూలంగా ఎన్నికల ప్రత్యర్థులుగా మారారు.

ఇంకో విషయం ఏమిటంటే వైసీపీ పార్టీ పెట్టాక ఆ పార్టీ తొలి రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి అయితే రెండవ రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. వారే ఇప్పుడు లోక్ సభ ప్రత్యర్థులు కావడం గమనించాల్సిన విషయం. నెల్లూరు లోక్ సభ ఒకప్పుడు కాంగ్రెస్ కి కంచుకోట..తర్వాత వైసీపీ కి అడ్డా గా మారిందని ఫలితాలు చెబుతున్నాయి. తెలుగు దేశం పార్టీని స్థాపించిన తర్వాత నాలుగు దశాబ్దాల చరిత్రను పరిశీలిస్తే, ఇక్కడ ఆపార్టీ విజయం సాధించింది కేవలం రెండుసార్లు మాత్రమే. 1984,1999 ఎన్నికలలో మాత్రమే టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. నెల్లూరు లోక్ సభ నుండి కాంగ్రెస్ పార్టీ నాలుగు దశాబ్దాల కాలంలో 1989,1991,1996,1998, 2004, 2009 ఎన్నికలలో మొత్తం ఆరు సార్లు గెలిచింది. వైసీపీ పార్టీ వచ్చాక, 2012 ఉప ఎన్నికలలో 2014, 2019 సాధారణ ఎన్నికలలో ఆ పార్టీ వరుసగా మూడు సార్లు విజయం సాధించింది. ఈసారి లోక్సభతో పాటు అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతున్నందున అసెంబ్లీ అభ్యర్థుల ప్రభావం కూడా లోక్సభ ఎన్నికల ఫలితాలపై పడే అవకాశం ఉంది. ఈ లోక్సభ పరిధిలో 7 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉండగా మెజార్టీ అసెంబ్లీ లలో విజయం సాధించిన పార్టీ ఈ పార్లమెంట్ ను కైవసం చేసుకోవచ్చంటున్నారు విశ్లేషకులు.



లోక్సభ స్థానం పరిధిలోని నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, కోవూరు, కావలి, ఉదయగిరి, కందుకూరు, ఆత్మకూరు అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. వైసీపీ నుండి నెల్లూరు సిటీకి ఖలీల్ అహ్మద్, నెల్లూరు రూరల్ ఆదాల ప్రభాకర్ రెడ్డి, కోవూరు నుంచి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, కావలికి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఉదయగిరి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఆత్మకూరు మేకపాటి విక్రమ్ రెడ్డి, కందుకూరు బుర్రా మధుసూధన్ యాదవ్ అభ్యర్థులుగా రంగంలో ఉన్నారు. వైసీపీ ఒక మైనార్టీ కి ఒక బీసీ కి ఈ లోక్ సభ పరిధిలో సీట్లు ఇచ్చింది. టీడీపీ నుండి నెల్లూరు సిటీ నుంచి మాజీ మంత్రి పి.నారాయణ, నెల్లూరు రూరల్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోవూరు వేమిరెడ్డి ప్రశాంతి, కావలి కావ్య కృష్ణా రెడ్డి, ఉదయగిరి కాకర్ల సురేష్, ఆత్మకూరు ఆనం రామనారాయణరెడ్డి, కందుకూరు ఇంటూరి నాగేశ్వరరావు అభ్యర్థులుగా బరిలో ఉన్నారు. వీరిలో ఒకరు కావు, ఇద్దరు కమ్మ సామాజిక వర్గం కాగా నలుగురు రెడ్డి సామాజిక వర్గంనకు చెందిన అభ్యర్థులు కావడం విశేషం. వైసీపీకి రెబల్ గా మారిన ముగ్గురు ఎమ్మెల్యేలు టీడీపీలో ఉన్నారు. అందులో ఇద్దరు టీడీపీ నుంచి బరిలో ఉన్నారు. వారు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి. ఇది తమకు బలంగా మారి పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుని రికార్డ్ తిరగరాస్తామని అంటోంది టీడీపీ. చూడాలి మరీ ఓటర్ మహాశయులు ఎవరిని ఆదరిస్తారోనని..!

## ది ముంబై ఆంధ్ర మహాసభలో ఘనంగా ఉగాది సంబురాలు



ముంబై బ్యూరో, ప్రతినిధి: ది ముంబై ఆంధ్ర మహాసభలో నిర్వహించిన ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత ఆసక్తికరంగా కొనసాగాయి. ది ముంబయి ఆంధ్ర మహా సభ తరఫున సంస్కృతి సమితి అధ్వరంలో కల్చరల్ విభాగం ఉపాధ్యక్షురాలు డాక్టర్ రాధ మోహన్ మేకల, జాయింట్ సెక్రటరీ తాల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ ఏర్పాటు చేసినారు. ముందుగా ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్ వచ్చిన మెంబెర్స్ అందరికీ స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వల అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్, వైస్ ప్రెడెంట్ డాక్టర్ రాధ మోహన్, జాయింట్ సెక్రటరీ తల్లా లక్ష్మణ్, వచ్చిన ముఖ్య అతితులు అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కంద గట్ల.స్వామి, ప్రధాన కార్యదర్శి,గడ్డం జగన్నాథం, చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వల చేశారు. శనివారం సాయంత్రం 6.30 నిమిషాల నుండి ఉగాది సంబరాలు/జబర్దస్త్ కామెడీ,ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి.ఉగాది సంబరాలులో భాగంగా తెలంగాణ జానపద కళాకారులు బాలు కాంపల్లి బృందం మరియు జబర్దస్త్ ( వినోద్ కుమార్)వినోదిని మరియు అమర్లపూడి శ్వేతవర్షిణి కూచిపూడి నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ ఖమ్మం నుండి వచ్చిన బాలు కాంపల్లి బృందం పాడిన జానపద దూమ్ ధామ్ పాటలతో ఆంధ్ర మహాసభ మార్మోగింది. జబర్దస్త్ వినోదిని మరియు నెమలి రాజు చేసిన స్కిట్ లు అందరిని కడుపుబ్బ నవ్వించాయి. అమర్ల పూడి శ్వేత వర్షిణి ప్రదర్శించిన మహిషాసుర మర్ధిని మరియు వినాయక కౌతం ప్రజలను ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి మాట్లాడుతూ ముంబై లొ ఉన్నా మన తెలుగు వారందరూ అన్నీ రంగలో ముందడుగు వేస్తున్నారు. వారందరికీ ఉగాది పండుగ శుభకాంక్షలు తెలిపారు . అలాగే ఆంధ్రమహా సభ అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్, ధర్మకర్తల కార్యదర్శి ద్యావర్శెట్టీ గంగాధర్, ధర్మకర్తలు పోతు రాజారాం, గాలి మురళీధర్, గట్టు నర్సయ్య, కస్తూరి హరిప్రసాద్, జాక్కని శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీ అడ్మిన్, గ్రా గుజ్జేటి కృపెందరు --లిటరీ జాయింట్ సెక్రటరీ , కమిటీ సభ్యులు:అల్లే శంకరయ్య, వసాల గంగాధర్, కొక్కుల రమేశ్, అల్లే శ్రీనివాస్, సదుల రమేశ్, జిందం భాస్కర్, చాప పరమేశ్వర, సదాశివ తటిపాముల మహిళ శాఖ మెంబెర్స్ మిట్టపెల్లి మమత, చిల్వేరి విజయా తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ నుండి వచ్చిన కళాకారులు.కూచిపూడి అమర్లపూడి శ్వేత వర్షిణి మరియు జబర్దస్త్ ఫేమ్ వినోదిని నెమలి రాజు మరియు బాలు కాంపల్లి బృందం,నందు అలవాల, షేక్ ముసా.విజయ్ కుమార్ పెద్దపాక.అఖిల్ అలవాల.డప్పు నాగేశ్వరరావు.కీ బోర్డు రాజు.ప్యాడ్ లక్ష్మన్.కుమారి యంగల.పల్లవి అలవాల పాల్గొన్నారు. మరియు లైఫ్ మెంబెర్స్, తెలుగు బంధువులు, సంఘ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు. ఈ ట్టి కార్యక్రమం కూ దాదావు 400 మెంబెర్స్ వచ్చినారు. వచ్చిన వారికి భోజనలు పెట్టినారు. ది ముంబై ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్ వందన సమర్పణ చేశారు.




# అభ్యర్థులు మాకు నచ్చలే

## ప్రతి ఎన్నికలో పెరుగుతున్న నోటా ఓట్లు
## నోటాకే ఓట్లు ఎక్కువైతే పరిస్థితి ఏంటి?
## తలలు పట్టుకుంటున్న పార్టీల అభ్యర్థులు



**ప్రజలు ఎన్నుకున్న నేతలే పాలకులుగా మారే పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత కీలకం. కాలానుగుణంగా ఈ ఎన్నికల ప్రక్రియలో మార్పులు, సంస్కరణలు చోటుచేసుకుంటున్నాయి. వివిధ రాజకీయ పార్టీల తరఫున పోటీలో నిలిచే అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ పడుతూ ఉంటారు. వారిలో ఓటర్లు తమకు నచ్చినవారికి ఓటేయడం.. అలా ఎక్కువ ఓట్లు వచ్చినవారిని విజేతగా ప్రకటించడం చూస్తూనే ఉన్నాం. నోటా అసలు వ్యవహారంపై మరిన్ని వివరాలలోకి వెళితే**

సాధారణంగా ప్రజాస్వామ్యం అంటే మెజారిటీ అభిప్రాయం ప్రకారమే నడచుకోవాలని అర్థం. కానీ ఈ ప్రక్రియలోనూ తరచి చూస్తే లోపాలు కనిపిస్తాయి. ఉదాహరణకు 100 ఓట్లు ఉన్న ఓ నియోజకవర్గంలో నాలుగైదు పార్టీలు, ఒకరిద్దరు స్వతంత్రులు పోటీ చేశారని అనుకుందాం. వారిలో ఒక అభ్యర్థికి 25 ఓట్లు, మిగతా అభ్యర్థులు, స్వతంత్రులకు 20 ఓట్ల కంటే తక్కువ వచ్చాయని అనుకుందాం. ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం ప్రకారం 25 ఓట్లు పొందిన అభ్యర్థి గెలిచినట్టు లెక్క. కానీ నిజానికి ఆ అభ్యర్థిని వద్దు అనుకున్న ఓటర్లు 75 మంది ఉన్నారు. అందుకే వారు తమకు నచ్చిన ఇతర అభ్యర్థికి ఓటేశారు. కానీ ఓటర్లు నిరాకరించడం అనేది లెక్కలోకి రావడం లేదు. కాబట్టి మెజారిటీ ప్రజలు అంగీకరించకపోయినా సరే ఈ ఎన్నికల ప్రక్రియలో గెలుపొందే అవకాశం ఉంది.అయితే ఒక్కోసారి పోటీలో ఉన్న అభ్యర్థులెవరూ ఓటరుకు నచ్చలేదంటే.. తన వ్యతిరేకతను తెలియజేయడానికి ఒకటే మార్గం ఉండేది. అది పూర్తిగా ఎన్నికలను బహిష్కరచడమే. సాధారణ పరిస్థితుల్లోనే 100 ఓట్లకు పోలవుతున్నది గరిష్టంగా 70 శాతం కూడా ఉండడం లేదు. పట్టణ ప్రాంతాల్లో 50 శాతం ఓట్లు పోలైతే గొప్ప విషయంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో అభ్యర్థులు నచ్చలేదని ఓటేయడం మానేస్తే.. ఆ ఎన్నికలకు అర్థమే లేకుండా పోతుంది. అందుకే అభ్యర్థులు నచ్చకపోయినా సరే.. ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకుంటూ తన అభిప్రాయాన్ని తెలియజేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం తీసుకొచ్చిన సరికొత్త అవకాశమే నోటా . నన్ ఆఫ్ ఎబౌ కు సంక్షిప్త రూపమే నోటా. అంటే "పైనున్న అభ్యర్థులెవరూ కాదు" అని దాని అర్థం. అభ్యర్థుల పేర్లతో పాటు నోటా కూడా ఒక గుర్తును కలిగి, ఈవీఎం లో అన్నింటి కంటే చివరను ఉంటుంది. అభ్యర్థుల జాబితాలో ఏ ఒక్కరూ నచ్చలేదు అనుకున్నప్పుడు ఓటరు ఈ నోటా కు ఓటు వేయవచ్చు.

### కోరల్లేని పులి'

సర్వోన్నత న్యాయస్థానంలో కేసుల సంగతి ఇలా ఉంటే.. ఇప్పటికీ నోటా అంటే 'కోరల్లేని పులి' మాదిరిగానే మిగిలిపోయింది. అయితే నోటా ఎన్నికలలో సాధారణ ప్రజల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచుతుంది. ఈ ఆప్షన్‌తో ఓటరు తన అయిష్టాన్ని వ్యక్తం చేయడానికి ఆస్కారం ఉంది. తద్వారా తాము నిలబెట్టిన అభ్యర్థులను ప్రజలు అంగీకరించరని, మంచి అభ్యర్థులను నిలబెట్టాలని పార్టీలకు సందేశం కూడా పంపినట్టవుతుంది. నోటా లేని కాలంలో ఓటరు ఏ అభ్యర్థినీ ఇష్టపడకపోతే.. ఓటు వేయడానికి ముందుకొచ్చేవాడు కాదు. దీంతో ఆ ఓటు వృథా అయ్యేది.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో సంస్కరణలు

ప్రజలు తిరస్కరించిన అభ్యర్థులను మళ్లీ పోటీ చేయడానికి వీల్లేకుండా చేయాలన్న వాదన దేశంలోని కొన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలయింది. నోటా నిబంధనలలో ఎప్పటికప్పుడు మార్పులు చోటుచేసుకుంటున్నాయి. మొదట్లో నోటాను అక్రమ ఓటుగా పరిగణించారు. అంటే, మిగతా అభ్యర్థులందరి కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే, రెండో అత్యధిక ఓట్లు సాధించిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తూ వచ్చారు. చివరకు 2018లో దేశంలోనే తొలిసారిగా నోటాకు అభ్యర్థులకు సమాన హోదా కల్పించారు. డిసెంబర్ 2018లో హర్యానాలోని ఐదు జిల్లాల్లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కొన్ని చోట్ల నోటా అత్యధిక ఓట్లను పొందింది. అటువంటి పరిస్థితిలో అభ్యర్థులందరినీ అనర్హులుగా ప్రకటించారు. ఆ తర్వాత మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది.

### నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే

మహారాష్ట్ర రాష్ట్ర ఎన్నికల సంఘం 2018 ఆ రాష్ట్రంలో నోటాకు 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' హోదా ఇచ్చింది. ఆ ఉత్తర్వుల ప్రకారం ఒక అభ్యర్థి 'ఊహాత్మక అభ్యర్థి'గా ఉన్న నోటాకు, వాస్తవ అభ్యర్థికి సమానమైన ఓట్లు వస్తే అప్పుడు ఎన్నికల్లో పోటీ చేసే నిజమైన అభ్యర్థి విజేతగా నిలుస్తాడు. అన్నింటి కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే మళ్లీ ఎన్నికలు నిర్వహిస్తారు. రెండో పర్యాయం కూడా నోటాకే ఎక్కువ ఓట్లు వస్తే మూడో సారి ఎన్నికలు నిర్వహించరు. అటువంటి పరిస్థితిలో నోటా తర్వాత ఎక్కువ ఓట్లు పొందిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. అయితే మహారాష్ట్ర రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నియమాలను రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు మాత్రమే పరిమితం చేసింది. ఈ తరహా మార్పులు, సంస్కరణలు చట్టసభలకు జరిగే ఎన్నికల్లోనూ అమలు చేయాలన్న డిమాండ్ పెరుగుతోంది. అప్పటి వరకు నోటా అంటే 'కోరల్లేని పులి' మాత్రమే.




### నోటా మొదట ఎప్పుడు ఉపయోగించబడింది?

2013లో ఐదు రాష్ట్రాలు/కేంద్రపాలితప్రాంతాలు – ఛత్తీస్‌గఢ్, మిజోరాం, రాజస్థాన్, ఢిల్లీ, మధ్యప్రదేశ్‌లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నోటా మొదటిసారిగా ఉపయోగించబడింది. తరువాత 2014 సాధారణ ఎన్నికలలో ఉపయోగించబడింది. ఈవిఎంలో నోటా బటన్ బ్యాలెట్ గోప్యతను నిర్ధారిస్తుంది.

### నోటా సానుకూల పాయింట్లు

వారి ఏరియా యూనిట్‌లో 'ఓటర్ల ఎన్నికల్లో పైవేవీ సాధ్యం కావు, సానుకూల అంశాలను విస్మరించలేము. ఆసియా దేశాల సుప్రీం కోర్ట్ ల ఉద్దేశ్యం ఏమిటంటే, రాజకీయ పార్టీలు




స్వచ్ఛమైన నేపథ్యం ఉన్న అభ్యర్థులను తమ అభ్యర్థులుగా ప్రదర్శించాలని ఒత్తిడి చేయడం జరుగుతుంది తద్వారా మంచి నిజాయితీ ఉన్న అభ్యర్థులు దేశ రాజకీయ సేవలో భాగమవుతారు. కాబట్టి, నేరపూరిత లేదా అనైతిక లేదా అపరిశుభ్రమైన నేపథ్యం ఉన్న అభ్యర్థులను ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించాల్సిన అవసరం ఉందని భావించారు. 'పైన ఏమీ లేదు' అనే ఈ ఎంపికను దాని నిజమైన ఉద్దేశ్యంతో అమలు చేస్తే, దేశంలోని మొత్తం ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితి లో తీవ్ర మార్పు జరుగుతుంది.

### నోటా ప్రతికూల పాయింట్లు

ప్రారంభంలో ఓటర్లకు సక్‌చాయిస్‌ని ప్రవేశపెట్టిన కొన్ని దేశాలు, తర్వాత ముద్రణలో లేవు లేదా వ్యవస్థను రద్దు చేశాయి. బ్యాలెట్ యంత్రాలు నోటా బటన్‌ను కలిగి ఉన్న దేశాల్లో, అది మెజారిటీ ఓట్లను అందుకునే యూనిట్ సంభావ్యత మరియు తద్వారా ఎన్నికల్లో "గెలుపొందడం" ఉంటుంది. అమెరికా రాష్ట్రం, అటువంటి దృష్టాంతంలో, కొన్నింటిపై ప్రభావం చూపని విధానాన్ని కలిగి ఉంటుంది అత్యధిక మొత్తం విజయాలను సైతం నిలువరించింది.

**బి.వెంకట రమణ , 94407 40015**

### ఓటర్ల తిరస్కరణను కచ్చితంగా గుర్తించాలి




ఇదే అంశంపై సుప్రీంకోర్టులోనూ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాలు దాఖలయ్యాయి. హోరాహోరీగా వాదనలు జరిగాయి. తమ అభిప్రాయం చెప్పాల్సిందిగా కేంద్ర ఎన్నికల సంఘాన్ని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ సందర్భంగా జరిగిన వాదనల్లో పిటిషనర్లు కొన్ని సూచనలు చేశారు. ఓటర్ల తిరస్కరణను కచ్చితంగా గుర్తించాలని, ఎక్కడైనా నోటా అత్యధిక ఓట్లు సాధిస్తే.. అక్కడ ఎన్నికలను రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని, రద్దయిన ఎన్నికల్లోని అభ్యర్థులు మళ్లీ పోటీ చేయడానికి వీల్లేకుండా నిబంధనలు పెట్టాలని సూచించారు. రెండోసారి కూడా నోటాకే ఎక్కువ ఓట్లు వస్తే అన్న ప్రశ్న తలెత్తింది. ఓటర్లను ప్రభావితం చేయగల సంస్థలు ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిస్తే పదే పదే నోటాకే ఓట్లు వేయించే అవకాశం కూడా ఉంటుందని, మొత్తంగా ఎన్నికల ప్రక్రియ అపహాస్యం అవుతుందన్న చర్చ కూడా జరిగింది.

### నోటా పాత్ర ఏంటి?

కేంద్ర ఎన్నికల సంఘం నోటా ను అందుబాటులో తేవడం వరకు ఓకే. అభ్యర్థుల గుణగణాలు పరిశీలించి.. ఎవరూ నచ్చలేదని నిర్ణయించుకుని ఓటేసే ప్రజలు 100 మందిలో ఒకరిద్దరు ఉంటే ఎక్కువ. అటూ ఇటూగా సగటున 1 శాతం లోపే ఈ గుర్తుకు ఓట్లు పోలవుతుంటాయి. ఈ మధ్యన 2023 ఏడాది చివర్లో జరిగిన వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో చత్తీస్‌గఢ్‌లో అత్యధికంగా 1.5 శాతం ఓట్లు నోటాకు వచ్చాయని గణాంకాలు చెబుతున్నాయి. తద్వారా ఆ మేరకు ఓటర్లు తమ నిరసన వ్యక్తం చేసినట్టు రికార్డవుతోంది. కానీ ఒకవేళ పోటీలో ఉన్న అభ్యర్థులందరి కంటే ఎక్కువ ఓట్లు నోటా సాధిస్తే ఏమవుతుంది? ఇదే ప్రశ్న ఓటు వేయడానికి వెళ్లే చాలామంది మదిలో మెదులుతూ ఉంటుంది. చట్టసభలకు (అసెంబ్లీ, లోక్‌సభ) జరిగే ఎన్నికల్లో ఒకవేళ ఎక్కడైనా నోటాకు అత్యధిక ఓట్లు పడ్డాయంటే.. అక్కడ ద్వితీయ స్థానంలో నిలిచిన అభ్యర్థి గెలిచినట్టుగా ప్రకటిస్తారు. అంటే మెజారిటీ ప్రజలు అభ్యర్థులను తిరస్కరించినా సరే.. వారి తిరస్కరణకు ఫలితం లేకుండా పోతోంది.



సూర్య
హైదరాబాద్
సోమవారం
8 ఏప్రిల్ 2024




## ఓటమి బాధతో కన్నీటితో కోహ్లి

జైపూర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్తో జరిగిన మ్యాచ్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆరు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లకు 183 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (113★; 72 బంతుల్లో, 124, 46) అజేయ సెంచరీ సాధించాడు. మరోసారి జట్టును ఒంటిచేత్తో ముందుకు నడిపించాడు. అనంతరం ఛేదనకు దిగిన రాజస్థాన్ 19.1 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. బట్లర్ (100★; 58 బంతుల్లో, 94, 46) శతకంతో సత్తాచాటాడు. సిక్సర్తో జట్టును గెలిపించి సెంచరీని అందుకున్నాడు. కెప్టెన్ సంజు శాంసన్ (69; 42 బంతుల్లో, 84, 26) అర్ధశతకంతో అలరించాడు.ఆర్సీబీ బౌలర్లలో టోప్లే రెండు, సిరాజ్, యశ్ దయాల్ తలో వికెట్ తీశారు. అయితే ఓటమి అనంతరం విరాట్ కోహ్లి భావోద్వేగానికి గురయ్యాడు. అతని కళ్లు చెమ్మగిల్లాయి. విజయం కోసం శాయశక్తులా ప్రయత్నిస్తున్నా జట్టు గెలవలేకపోయిందనే బాధతో కోహ్లి కనిపించాడు. డగౌట్లో కూర్చొన్న అతడు ఎమోషనల్ అయ్యాడు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది.కాగా, మరోవైపు ఆర్సీబీ ప్లేయర్లపై ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు.

కోహ్లికి ఇతర బ్యాటర్లు సహకరించాలని కామెంట్లు పెడుతున్నారు. ఈ సీజన్లో అయిదు మ్యాచ్లు ఆడిన కోహ్లి 105 సగటుతో 316 పరుగులు చేశాడు. అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచి ఆరెంజ్ క్యాప్ను అందుకున్నాడు. కానీ మిగిలిన ఆర్సీబీ బ్యాటర్లు అందరూ కలిసి 496 పరుగులే చేయడం గమనార్హం.

# ముంబై బోణీ..పోరాడిన ఢిల్లీ



ఐపీఎల్ 17వ సీజన్లో ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు బోణీ కొట్టింది. హ్యాట్రిక్ ఓటముల తర్వాత విజయాన్ని అందుకుంది. వాంఖడే వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్తో జరిగిన మ్యాచ్లో 29 పరుగుల తేడాతో నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో అయిదు వికెట్లకు 234 పరుగులు చేసింది.

రోహిత్ శర్మ (49; 27 బంతుల్లో, 64, 36), ఇషాన్ కిషన్ (42; 23 బంతుల్లో, 44, 26), టిమ్ డేవిడ్ (45★; 21 బంతుల్లో, 24, 46) సత్తాచాటారు. ఆఖర్లో షెఫార్డ్ (39★; 10 బంతుల్లో, 34, 46) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అనంతరం ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ ఎనిమిది వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. ట్రిస్టన్ స్టబ్స్ (71★; 25 బంతుల్లో, 34, 76) గొప్పగా పోరాడాడు.

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్కు పేలవారంభం లభించింది. 22 పరుగులకే ఢిల్లీ మొదటి వికెట్ కోల్పోయింది. డేవిడ్ వార్నర్ (10; 8 బంతుల్లో, 14, 16)ను షెఫార్డ్ ఔట్ చేశాడు. వన్డౌన్లో వచ్చిన అభిషేక్ పోరెల్ (41; 31 బంతుల్లో, 54)తో కలిసి పృథ్వీ షా (66; 40 బంతుల్లో, 34, 46) ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. తొలుత నిదానంగా ఆడిన పృథ్వీ తర్వాత గేర్ మార్చాడు. 31 బంతుల్లో అర్ధశతకం అందుకున్నాడు. అభిషేక్తో కలిసి రెండో వికెట్కు 49 బంతుల్లో 88 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.

అయితే ప్రమాదకరంగా మారుతున్న పృథ్వీని బుమ్రా అద్భుతమైన యార్కర్తో క్లీన్ బౌల్డ్ చేశాడు. కాసేపటికే అభిషేక్ను కూడా బుమ్రా ఔట్ చేసి ఢిల్లీని దెబ్బకొట్టాడు. ఆ తర్వాత స్టబ్స్ ఓటమిని అంగీకరించలేదు. బౌండరీలు, సిక్సర్లతో క్రమంగా లక్ష్యాన్ని కరిగించాడు. కానీ సహచరుల నుంచి సహకారం లభించకపోవడంతో జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయాడు. నాలుగు ఓవర్లు వేసిన బుమ్రా 22 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. కొయెట్జీ 34 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీశాడు.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన ముంబై ఇండియన్స్కు శుభారంభం దక్కింది. రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్ తొలి వికెట్కు ఏడు ఓవర్లలో 80 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆది నుంచే వీరిద్దరు దూకుడుగా బ్యాటింగ్ చేయడంతో ముంబై పవర్ప్లేలో ఏకంగా 75 పరుగులు సాధించింది. కానీ ఆ తర్వాత ఢిల్లీ బౌలర్లు పుంజుకుని ముంబై స్కోరును కట్టడిచేశారు.

7 ఓవర్లకు 80/0తో ఉన్న ముంబై 12.4 ఓవర్లకు 121/4తో నిలిచింది. కానీ టిమ్ డేవిడ్ బౌండరీలు సాధిస్తూ స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. ఆఖర్లో డేవిడ్కు షెఫార్డ్ జతకావడంతో ముంబై భారీ స్కోరు సాధించింది.నోకియా వేసిన ఆఖరి ఓవర్లో షెఫార్డ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. వరుసగా 4, 6, 6, 6, 4, 6 బాదాడు. దీంతో 20వ ఓవర్లో ఏకంగా 32 పరుగులు వచ్చాయి. చివరి నాలుగు ఓవర్లలో 84 పరుగులు సాధించింది.

## అన్ని ఓవర్లు ఒకెత్తు చివరి ఓవర్ మరో ఎత్తు



ఐపీఎల్ తాజా సీజన్ లో తొలి గెలువు నమోదు చేయాలన్న కసితో ఉన్న ముంబయి ఇండియన్స్ బ్యాటర్లు ఇవాళ వీరవిహారం చేశారు. ఢిల్లీ క్యాపిటల్స్ తో పోరులో టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 234 పరుగుల రికార్డు స్కోరు చేసింది. సొంతగడ్డ వాంఖడే స్టేడియంలో ముంబయి జట్టుకు ఇప్పటివరకు ఇదే అత్యధిక స్కోరు.

రొమారియా షెపర్డ్ ఆఖరి ఓవర్లో విశ్వరూపం ప్రదర్శించడం ముంబయి ఇండియన్స్ ఇన్నింగ్స్ కు హైలెట్ గా నిలిచింది. అన్ని ఓవర్లు ఒకెత్తయితే, ఆ ఒక్క ఆఖరి ఓవర్ మరో ఎత్తు అని చెప్పాలి.

19 ఓవర్లు ముగిసేసరికి ముంబయి ఇండియన్స్ స్కోరు 5 వికెట్లకు 202 పరుగులు. ఆఖరి ఓవర్లో రొమారియో షెపర్డ్ కు బ్యాటింగ్ చేసే అవకాశం రాగా... ఆ వెస్టిండీస్ బ్యాట్స్ మన్ ఏకంగా 2 ఫోర్లు, 4 భారీ సిక్సర్లతో ఢిల్లీ బౌలర్ ఆన్రిచ్ నోర్కియాకు చుక్కలు చూపించాడు. షెపర్డ్ కండబలంతో ఆ ఓవర్లో ప్రతి బంతి బౌండరీ దాటింది.

షెపర్డ్ ఆ విధంగా చితక్కొడుతుంటే ముంబయి శిబిరంలో ఉత్సాహం మిన్నంటింది. ముఖ్యంగా, కెప్టెన్ హార్దిక్ పాండ్యా ముఖం నవ్వుతో వెలిగిపోయింది. షెపర్డ్ విజృంభణకు 20వ ఓవర్లో మొత్తం 32 పరుగులు లభించాయి.

షెపర్డ్ ఓవరాల్ గా 10 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 39 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మరో ఎండ్ లో టీ20 స్పెషలిస్ట్ టిమ్ డేవిడ్ కూడా ఢిల్లీ బౌలర్లను ఓ ఆటాడుకున్నాడు. టిమ్ డేవిడ్ 21 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సులతో 45 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు.

అంతకుముందు, ముంబయి ఇండియన్స్ కు అదిరేటి ఆరంభం లభించింది. ఓపెనర్లు రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్ పోటాపోటీగా బాదడంతో స్కోరుబోర్డు పరుగులు తీసింది. వీరిద్దరూ తొలి వికెట్ కు 7 ఓవర్లలోనే 80 పరుగులు జోడించారు. రోహిత్ శర్మ 27 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులతో 49 పరుగులు చేయగా... ఇషాన్ కిషన్ 23 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులతో 42 పరుగులు చేశాడు.

చాన్నాళ్ల తర్వాత క్రికెట్ బ్యాట్ పట్టిన సూర్యకుమార్ యాదవ్ (0) డకౌట్ అయ్యాడు. నోర్కియా బౌలింగ్ లో భారీ షాట్ కొట్టబోయి క్యాచ్ ఇచ్చాడు. ఇక, కెప్టెన్ హార్దిక్ పాండ్యా 33 బంతుల్లో 39 పరుగులు చేశాడు. తెలుగుతేజం తిలక్ వర్మ (6) విఫలమయ్యాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో అక్షర్ పటేల్ 2, నోర్కియా 2, ఖలీల్ అహ్మద్ 1 వికెట్ తీశారు.

# కోహ్లిపై నోరు జారిన పాకిస్థాన్ ప్లేయర్



రాజస్థాన్ రాయల్స్తో జరిగిన మ్యాచ్లో ఆర్సీబీ స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి సెంచరీతో చెలరేగాడు. అయితే ఈ శతక ఇన్నింగ్స్ స్ట్రైక్ రేటుపై చర్చ మొదలైంది. 67 బంతుల్లో సెంచరీని సాధించిన కోహ్లి తన ఇన్నింగ్స్ను 72 బంతుల్లో 113 పరుగులతో ముగించాడు. 12 ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 156 స్ట్రైక్రేటుతో బ్యాటింగ్ చేశాడు.

టీ20 ఫార్మాట్లో ఇది చాలా స్లో ఇన్నింగ్స్ అని కొందరు నెటిజన్లు కోహ్లిని విమర్శించారు. మరోవైపు ఇతర బ్యాటర్ల నుంచి సహకారం లభించకపోయినా కోహ్లి గొప్పగానే బ్యాటింగ్ చేశాడని మాజీ క్రికెటర్లు సమర్థించారు. తొలి ఇన్నింగ్స్లో పిచ్ అంతగా బ్యాటింగ్ కూడా సహకరించలేదని వివరించారు.

కానీ పాకిస్థాన్ బౌలర్ జునైద్ ఖాన్ కోహ్లిని ట్రోల్ చేశాడు. ఐపీఎల్ స్లో సెంచరీ సాధించిన కోహ్లికి కంగ్రాట్స్ అంటూ నోరుజారాడు. దీంతో జునైద్ ఖాన్పై విరాట్ అభిమానులు మండిపడుతున్నారు. క్రికెట్పై కనీస జ్ఞానం లేకుండా ట్వీట్ చేశాడని, పిచ్, ఇతర బ్యాటర్ల సహకారాన్ని పరిగణలోకి తీసుకుంటే కోహ్లి ఇన్నింగ్స్ విలువ తెలిసేదని కామెంట్లు పెట్టారు.

కాగా, ఐపీఎల్లో స్లోయెస్ట్ సెంచరీ సాధించిన ఆటగాడిగా మనీష్ పాండే సరసన కోహ్లి నిలిచాడు. 2009 ఆర్సీబీ తరఫున మనీష్ పాండే డెక్కన్ ఛార్జర్స్పై 67 బంతుల్లో శతకం బాదాడు. రాజస్థాన్ రాయల్స్పై కోహ్లి కూడా ఇవాళ 67 బంతుల్లోనే మూడంకెల స్కోరు అందుకున్నాడు. వీరిద్దరు ఆర్సీబీ తరఫునే సాధించడం గమనార్హం. ఐపీఎల్లో నెమ్మదిగా సెంచరీలు సాధించిన ఆటగాళ్ల జాబితాలో మనీష్ పాండే (67), విరాట్ కోహ్లి (67), సచిన్ టెండూల్కర్ (66), డేవిడ్ వార్నర్ (66), బట్లర్ (66) టాప్-5లో ఉన్నారు.

ఇక మ్యాచ్ విషయానికొస్తే.. జైపూర్ వేదికగా శనివారం జరిగిన మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఆర్సీబీ ఆరు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లకు 183 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (113★; 72 బంతుల్లో, 124, 46) అజేయ సెంచరీ సాధించాడు. మరోసారి జట్టును ఒంటిచేత్తో ముందుకు నడిపించాడు. అనంతరం ఛేదనకు దిగిన రాజస్థాన్ 19.1 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. బట్లర్ (100★; 58 బంతుల్లో, 94, 46) శతకంతో సత్తాచాటాడు. సిక్సర్తో జట్టును గెలిపించి సెంచరీని అందుకున్నాడు. కెప్టెన్ సంజు శాంసన్ (69; 42 బంతుల్లో, 84, 26) అర్ధశతకంతో అలరించాడు.

### మా బౌలరే మా కొంపముంచాడు : డుప్లెసిస్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరో ఓటమి చవిచూసింది. జైపూర్ వేదికగా శనివారం జరిగిన మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఆరు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. అయిదు మ్యాచ్లో ఒకే విజయం సాధించిన ఆర్సీబీ పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచింది. మరోవైపు ఆర్ఆర్ టాప్లో నిలిచింది. ఆడిన నాలుగింట్లో విజయం సాధించింది.తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లకు 183 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (113★; 72 బంతుల్లో, 124, 46) అజేయ సెంచరీ సాధించాడు. మరోసారి జట్టును ఒంటిచేత్తో ముందుకు నడిపించాడు. అనంతరం ఛేదనకు దిగిన రాజస్థాన్ 19.1 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. బట్లర్ (100★; 58 బంతుల్లో, 94, 46) శతకంతో సత్తాచాటాడు. సిక్సర్తో జట్టును గెలిపించి సెంచరీని అందుకున్నాడు. కెప్టెన్ సంజు శాంసన్ (69; 42 బంతుల్లో, 84, 26) అర్ధశతకంతో అలరించాడు. ఆర్సీబీ బౌలర్లలో టోప్లే రెండు, సిరాజ్, యశ్ దయాల్ తలో వికెట్ తీశారు.కాగా, మ్యాచ్ అనంతరం ఆర్సీబీ కెప్టెన్ డుప్లెసిస్ ఓటమికి గల కారణాలు వివరించాడు. పవర్ప్లే ఆఖరి ఓవర్లో మయాంక్ దగార్ 20 పరుగులు సమర్పించుకోవడం తమ జట్టుకు ప్రతికూలంగా మారిందని డుప్లెసిస్ పేర్కొన్నాడు. ఆ ఓవర్తో రాజస్థాన్పై ఉన్న ఒత్తిడి తొలగిపోయిందని తెలిపాడు. మయాంక్ దగార్ వేసిన ఆరో ఓవర్లో బట్లర్ మూడు ఫోర్లు, ఓ సిక్సర్ బాదాడు."విరాట్ కోహ్లి మరోసారి గొప్పగా ఆడాడు. అయితే తొలి ఇన్నింగ్స్లో వికెట్ అంత అనుకూలంగా లేదు. 190 పరుగుల సరిపోతుందని భావించాం.

## తీసుకునే డబ్బులకు న్యాయం చేయండి





సీజన్లు మారినా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కథ మారట్లేదు. ఎప్పటిలానే విరాట్ కోహ్లి ఒంటరి పోరాటం, మిగిలిన ప్లేయర్లు బ్యాట్లెత్తేయడం వంటి ఆర్సీబీ సాధారణ విషయాలు.. ఈ సీజన్లోనూ జరుగుతున్నాయి. జైపూర్ వేదికగా శనివారం జరిగిన మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఆరు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. అయిదు మ్యాచ్లో ఒకే విజయం సాధించిన ఆర్సీబీ పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచింది.తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లకు 183 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (113★; 72 బంతుల్లో, 124, 46) అజేయ సెంచరీ సాధించాడు. మరోసారి జట్టును ఒంటిచేత్తో ముందుకు నడిపించాడు. అనంతరం ఛేదనకు దిగిన రాజస్థాన్ 19.1 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. బట్లర్ (100★; 58 బంతుల్లో, 94, 46) శతకంతో సత్తాచాటాడు. సిక్సర్తో జట్టును గెలిపించి సెంచరీని అందుకున్నాడు. కెప్టెన్ సంజు శాంసన్ (69; 42 బంతుల్లో, 84, 26) అర్ధశతకంతో అలరించాడు. కాగా, ఆర్సీబీ ఓటమికి గల కారణాలను మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ విశ్లేషించాడు. తనదైన శైలిలో వ్యంగ్యంగా విదేశీ బ్యాటర్లపై విమర్శలు గుప్పించాడు. మాక్స్వెల్, కామెరూన్ గ్రీన్ తీసుకునే డబ్బుకు కొంచెం అయినా న్యాయం చేసేలా ఆడాలని సెహ్వాగ్ అన్నాడు. విరాట్ కోహ్లి మంచి ఇన్నింగ్స్యే ఆడాడని, కానీ ఇతర బ్యాటర్ల నుంచి సహకారం లభించకపోవడంతో ఒత్తిడికి గురయ్యాడని పేర్కొన్నాడు."ఆర్సీబీ మరో 20 పరుగులు చేయాల్సింది. విరాట్ కోహ్లి గురించి మాట్లాడాలంటే.. అతని ఇన్నింగ్స్ గొప్పగానే ఉంది. కానీ అతడికి గ్లెన్ మాక్స్వెల్, కామెరూన్ గ్రీన్ వంటి ఆటగాళ్ల నుంచి సహకారం లభించలేదు. దినేశ్ కార్తీక్ అసలు బ్యాటింగ్కు రాలేదు. మహిపాల్ లోమ్రార్ అసలు జట్టులో లేడు. దీంతో ఆఖర్లో ఇన్నింగ్స్ను ఘనంగా ముగించలేకపోయారు""కోహ్లి స్ట్రైక్రేటు పెరిగే అవకాశం ఉంది. అతను 38 బంతుల్లో 50 పరుగులు చేశాడు. ఆ తర్వాత 200 స్ట్రైక్రేటుకు చేరుకోవచ్చు. కానీ మిగిలిన బ్యాటర్లు ఏం చేయలేకపోయారు. దీంతో కోహ్లిపై భారం పెరిగింది.అతను ఫామ్లో ఉన్నాడు.

cinema@suryaa.com

సూర్య
హైదరాబాద్
సోమవారం
8 ఏప్రిల్ 2024



సూర్య సినిమా

# డబ్బింగ్ సినిమాలు సరే... మరి మన సినిమాల పరిస్థితేంటి?

**టాలీవుడ్ లో డబ్బింగ్ సినిమాల హడావిడి ఎక్కువగా కనిపిస్తోంది. మన నిర్మాతలు ఇతర భాషల్లో హిట్టయిన సినిమాల రైట్స్ కొనుగోలు చేసి, తెలుగులో వాటిని విడుదల చేస్తున్నారు. రీమేక్ సినిమాలు పెద్దగా వర్కౌట్ అవ్వకపోవడంతో.. డబ్బింగ్ రూట్ లో సొమ్ము చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఒకప్పుడు చిన్న నిర్మాతలు తక్కువ రేటుకి డబ్బింగ్ హక్కులు తీసుకొని, లిమిటెడ్ థియేటర్లలో తెలుగు సినిమాలు లేని టైంలో రిలీజ్ చేసేవారు. కానీ ఇప్పుడు అగ్ర నిర్మాణ సంస్థలే అనువాద చిత్రాలను అధిక స్క్రీన్లలో, భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు. అది కూడా ఒరిజినల్ తెలుగు సినిమాలకు పోటీగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుండటం చర్చనీయాంశంగా మారింది. అగ్ర దర్శకుడు రాజమౌళి కుమారుడు కార్తికేయ ఇటీవల 'ప్రేమలు' వంటి మలయాళ డబ్బింగ్ సినిమాని తెలుగు ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చారు. మహా శివరాత్రికి విడుదల చేసిన ఈ మూవీ మంచి కలెక్షన్స్ రాబట్టి.. కొన్ని ఏరియాల్లో 'గామి', 'భీమా' చిత్రాలకు డ్యామేజ్ చేసింది. సితార ఎంటర్టైన్మెంట్స్ సంస్థ 'భ్రమయుగం' చిత్రాన్ని తెలుగులోకి అనువదించింది.**

ఇది 'మస్త్ షేడ్స్ ఉన్నాయ్ రా', 'సిద్దార్థ్ రాయ్', 'సుందరం మాస్టర్' వంటి చిత్రాలకు పోటీగా థియేటర్లలోకి తీసుకొచ్చింది. అంతకముందు 'ఓ బేబీ' మేకర్స్ నుంచి 'ట్రూ లవర్' సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నుంచి బ్యాక్ టూ బ్యాక్ డబ్బింగ్ సినిమాలు రాబోతున్నాయి. ఇటీవల 'ఆడు జీవితం – ది గోట్ లైఫ్' వంటి మలయాళ మూవీని 'టిల్లు స్క్వేర్' కంటే ఒక రోజు ముందు తెలుగులో విడుదల చేశారు. 200 కోట్ల గ్రాస్ వసూలు చేసిన 'మంజుమ్మెల్ బాయ్స్' చిత్రాన్ని ఇప్పుడు 'ఫ్యామిలీ స్టార్' వచ్చిన ఒకరోజు తర్వాత ఏప్రిల్ 6వ తారీఖున తెలుగులో రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనికి ఏప్రిల్ 5న స్పెషల్ ప్రీమియర్స్ కూడా ప్లాన్ చేశారు. ఇదే క్రమంలో మైత్రీ నిర్మాతల నుంచి ఏప్రిల్ 11న 'లవ్ గురు' అనే తమిళ డబ్బింగ్ చిత్రం కూడా రాబోతోంది. అదే రోజున తెలుగులో 'గీతాంజలి మళ్లీ వచ్చింది' విడుదల కానుంది. నిజానికి ఇతర భాషల్లో హిట్టయిన సినిమాలను, తెలుగులోకి డబ్బింగ్ చేసి రిలీజ్ చేయటం అనేది కొత్త ట్రెండేమీ కాదు. టాలీవుడ్ లో ఎప్పటి నుంచో అనువాద చిత్రాలను విడుదల చేస్తున్నారు.. వాటిని మనవాళ్ళు ఆదరిస్తూనే ఉన్నారు. కరోనా పాండమిక్ తర్వాత తెలుగులో ఎన్ని డబ్బింగ్ సినిమాలు బ్లాక్ బస్టర్ విజయాలు అందుకున్నాయో మనం చూశాం. గీతా ఆర్ట్స్ ఫిల్మ్స్ నుంచి 'కాంతారా' వంటి కన్నడ అనువాద చిత్రం వస్తే, అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి 'సర్దార్' సినిమా వచ్చింది. 'విక్రమ్' సినిమాని హీరో నితిన్ తెలుగులో రిలీజ్ చేశారు. దిల్ రాజు బ్యానర్ లో 'పొన్నియన్ సెల్వన్' 1 2, 'బీస్ట్', 'వారసుడు', 'తెగింపు', 'లవ్ టుడే' లాంటి ఎన్నో తమిళ డబ్బింగ్ సినిమాలు రిలీజ్ అయ్యాయి. సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ లో 'చార్లీ 777' అనే కన్నడ డబ్బింగ్ మూవీ విడుదలైంది. హిందీ 'బ్రహ్మాస్త్రం' చిత్రాన్ని రాజమౌళి తెలుగు ప్రేక్షకులకి అందించారు. 'లాల్ సింగ్ చడ్డా' మూవీ అనువాదానికి మెగాస్టార్ చిరంజీవి సమర్పకులుగా వ్యవహరించారు. సితార ఎంటర్టైన్మెంట్ వారు 'లియో' చిత్రాన్ని విడుదల చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే గత రెండు మూడేళ్లలో ఎన్నో అనువాద చిత్రాలు తెలుగులోకి వచ్చాయి. రాబోయే రోజుల్లో ఇంకా వస్తూనే ఉంటాయి. వాస్తవంగా మాట్లాడుకుంటే అప్పటి రజినీకాంత్, కమల్ హాసన్, మమ్ముట్టి, మోహన్ లాల్ దగ్గర నుంచి.. ఇప్పటి విక్రమ్, సూర్య, శింబు, విజయ్, ధనుష్, కార్తీ వరకూ.. అనేక మంది పరభాషా హీరోలు తెలుగులో క్రేజ్ ఏర్పరచుకుంది డబ్బింగ్ చిత్రాలతోనే. మమ్మీ, దెయ్యాల కోట, జురాసిక్ పార్క్ లాంటి హాలీవుడ్ సినిమాలు.. ప్రేమ పావురాలు, క్రిష్ లాంటి హిందీ చిత్రాలు తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది డబ్బింగ్ ద్వారానే అనే విషయం మనం ఎప్పటికీ మర్చిపోలేం. మనం తీసిన బాహుబలి, పుష్ప, ఆర్ఆర్ఆర్ లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలు.. పక్క ఇండస్ట్రీలలో అనువాద చిత్రాలే అవుతాయి. మన హీరోలకు ఇతర భాషల్లో అంతో ఇంతో మార్కెట్ ఉందంటే అది డబ్బింగ్ సినిమాల వల్లనే కదా. కాబట్టి ఇప్పుడు కొత్తగా డబ్బింగ్ చిత్రాలని నిందించడం సరైంది కాదు. కాకపోతే వాటి వల్ల ఒరిజినల్ తెలుగు సినిమాల మార్కెట్ పై దెబ్బ పడకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరముంది అని కొంత మంది సినీవిశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.









# అనుష్క పవన్‌కళ్యాణ్ కాంబో

స్వీట్ కోరిక తీరబోతుందా.. అది కూడా ఇన్నేళ్ళ తరువా అంటే అవుననే చెప్పాలి. అనుష్క టాలీవుడ్ లో దాదాపు స్టార్ హీరోలందరితో పనిచేసింది. చిరంజీవి.. నాగార్జున.. వెంకటేష్ మహేష్ ఇలా స్టార్స్ అందరితోనూ పనిచేసింది. కానీ తన డ్రీమ్ హీరో పవన్ కళ్యాణ్ తో మాత్రం ఇంతవరకూ అవకాశం రాలేదు. నటిగా అనేళ్ల పాటు ఇండస్ట్రీలో ఉన్నా? ఎందుకనో ఆ కాంబినేషన్ సెట్ అవ్వలేదు. ఈ విషయాన్ని అనుష్క ఓపెన్ గానే ఒప్పుకుంది. పవన్ కళ్యాణ్ తో నటించే ఛాన్స్ రాలేదని.ఆ ఛాన్స్ ఆలస్యమయ్యే సరికి మరింత ఎగ్జైట్ మెంట్ పెరిగిపోతుందని.. తెలిసిన వారు ఎవరైనా పవన్ కళ్యాణ్ కి రికమండ్ చేయమని కూడా అడిగింది. ఆ రిక్వెస్ట్ చేసి కొన్ని సంవత్సరాలు అవుతుంది. బాహుబలి రిలీజ్ అయిన తర్వాత అలా చెప్పుకొచ్చింది. అయినా ఇంతవరకూ పనవ్వలేదు. మరి ఇప్పుడా సమయం ఆసన్నమైందా? పవన్ కళ్యాణ్ కి రికమండ్ చేసే నిర్మాత దొరికాడా? అంటే అవుననే వినిపిస్తుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ –అల్లు అరవింద్ కాంబినేషన్ లో మరో సినిమాకి రంగం సిద్దమవుతున్నట్లు సమాచారం. ఎన్నికలు అనంతరం ఈ ద్వయం కలిసి ఓ భారీప్రాజెక్ట్ చేసే ఆలోచనలో ఉన్నారుట. ఇందులో హీరోయిన్ గా అనుష్కని దించాలనే ఆలోచనలో ఉన్నట్లు లీకులందుతున్నాయి. స్వయంగా ఛాన్స్ కావాలని అనుష్కనే కోరింది కాబట్టి ఇప్పుడా ఛాన్స్ అరవింద్ తీసుకుంటున్నారనే వార్త ప్రచారంలోకి వస్తోంది. మరి ఇప్పటికిప్పుడు ఈ కాంబినేషన్ ఏ కారణంగా తెరపైకి వస్తుంది? అంటే అరవింద్ వద్ద పవన్ కళ్యాణ్ కొంత మొత్తంలో అడ్వాన్స్ తీసుకున్నట్లు గుస గుస వినిపిస్తుంది. అందుకు ప్రతిగానే పవన్ తో అరవింద్ తో సినిమా ఒప్పందం చేసుకున్నట్లు ఇన్ సైడ్ టాక్ నడుస్తోంది. దర్శకుడిగా త్రివిక్రమ్ పేరు కూడా తెరపైకి వస్తుంది.





# కల్కిప్లాన్ అదుర్స్



నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రెడీ అవుతోన్న బిగ్గెస్ట్ ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్ మూవీ కల్కి 2898ఏడీ. ఈ చిత్రం రెండు భాగాలుగా సిద్ధం అవుతోంది. మొదటి పార్ట్ ఆల్రెడీ రెడీ అయిపోయింది. భారీ బడ్జెట్ తో పాన్ వరల్డ్ రేంజ్ లో ఈ మూవీ తెరకెక్కుతోంది. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఈ చిత్రంలో మహావిష్ణు 10వ అవతారం అయిన కల్కి క్యారెక్టర్ లో కనిపించబోతున్నాడు. ఇదిలా ఉంటే భవిష్యత్తులో ఇండియా ఎలా ఉంటుంది. యుద్దాలు ఎలా జరుగుతాయి. కల్కి రాక వంటి ఎన్నో ఆసక్తికరమైన అంశాలు ఈ సినిమాలో నాగ్ అశ్విన్ చూపించబోతున్నాడు. కల్కి కోసం ఓ కొత్త ప్రపంచాన్ని నాగ్ అశ్విన్ క్రియేట్ చేశారు. మూవీ మొత్తం ప్రత్యేకంగా వేసిన సెట్స్, లో మోషన్ క్యాప్చర్ టెక్నాలజీలోనే తెరకెక్కించారు. కచ్చితంగా కల్కి మూవీ వండర్స్ క్రియేట్ చేస్తుందని చిత్ర యూనిట్ బలంగా నమ్ముతోంది. ఈ సినిమా డిజిటల్ రైట్స్ కోసం ఏకంగా 200 కోట్లు నిర్మాత అశ్వినీదత్ డిమాండ్ చేస్తున్నారు. అయితే ఎంతకి ఫైనల్ అయ్యిందో తెలియదు కానీ నెట్ ఫ్లిక్స్ కి ఈ మూవీ డిజిటల్ రైట్స్ మేగ్జిమమ్ ఖరారు అయిపోయాయని టాక్. 22 భాషలకి సంబందించిన హక్కులని కూడా నెట్ ఫ్లిక్స్ దక్కించుకుందని తెలుస్తోంది. అందుకే ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై ఇప్పటి వరకు ఏ సినిమాకి ఇవ్వని పెద్ద మొత్తంలో కల్కి కోసం నెట్ ఫ్లిక్స్ వారు చెల్లించారంట. మే చివరలో లేదా జులైలో సినిమా ప్రేక్షకుల ముందుకి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు మూవీ నుంచి గ్లింప్స్, పోస్టర్స్ రిలీజ్ చేసిన కూడా అంత ఎఫెక్టివ్ గా పబ్లిక్ లోకి సినిమాని తీసుకొని వెళ్ళలేక పోయారు. ఈ సారి టీజర్ తో అయిన కచ్చితంగా వైబ్ క్రియేట్ చేయాల్సి ఉంటుంది. అయితే అసలు కల్కి 2898ఏడీ మూవీ ఏంటి. సినిమాలో ఉన్న క్యారెక్టర్స్ కి అలాగే కల్కి 2898ఏడీ కోసం క్రియేట్ చేసిన వరల్డ్ కి ఆడియన్స్ ఈజీగా కనెక్ట్ అయ్యే విధంగా యానిమేషన్ వీడియో ని సిద్ధం చేసి మూవీ రిలీజ్ కి ముందు ప్రేక్షకులకి అందించబోతున్నారంట. ఈ ఐడియా వర్క్ అవుట్ అయితే కచ్చితంగా కల్కి 2898ఏడీ స్ట్రాంగ్ గా జనాల్లోకి వెళ్తుందని సినీ విశ్లేషకులు అంటున్నారు. ఇక కల్కి సినిమాలో బిగ్ స్టార్స్ కమల్ హాసన్ పవర్ఫుల్ విలన్ పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆయన పాత్ర కొంత సేపటి వరకే ఉంటుందట. సెకండ్ పార్ట్ లో మరింత ఎక్కువ నిడివి తో ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇక అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొనె, దిశా పటాని లాంటి బాలీవుడ్ స్టార్స్ తో పాటు మరికొందరు స్టార్స్ గెస్ట్ పాత్రలలో కనిపించనున్నారు. మొత్తానికి చాలా పెద్ద స్టార్స్తో తెరకెక్కుతున్న ఈ చిత్రం అదే విధంగా చాలా హై బడ్జెట్ మూవీ అవ్వడంతో ఏమాత్రం బెడిసికొట్టినా చాలా ఇబ్బందే మరి చూద్దాం నాగఅశ్విన్ మ్యాజిక్ ఏంటో.

# ఆస్కార్ దీపిక

**ఆస్కార్ కమిటీల్లో భారతీయ ప్రతిభావంతుల పేర్లు ఇంతకుముందు వెల్లడయ్యాయి. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్– 2023లో సంస్థలో చేరడానికి 398 మంది ప్రముఖ కళాకారులు ఎగ్జిక్యూటివ్ లకు ఆహ్వానాలు పంపగా టాలీవుడ్ సంగీతదర్శకుడు ఎం.ఎం. కీరవాణి–పాటల రచయిత చంద్రబోస్.. సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్ సహా ఆర్టిస్టుల కేటగిరీ నుంచి రామ్ చరణ్– ఎన్టీఆర్‌లకు ఈ జాబితాలో చోటు లభించింది. సాంకేతిక నిపుణుల్లో కీరవాణి–బోస్– సెంథిల్ పేర్లు చేరాయి.**

ఇది పాత విషయమే అయినా ఇప్పుడు అకాడమీ అధికారిక ఇన్స్టాగ్రామ్ హ్యాండిల్లో దీపిక పదుకొనే ప్రత్యక్షం కావడంతో అభిమానుల ఆనందానికి అవధుల్లేవ్. భాజీరావ్ మస్తానీలో దీవానీ మస్తానీ పాటలో దీపికా పదుకొణె ఐకానిక్ పెర్ఫార్మెన్స్‌ని ప్రేక్షకులు అంత తేలిగ్గా మర్చిపోలేరు. ఇప్పుడు ఈ పెర్ఫామెన్స్ ఆస్కార్ ఇన్‌స్టా పేజీలో చేరింది. దీనికి రణవీర్ సింగ్ స్పందన అద్భుతం. తమ అభిమాన నటుడిని చూసినప్పుడు దీపికా పదుకొణె అభిమా నులు ఎంతో ఎగ్జయిట్ అవుతారు. ఈసారి కూడా ఆస్కార్ ఇన్ స్టా పేజీలో చూసుకుని మురిసిపోతున్నారు. దీపికకు ఇది నిజంగా గొప్ప గౌరవంగా భావిస్తున్నారు. దీవానీ మస్తానీ బాజీరావ్ మస్తానీ (భన్సాలీ దర్శకుడు) లో క్లాసిక్ సాంగ్. ఈ చిత్రంలో రణవీర్ సింగ్ కథానాయకుడిగా నటించగా, ప్రియాంక చోప్రా కూడా కీలక పాత్ర పోషించింది. రణవీర్– దీపిక జంట రొమాన్స్ కి యూత్ ఫిదా అయింది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-